నగరంలో రాశీఖన్నా సందడి



20

వనంపై.. మౌనం!

- అటవీ భూముల డీనోటిఫై చేయటంలో కేంద్రం తాత్సారం
- 5116 హెక్టార్ల డీనోటిఫైకి ప్రతిపాదనలు
- వన, జల సంరక్షణ చర్యలకు ప్రతిబంధకం
- నగర వనం ఏర్పాటులో అంతులేని తాత్సారం

6

ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

అమరావతి విజయవాడ

20

★★★★★

బుధవారం 9 ఆగస్టు 2017



నగరాన్ని వణికిస్తున్న జ్వరం

ప్రభుత్వాసుపత్రిలో 42 మలేరియా, ఆరు డెంగ్యూ కేసులు

- దోమల నిర్మూలన, పారిశుధ్య పరిస్థితుల మెరుగుదలకు చర్యలు
- రక్తపూతల సేకరణ, ఆరోగ్య సేవలకు కలెక్టర్ ఆదేశం

జ్వరం.. ఎక్కడ విన్నా ఇదే మాట. జూన్‌లో విషజ్వరాలు.. జూలై నుంచి మలేరియా, డెంగ్యూ.. ప్రజారోగ్యం పడకేస్తోంది. రోగులతో జీజీహెచ్ కిటకిటలాడుతోంది. జూలై నెలలో ఈ ఆసుపత్రిలో 46 మలేరియా కేసులు, ఆరు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది ఈ కేసులను ప్రత్యేకంగా తీసుకుని వైద్య చికిత్స అందిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సైతం అప్రమత్తమైంది. ప్రతి ఇంటికీ వెళ్లి వ్యాధులపై మరోదఫా సర్వే నిర్వహించాలని, వైద్య పరీక్షలు నిర్వహించి ఎక్కడికక్కడ చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

8లో

పరుగులు

- కలెక్టర్ ఆగ్రహంతో యంత్రాంగం అంతా జక్కంపూడికి..
- రంగంలోకి 25 వైద్య బృందాలు
- కాలనీలో పర్యటించిన మేయర్, కమిషనర్
- అంతమంది జ్వర బాధితులు లేరంటూ నచ్చజెప్పే ప్రయత్నం

14లో




అధికారులంతా జక్కంపూడికి పరుగులు పెట్టారు. 'మహమ్మారి నీడలో' శీర్షికన జక్కంపూడిలోని వాస్తవ పరిస్థితులను ప్రస్తావిస్తూ, అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ లక్ష్మీకాంతం స్పందించారు. అధికారుల తీరుపై ఆగ్రహించారు. దీంతో యంత్రాంగం పరుగులు పెట్టింది. జక్కంపూడి కాలనీలో తిష్ట వేసిన మలేరియాపై తక్షణ చర్యలకు ఉపక్రమించింది. 25 వైద్య బృందాలతో డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి మలేరియా వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

- హ్యాపీ బర్త్‌డే వెంకన్నా



అర్బన్ టీడీపీ అధ్యక్షుడు బుద్దా వెంకన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 50 కిలోల కేక్ కట్ చేయించి, గజమాలతో సత్కరిస్తున్న అర్బన్ టీడీపీ కార్యాలయ కార్యదర్శి కళ్లే నాగేశ్వరరావు, సెక్రటరీ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తదితరులు

అభివృద్ధి కావాలంటే త్యాగం చేయాలి



- విజయవాడ, గుంటూరులపై ప్రత్యేక దృష్టి
- వారసత్వ సంపదగా 'గాంధీహిల్స్'
- రివర్‌ఫ్రంట్‌కు ట్యాంక్‌బండ్ రూపురేఖలు
- వెంకటపాలెం - గొల్లపూడి వంతెన ఓ ఐకానిక్
- దుర్గగుడి ఘాట్‌పై ఇక నుంచి సమీక్ష
- విలేకరులతో సీఎం చిట్‌చాట్

ఆంధ్రజ్యోతి, విజయవాడ : దుర్గా ఘాట్ నుంచి పవిత్ర సంగమం వరకు ఉన్న రివర్‌ఫ్రంట్‌కు అద్భుత రూపురేఖలు.. తీరం వెంబడి మహానుభావుల విగ్రహాలు!! ఒకవిధంగా ఇది నవ్యాంధ్రులకు ట్యాంక్‌బండ్!!! గాంధీ హిల్స్‌ను అభివృద్ధి చేయడంతోపాటు దానికి 'వారసత్వ' హోదా. ఈ రెండే కాదు. ఇంకా ఎన్నో అభివృద్ధి ప్రణాళికలు సీఎం చంద్రబాబు మనస్సులో ఉన్నాయి. వాటిన్నింటినీ ఆయన మంగళవారం బయటపెట్టారు. సచివాలయంలో చంద్రబాబు, విలేకరులతో కాసేపు చిట్‌చాట్ చేశారు. ఆ సమయంలో విజయవాడ, గుంటూరు నగరాల అభివృద్ధి భవిష్యత్తులో ఎలా ఉంటుందో వివరించారు. 'ఈ రెండు నగరాలను ఎంతో అభివృద్ధి చేయాలని ఉంది. అందుకు చాలా ప్రణాళికలు ఉన్నాయి. దానికి తగినంత భూమి ఇక్కడ అందుబాటులో లేదు. ఇదే ప్రధాన సమస్య. అభివృద్ధి కావాలనుకున్నప్పుడు కొంత త్యాగం చేయాల్సి ఉంటుంది. రహదారులు వెడల్పు చేస్తామంటే సహకరించరు. కోర్టులకు వెళ్లారు. ఆందోళనలు చేస్తారు. ఇలాగైతే ఎలా?" అంటూ కొంత అసహనం వ్యక్తం చేస్తూనే అభివృద్ధి చేసే విషయంలో మడమ తిప్పే ప్రసక్తి లేదని ఉద్ఘాటించారు. దుర్గా ఘాట్ నుంచి ఇబ్రహీపట్నంలోని పవిత్రసంగమం వరకు గల సుదీర్ఘ తీరప్రాంతాన్ని ట్యాంక్‌బండ్ మాదిరిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. దీనికి సంబంధించిన డిజైన్లు వారంలో వస్తాయన్నారు. దీనితోపాటు ఇక్కడి నుంచి పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ వరకు గల ఘాట్లను ఆహ్లాదకరంగా తయారు చేస్తామని స్పష్టం చేశారు. వెంకటపాలెం నుంచి గొల్లపూడి వరకు నిర్మించే వంతెన విజయవాడకే ఒక ఐకానిక్‌గా ఉంటుందన్నారు. రైల్వేస్టేషన్ పశ్చిమ బుకింగ్ వైపున గల గాంధీహిల్స్‌ను వారసత్వ సంపదగా తయారు చేస్తామని, త్వరలో ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తానని సీఎం చెప్పారు. అదే సమయంలో బెంజ్‌సర్కిల్ వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, దుర్గగుడి ఫ్లైఓవర్, గుంటూరు జిల్లా కాజా వరకు నిర్మించే బైపాస్, దుర్గ గుడి ఘాట్ రోడ్డు పనులపై అసంతృప్తిని వెలుబుచ్చారు. దుర్గగుడి ఫ్లైఓవర్ ఏడాదిలో పూర్తి కావాల్సినప్పటికీ అది జరగలేదని అభిప్రాయపడ్డారు. ఈ పనులను దక్కించుకున్న సోమా సంస్థకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయన్న విషయం ఇటీవలే తనకు తెలిసిందన్నారు. దీనిపై ఆ సంస్థతో మాట్లాడానని తెలిపారు. గామన్ ఇండియా సంస్థ టెండర్ దక్కించుకుని ఇప్పటి వరకు బైపాస్ పనులను పూర్తి చేయకపోవడంపైనా చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంస్థా ఆర్థికంగా ఇబ్బంది పడుతోందని, హిందుజా సంస్థ ఆర్థికంగా ముందుకొచ్చిందని చెప్పిన ఆయన ఈ విషయమై కేంద్రమంత్రి గడ్కరీతో సంప్రదించానని తెలిపారు. దుర్గగుడికి వెళ్లే ఘాట్ రోడ్డును అందుబాటులోకి తీసుకురాకపోవడంతో భక్తులు లిఫ్ట్‌లో, మెట్ల మార్గంలో పైకి వెళ్తున్నారన్నారు. ఘాట్ రోడ్డుపై వెళ్లే అనుభూతిని ఈ మార్గాల్లో పొందలేకపోతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక నుంచి ఈ ఘాట్ రోడ్డు నిర్మాణ పనులపై సమీక్ష చేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

అర్బన్ బ్యూటిఫికేషన్ శిక్షణ ప్రారంభం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఏజీ అండ్ బీసీఎల్) ఆధ్వర్యంలో నాలుగు వారాల గార్డెనర్స్ శిక్షణ మంగళవారం ప్రారంభమయింది. లోటస్ ల్యాండ్ మార్క్‌లోని ఏపీఏజీ అండ్ బీసీఎల్ శిక్షణ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.చంద్రమోహన్‌రెడ్డి ఈ తరగతులను ప్రారంభించారు. రాజమండ్రి, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ల నుంచి అర్హత కలిగిన 28 మంది యువతీయువకులను ఈ శిక్షణకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. వారంలో రెండు రోజులపాటు తరగతి గదుల్లోనూ, మిగిలిన నాలుగు రోజుల్లో ఫీల్డ్ వర్కు చేయడంలోనూ తర్ఫీదు ఇస్తామన్నారు. ఫీల్డ్ వర్కులో భాగంగా సచివాలయం గార్డెన్స్, రోజ్‌గార్డెన్స్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెంట్రల్ డివైడర్లు, ట్రాఫిక్ ఐలండ్లు, పార్కులు, పవిత్ర సంగమం, కడియం (తూర్పు గోదావరి జిల్లా) నర్సరీల్లో శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు.

శిక్షణ పూర్తయిన అనంతరం ఉత్తీర్ణులయిన అభ్యర్థులకు సర్టిఫికేట్లు అందజేస్తామని తెలిపారు. అలాగే సీఆర్‌డీఏ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో, కాలేజీల్లో జరుగుతున్న, జరగనున్న గార్డెనింగ్, ప్లాంటేషన్ పనులు చేయడంలో ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, శిక్షణ పూర్తయిన వారిని ఏపీలోని పచ్చదనం, సుందరీకరణ నిమిత్తం ఉపయోగించుకుంటామని వివరించారు.



అక్రమార్కుల పంజా

ప్రభుత్వాసుపత్రి ప్రతిష్ఠను దిగజార్చుతున్న లంచావతారులు


- కలెక్టర్ ఆదేశాలు సైతం బేఖాతర్
- స్ట్రెచర్ మీద తీసుకు వెళ్ళాలన్నా.. అంబులెన్స్ నుంచి దించాలన్నా..
- బెడ్‌మీదకు చేర్చాలన్నా.. కట్లు వేయాలన్నా..
- పైసలు ఇచ్చే వారికే సేవలు
- కాసులు వచ్చే పోస్టులకు పైరవీలు
- ముడుపులు ముడితేనే .. రికార్డులు ముందుకు..

ప్రభుత్వాసుపత్రి : ప్రభుత్వాసుపత్రిలో అక్రమార్కుల రాజ్యం నడుస్తోంది. అమ్యామ్యాలతో ఆసుపత్రి పరువును బజారు కీడుస్తున్నారు. ప్రభుత్వాసుపత్రిలో వెలుగు చూస్తున్న అవినీతి ఉదంతాలపై కలెక్టర్ లక్ష్మీకాంతం అవినీతి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. అయినా.. ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తీరు మారటం లేదు. అవినీతి చేస్తే తమకేమీ కాదన్న ధైర్యం, పాలనా యంత్రాంగాల పట్ల భయం లేకపోవటంతో కొందరు అవినీతి సిబ్బంది ఆమ్యామ్యాలతో ఆసుపత్రి ప్రతిష్టను రోజురోజుకు దిగజారుస్తున్నారు. ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం నిత్యం కలెక్టర్ సూపరింటెండెంట్‌కు పలు సూచనలు ఇస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో రోగుల సేవలకు ప్రాధాన్యతనివ్వాలని ఆసుపత్రి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని తెలియజేశారు. సిబ్బందిపై ఎటువంటి అవినీతి ఆరోపణలు వచ్చినా త్రిసభ్య కమిటీని నియమించి విచారణ చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. అయినా అక్రమార్కులు తమ పని తాము చేసుకుంటూనే వెళుతున్నారు. పలు వార్డులలో స్ట్రెక్చర్‌పై రోగులను ఎక్స్‌రేకు తీసుకువెళ్లాలన్నా 108 నుంచి రోగిని వార్డుకు తరలించాలన్నా ఆర్థో విభాగంలో కట్లు వేయాలన్నా, ఒక్కొక్క రేటు నిర్ణయించారు. ఈ మామూళ్లు ఇవ్వని రోగులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారు. అవినీతి సిబ్బంది పట్టుబడినా అధికారులు కొంత కాలం విధుల నుంచి వారిని తొలగించి మరలా విధుల్లోకి తీసుకోవడంతో అక్రమార్కుల్లో భయం అనేది లేకుండా పోయింది. కొత్త ఆసుపత్రిలో నాలుగో తరగతి ఉద్యోగుల విధుల కేటాయింపు రోష్టర్‌లో తీవ్ర స్థాయిలో అవినీతి రాజ్యమేలుతున్నట్లు సిబ్బందే బాహాటంగా చెప్పుకుంటున్నారు. పైసలు వచ్చే వార్డుల పోస్టింగుకు రూ. 2 వేలు నుంచి రూ. 5 వేల వరకు ఒక ఉద్యోగి వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇతనిపై తరచూ ఆరోపణలు వస్తున్నా అధికారుల చర్యలు మాత్రం శూన్యం. పరిపాలనా విభాగంలో ఒకరిద్దరు ముడుపులు ఇస్తేగాని ఫైలు ముందుకు కదపరు. అదేమని అడిగితే మాదేముంది అధికారులు సమయానికి సంతకాలు పెట్టడం లేదని నెపం వారిపై నెడుతున్నారు. బిల్లుల్లో తీవ్రజాప్యం జరుగుతున్నా పట్టించుకునే అధికారేలేడు. పని చేసే వారే చేస్తున్నారు. పని చేయకుండా తిరిగేవారిని అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. చివరికి మామూళ్లు ఇవ్వకపోతే యాసిడ్ దాడులకు కూడా సిబ్బంది తెగబడుతున్నారంటే అవినీతి ఏ స్థాయిలో పేట్రేగిపోతుందో అర్థమవుతుంది.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు...

గతంలో పని చేసిన కలెక్టర్ బాబు పలువురు లంచావతారులను విధుల నుంచి తొలగించారు. వార్డులు, పరిపాలనా విభాగాల్లో లంచం ఇవ్వడం నేరం. తీసుకోవడం నేరం. అటువంటి వారి వివరాలను ఏసీబీ వారికి ఫోన్ ద్వారా తెలియజేయండి అంటూ బోర్డులను ఏర్పాటు చేయమని అధికారులను ఆదేశించారు. నెలలు గడుస్తున్నా ఈ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. కొందరు చేసే అవినీతి వలన ఆసుపత్రిలోని సిబ్బంది అందరికి చెడ్డపేరు రావడంపై పలువురు ఉద్యోగులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కలెక్టర్ స్పందించి అవినీతి సిబ్బందిపై కొరడా ఝుళిపించాలని పలువురు సిబ్బంది కోరుతున్నారు.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 7,8 తేదీలకు కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను బుధవారం జారీ చేస్తారు. సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

ఒంటరి ప్రయాణికులే లక్ష్యం

• ఆటోలో ఎక్కించుకుని నగదు, బ్యాగ్‌ల చోరీ • మూడు నెలలుగా రెచ్చిపోయిన రెండు గ్యాంగ్‌లు • ఎనిమిది మంది అరెస్టు • రూ.1.50 లక్షలు, 16 గ్రాముల బంగారం స్వాధీనం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఒంటరిగా ఉన్న ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించుకుని నగదు, నగలు దొంగిలిస్తున్న రెండు ముఠాలను సీసీఎస్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.50 లక్షలు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను ఉప కమిషనర్ - 2 టి.కాంతి రాణా, సీసీఎస్ సహాయ కమిషనర్ వర్మ వెల్లడించారు.

ఇబ్రహీంపట్నం మండలం జూపూడికి చెందిన తోకల నాగరాజుపై గుంటూరు జిల్లాలో పలు దొంగతనాల కేసులు ఉన్నాయి. జైలులో ఉన్నప్పుడు గుంటూరు జిల్లా నల్లపాడుకు చెందిన శిమ్మిశెట్టి నాగరాజు, కాజా గ్రామానికి చెందిన మేడా నరసింహారావు, విజయవాడ భీమనవారిపేటకు చెందిన మేడా కోటేశ్వరరావుతో పరిచయం ఏర్పడింది. వీరం దరితో ఒక గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. అలాగే జక్కంపూడికి చెందిన చల్లా నాంచారయ్య, నబ్బా సింహాచలం (వాంబే కాలనీ), తమ్మిశెట్టి తిరుపతి రావు (వాంబే కాలనీ), పానుగంటి వెంకటేశ్వరరావు (గుంటూరు)తో కలిసి ఒక గ్యాంగ్‌ను తయారు చేశాడు. వీరంతా కలిసి విజయవాడలో ఆటోల్లో తిరిగేవారు.

కొందరు డ్రైవర్‌ల్లా.... మరికొందరు ప్రయాణికుల్లా...!

ఈ గ్యాంగ్‌లు నగరంలో ఆటోలు తిప్పుతూ ఒంటరిగా ఉన్న ప్రయాణికులకు వల వేసేవి. ఒకరు ఆటో డ్రైవర్‌గా ఉండి మిగిలిన వారు ప్రయాణికుల్లా కూర్చునేవారు. పీఎన్‌బీఎస్, పాత బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ఒంటరిగా ఉన్న ప్రయాణికులను ముందు సీట్లో డ్రైవర్ పక్కన కూర్చోబెట్టుకునేవారు. ఆటో కొంతదూరం వెళ్లాక పోలీసులు కేసులు రాస్తున్నారనో... లేక మరో కారణమో చెప్పి ప్రయాణికుడిని వెనుక సీట్లోకి పంపేవారు. వెనుక ఉన్న గ్యాంగ్ లోని ఒక సభ్యుడు ప్రయాణికులతో నెమ్మదిగా మాటలు కలిపి, మిగిలిన వారు పర్సులు, బ్యాగ్‌ల్లోని వస్తువులు, సెల్‌ఫోన్లు దొంగిలించేవారు. పని పూర్తయ్యాక చేరాల్సిన గమ్యం రాకముందే ప్రయాణికులను బలవంతంగా ఆటోలో నుంచి దింపేసేవారు. ఇలా ఈ గ్యాంగ్‌లు మార్చి నెల నుంచి వరుస చోరీలు చేశాయి. ఎనికేపాడు, రామవరప్పాడు, కానూరు వైపు వెళ్లే ప్రయాణికులను టార్గెట్ చేసుకుని ఈ దొంగతనాలు చేసినట్లు డీసీపీ తెలిపారు. ఇలా వరుస నేరాలు జరగడంతో సీసీఎస్, గవర్నర్‌పేట పోలీసులు నిఘా పెట్టి రెండు గ్యాంగ్‌లకు చెందిన ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.50 లక్షలు, 16 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. చల్లా నాంచారయ్య గ్యాంగ్ 15 నేరాలు, తోకల నాగరాజు గ్యాంగ్ 14 చోరీలు చేసినట్లు డీసీపీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీస్ సిబ్బందికి నగదు బహుమతులు అందజేశారు.


నిందితులను చూపిస్తున్న డీసీపీ కాంతి రాణా, (అంతరచిత్రం)లో స్వాధీనం చేసుకున్న నగదు

ఆటో బోల్తాపడి ఒకరి మృతి.. నలుగురికి గాయాలు

పోరంకి (పెనమలూరు): బందరు రోడ్డుపై పోరంకి చాపల కుండీల సెంటర్‌లో మంగళవారం ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా నలుగురు గాయపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన నాదిళ్ల రంగారావు (45) భార్య రమాదేవి కలిసి తమ ఇద్దరు కుమార్తెల చదువు నిమిత్తం పోరంకి శ్రీనివాసనగర్‌లోని సత్య రెసిడెన్సీలో ఉంటున్నారు. రంగారావు జంగారెడ్డిగూడెంలో నర్సరీ నడుపుతున్నాడు. గోసాల చైతన్య కళాశాలలో ఇంటర్ చదువుతున్న తన రెండో కుమార్తె వద్దకు వెళ్లేందుకు మంగళవారం పోరంకి సెంటర్‌లో ఆటోఎక్కాడు. చాపలకుండీల సెంటర్‌కు రాగానే కుక్క అడ్డు రావడంతో ఆటోడ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేశాడు. దీంతో ఆటో బోల్తా పడింది. డ్రైవర్ పక్కన కూర్చున్న రంగారావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న మంతెనకు చెందిన భార్యాభర్తలు కె.నాగరాజు, కె.దుర్గభవాని, కంకిపాడుకు చెందిన సునీత, ఆటోడ్రైవర్ రాజా గాయపడ్డారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన రంగారావు

ఆరుగొలను సమీపంలో మరొకరు..

హనుమాన్ జంక్షన్ రూరల్: ఆరుగొలను సమీపంలో మంగళవారం జరి గిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వేలేరుకు చెందిన మక్బుల్ బాషా (45) జంక్షన్ నుంచి గుడివాడ వైపు బైక్‌పై వెళ్తుండగా ఆరుగొలను సమీ పంలో ఆర్టీసీ బస్సును ఓవర్‌టెక్ చేస్తూ ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బాషా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నూజివీడు ప్రభుత్వాసుపత్రికి తరలించి జంక్షన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన మక్బుల్ బాషా


నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిళ్లు

వ్యసనాలకు బానిసై

• మోటార్‌సైకిళ్లు దొంగిలిస్తున్న ముగ్గురి అరెస్టు • 20 బైక్‌లు స్వాధీనం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరంలో మోటారు సైకిళ్లు దొంగిలిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారిలో ఒక బాల నేరస్థుడు ఉన్నాడు. కేసు వివరాలను ఉప కమిషనర్ - 2 టి.క్రాంతి రాణా వెల్లడించారు. ప్రకాశం జిల్లా అద్దంకి మండలానికి చెందిన మన్నెం శ్రీకాంత్ ఐదేళ్ల క్రితం ఊరు వదిలి ఉపాధి కోసం విజయవాడ చేరుకున్నాడు. వైఎస్సార్ కాలనీలో అద్దెకు ఉంటూ హోటల్‌లో వంట మాస్టర్‌గా పనిచేసేవాడు. ఇదే సమయంలో చెడు వ్యసనాలకు అలవాటు పడ్డా డు. తాళాలు వేసి ఉన్న మోటారు సైకిళ్లను దొంగిలించడం ప్రారంభించాడు. అలాగే గన్నవరం మండలం ముస్తాబాదకు చెందిన మండా రాజు కూలి పనులకు వెళ్లేవాడు. డబ్బులు చాలకపోవడంతో చోరీలు చేయడం ప్రారంభించాడు. సితార సెంటర్‌కు చెందిన బాలుడు (16)ది ఇదే పరి స్థితి. ఈ ముగ్గురూ వేర్వేరుగా రాత్రి సమయాల్లో అజిత్‌సింగ్ నగర్‌లోని డాబాకొట్లు సెంటర్, పటమట, మాచవరం, సూర్యారావుపేట, భవానీపురం, వన్‌టౌన్, గవర్నర్‌పేట, పెనమలూరు, నున్న, కృష్ణలంక పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలు చేశారు. నకిలీ తాళాలు, హ్యాండిల్‌ను బలంగా తిప్పి లాక్‌ను విరగ్గొట్టి వాహనాలను దొంగిలించారు. శ్రీకాంత్ నుంచి 15, రాజు నుంచి రెండు, బాల నేరస్థుడి నుంచి మూడు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.4.20 లక్షలు ఉంటుంది. శ్రీకాంత్‌పై గతంలో పలు చోరీ కేసులు ఉన్నాయి. దొంగిలించిన వాహనాలను గుంటుపల్లి రమేష్ నగర్‌లోని పొదల్లో దాచి పెట్టాడు. పక్కా సమాచారం అందుకున్న సీసీ ఎస్ పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు.

సబ్ చానల్‌లో పడి ఒకరి మృతి



హనుమాన్ జంక్షన్ రూరల్: ఓగిరాల గ్రామంలోని కాకులపాడు సబ్ చానల్‌లో పడి మంగళవారం వ్యక్తి మృతి చెందాడు. తెల్లవారుజామున సాగు భూములకు నీరు మళ్లించేందుకు వెళ్లిన ఓగిరాల గ్రామస్థుడు ఆలూరి వెంకట రమణ (40) ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జంక్షన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భర్త వేధింపులు తాళలేక

పిల్లలతో కలిసి మహిళ ఆత్మహత్యాయత్నం

కాపాడిన గవర్నర్‌పేట పోలీసులు

గవర్నర్‌పేట (వన్‌టౌన్): భర్త వేధింపులు తాళలేక మహిళ తన కుమార్తె, కుమారుడితో కలిసి రైవస్ కాల్వలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ సంఘటన మంగళవారం గవర్నర్‌పేటలో జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని కాపాడి సత్యనారాయణపురం పోలీసులకు అప్పగించారు. గాంధీనగర్ ఉండ వల్లి వారి వీధిలో పప్పుల సత్యనారాయణ, పూర్ణిమ (30) దంపతులు నివసిస్తున్నారు. వీరికి కుమార్తె (6), కుమారుడు (4) ఉన్నారు. ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ తరచూ భార్యను వేధిస్తున్నాడు. భర్త వేధింపులు తాళలేక కుమార్తె, కుమారుడిని తీసుకుని పూర్ణిమ గాంధీనగర్‌లోని అలంకార్ థియేటర్ సమీపంలోని రైవస్ కాల్వలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. లెనిన్ సెంటర్‌లో విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ పి.నరసింహారావు, హోంగార్డు ఎం.రెడ్డి వారిని కాపాడి, సత్యనారాయణపురం పోలీసులకు అప్పగించారు. పోలీసులు పూర్ణిమ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు.


కాపాడిన పోలీసులతో ఆత్మహత్యాయత్నం చేసిన పూర్ణిమ, పిల్లలు

చెరువులోపడి వృద్ధుడి మృతి

రెడ్డిగూడెం: కుదప గ్రామంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి మంగళ వారం ఓ వృద్ధుడు మృతి చెందాడు. గ్రామానికి చెందిన దూదేకుల నబీసాహెబ్ (60) సోమవారం గేదెలు తోలుకొని పొలానికి వెళ్లాడు. రాత్రికి గేదెలు మాత్రమే ఇంటికి వచ్చాయి. నబీ సాహెబ్ రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామస్థులతో కలిసి వెతికారు. ఊర చెరువు కట్టపై సాహెబ్ వస్తువులు కనిపించాయి. మం గళవారం చెరువులో గాలించగా నబీ సాహెబ్ మృతదేహం లభించింది. భార్య బీబీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

గొల్లపూడిలో టీడీపీ సమావేశం నేడు

గొల్లపూడి: టీడీపీ గొల్లపూడి గ్రామ సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్రా వాసు తెలిపారు. గొల్లపూడిలోని మంత్రి దేవినేని ఉమా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సమావేశం జరగనున్నట్లు తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరవ్వాల్సిందిగా కోరారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర:
నక్షత్రం

మీ ఇంటికి-మీ భూమిలో 28 అర్జీలు


పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ శివకుమార్

రెడ్డిగూడెం: రైతులు తమ భూమి వివరాల్లోని తప్పులను సవరించుకునేందుకు మీ ఇంటి-మీ భూమి గ్రామసభలు ఉపయోగపడతాయని తహసీల్దార్ జి.శివకుమార్ పేర్కొన్నారు. మండలంలోని రంగాపురం గ్రామంలో మంగళవారం మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 28 మంది రైతులు అర్జీలు పెట్టుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అద్దెపల్లి జమలమ్మ, ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌బాబు, కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలకు ప్రహరీ


పాఠశాలను పరిశీలిస్తున్న ఎస్ఎస్ఏ డీఈ నరసింహారావు

రెడ్డిగూడెం: మండలంలోని రంగాపురం గ్రామంలో ఉన్న కస్తూర్బా పాఠశాలను మంగళవారం సర్వశిక్షా అభియాన్ డీఈ వి.నరసింహారావు సందర్శించి పాఠశాలకు మంజూరైన ప్రహరీ నిర్మాణానికి హద్దుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ.29 లక్షలు మంజూరయ్యాయని తెలపారు. ప్రహరీతో పాటు డ్రెయినేజీ సౌకర్యం కల్పిస్తామన్నారు. అనంతరం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.విజయ్‌బాబు మాట్లాడుతూ సీడీఎఫ్ నుంచి మంత్రి ఉమా రూ.15 లక్షలు నిధులు ఇచ్చారన్నారు. వాటితో పాఠశాలలో సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.శివకుమార్, ఏఈ ప్రభు, ఎంపీడీవో రామకృష్ణనాయక్, అశోక్‌రెడ్డి, మెరినుషాబేగం పాల్గొన్నారు.

రూరల్ ఎంపీడీవోకు సన్మానం


ఎంపీడీవో అనురాధను సత్కరిస్తున్న తెలుగు రక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు హరికృష్ణ

విజయవాడ రూరల్: విజయవాడ రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) కొడాలి అనురాధకు పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో ఆదివారం జరిగిన జాతీయ కవి సమ్మేళనంలో ఘన సన్మానం జరిగింది. తెలుగు రక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ ఎంపీడీవోను ఘనంగా సత్కరించారు. 'నల్లధనంపై వేటు-చెల్లని రూ.1,000, రూ.500 నోటు' పుస్తకావిష్కరణ సభకు ఎంపీడీవో అనురాధ అతిథిగా హాజరయ్యారు. వందలాది మంది కవుల మధ్య సన్మానం జరగటంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

స్వంత ఇంటి కల సాకారానికి కృషి


ఎన్టీఆర్ గృహాలను పరిశీలిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు రాధ తదితరులు

ఇబ్రహీంపట్నం: పేదల స్వంత ఇంటి కల సాకారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ పేర్కొన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మండలానికి మంజూరైన 733 గృహాల నిమిత్తం రూ.10.99 కోట్లు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలసి ఆమె మంగళవారం మండలంలో పలు చోట్ల పరిశీలించి సమీక్షించారు. కొండపల్లి ఇందిరమ్మ కాలనీలో లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖిల్లా రోడ్‌లో గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. రహదారుల విస్తరణలో నివాసాలు కోల్పోయిన బాధితులకు కాచవరంలో ఇళ్ల నిర్మాణాలకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ, సర్పంచ్ ఆజ్మీరా స్వర్ణ, మండల అధ్యక్షుడు రామినేని రాజశేఖర్, టౌన్ అధ్యక్షుడు చెన్నుబోయిన చిట్టిబాబు, చనమోలు నారాయణ, జాస్తి శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ, డీఈ ఎం.ఎన్.మల్లేశ్వరరావు, ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'మీ ఇంటికి - మీ భూమి'తో రైతులకు మేలు

జి.కొండూరు: రైతులకు మరింత సేవలందించేందుకే ప్రభుత్వం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దార్ కె.సుధారాణి పేర్కొన్నారు. మండల కేంద్రమైన జి.కొండూరు పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సోదరులంతా ఈ సభల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 36 మంది పలు భూసంబంధిత సమస్యలు పరిష్కరించాలని అర్జీలు పెట్టుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పజ్జూరు అంజన, వీఆర్వో నాగులు తదితరులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ సుధారాణి

రెండు గ్రామాల్లో టీడీపీ సమావేశాలు

రెడ్డిగూడెం: మండల పరిధిలోని కూనపరాజుపర్వ, రంగాపురం గ్రామాల్లో మంగళవారం టీడీపీ సమావేశాలు నిర్వహించారు. రంగాపురం గ్రామానికి చెందిన మూడో వార్డు సభ్యుడు(వైసీపీ) పరిసాల వెంకటేశ్వరరావుతో పాటు వైసీపీ, కాంగ్రెస్‌కు చెందిన 22 కుటుంబాలకు చెందిన కార్యకర్తలు టీడీపీలో చేరినట్లు గ్రామ అధ్యక్షుడు కుప్పిరెడ్డి అశోక్‌రెడ్డి తెలిపారు. వీరికి మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కె.విజయ్‌బాబులు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ గురిజాల లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ పొన్నగంటి కృష్ణప్రసాద్, రాయుడు వెంకటేశ్వరరావు, కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, పాలంకి సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మైలవరం: స్థానిక ఒకటో వార్డు పరిధిలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల వెనుక రోడ్డులో కాంక్రీట్ పనులు ఎంపీపీ లక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి కృష్ణవేణి, ఉపసర్పంచి షహనా, బాలకృష్ణ, సుభాని, కార్యదర్శి రఫీ పాల్గొన్నారు.


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ లక్ష్మి

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలి


పినపాకలో విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేయిస్తున్న టీడీపీ నేతలు


శ్రీశ్రీ స్కూల్లో ఎమ్మార్ టీకాలు వేయిస్తున్న డైరెక్టర్ కిరణ్

జి.కొండూరు: పిల్లలను తట్టు, పొంగు లాంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షించేందుకు విధిగా ఎమ్మార్ టీకాలు వేయించాలని టీడీపీ నేతలు కోరారు. మండలంలోని పినపాక గ్రామంలోని ఎంపీయూపీ, విద్యానగరం ఎంపీపీ పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం ఎమ్మార్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ముందు చూపుతో టీకాల కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గరికపాటి స్వామిదాసు, టీడీపీ నేతలు వేములకొండ వెంకటేశ్వరరావు, గరికపాటి జైపాల్, అత్తి సుబ్బారావు, హెచ్.ఎం.వేని పాల్గొన్నారు.

మండల కేంద్రమైన జి.కొండూరులోని శ్రీశ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యార్థులకు మంగళవారం ఎమ్మార్ టీకాలు వేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స చేయించుకునే కంటే రాకుండానే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని పాఠశాల డైరెక్టర్ కొల్లి కిరణ్ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.నాగలక్ష్మి, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

జి.కొండూరు: మండలంలోని గంగినేని పాలెం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో పని చేసి బదిలీపై వెళుతున్న నలుగురు ఉపాధ్యాయులను మంగళవారం పాఠశాలలో సర్పంచ్ మంగలంపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా ప్రధానోపాధ్యాయురాలిగా లక్ష్మీనాంచారమ్మ, ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయులు బషీర్, కె.సురేంద్రకుమార్, ఎ.రంజిత్‌కుమార్‌లు పాఠశాలకు సేవలందించి విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు నాగోజి సురేష్‌కుమార్, పశువైద్యాధికారిని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుల్ని సత్కరిస్తున్న సర్పంచ్ వెంకటేశ్వరరావు

పాఠశాల అభివృద్ధికి రూ.20 లక్షలతో ప్రతిపాదనలు

కె.తాడేపల్లి(విజయవాడ రూరల్): మండలంలోని కొత్తూరు తాడేపల్లిలోని అలిగినేని పెద ముత్తయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ నిర్మాణానికి సర్వశిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ) రూ.20 లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించింది. అదే విధంగా జక్కంపూడి జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు రూ.2.90 లక్షలతో కిచెన్ షెడ్‌ను నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించారు. ప్రభుత్వం నుంచి అనుమతి లభించగానే వీటి నిర్మాణ పనులను చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

● బైపాస్ రోడ్డు నిర్మాణంలో వంతెన కింద వ్యర్థాలను వదిలేసిన వైనం ● పొలాలు కోతకు గురవుతాయంటూ రైతుల ఆందోళన


పులివాగుపై జి.కొండూరు-చెవుటూరు బైపాస్‌లో నిర్మించిన వంతెన


వంతెన ఖానాల కింద వదిలేసిన మట్టి, ఇతర వస్తువులు

జి.కొండూరు: జి.కొండూరు-చెవుటూరు బైపాస్ రోడ్డు నిర్మాణంలో కొన్ని చోట్ల పనులు అసంపూర్తిగా వదిలేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విస్తరణలో భాగంగా జి.కొండూరులోని పులివాగులో నూతనంగా నిర్మించిన వంతెన కింద రెండు ఖానాల్లో వ్యర్థాలను అలానే వదిలేశారు. దీంతో వాగులో నీటి ప్రవాహం సవ్యంగా వెల్లకపోవడంతో తమ పొలాలు కోతకు గురవుతాయిని పలువురు రైతులు వాపోతున్నారు. వ్యర్థాలను తొలగించాని ఎన్నిసార్లు పని చేస్తున్న వ్యక్తులకు చెప్పినా ఫలితం ఉండటం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా పినపాక రోడ్డులో ఓరియల్ వెంచర్ ఖాళీ స్థలంలో వర్షపు నీళ్లు నిలుస్తున్నాయి. రోడ్డుకు పడమర వైపు నుంచి తూర్పు వైపుకు వరద నీరు వెళ్లేలా తూములు ఏర్పాటు చేయకుండా వదిలేయడంతో ఆ ప్రాంతంలో వర్షపు నీరు నిలుస్తోంది. దీంతో సమీప గృహాల వారు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బైపాస్ రోడ్డులో ఈ రెండు చోట్ల అసంపూర్తిగా ఉన్న పనుల్ని పూర్తి చేసి రైతులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

పొలాలకు కోత పడే ప్రమాదం



వంతెన కింద రెండు ఖానాల్లో ఉన్న మట్టి వల్ల వాగులో నీటి ప్రవాహం వల్ల మా పొలాల్లోకి కోత పడే ప్రమాదం ఉంది. ఇప్పటి వరకు పులివాగుకు వరద పెద్ద ఎత్తున రాలేదు కాబట్టి ఏ ప్రమాదం జరగలేదు. వాగుకు వరద వస్తే పొలాలు కోతకు గురి కావడం ఖాయం. ఇప్పటికైనా రెండు ఖానాల్లో ఉన్న మట్టిని వెంటనే తొలగించాలి.

- పజ్జూరు వెంకటేశ్వరరావు, రైతు

భూసార పరీక్షల ఆధారంగానే ఎరువుల వినియోగం

● కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ ప్రతినిధి విక్రమ్‌శర్మ


ఎరువుల దుకాణ యజమానితో మాట్లాడుతున్న విక్రమ్ శర్మ

జి.కొండూరు: భవిష్యత్‌లో భూసార పరీక్షల ఆధారంగానే ఎరువుల వినియోగం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని కేంద్ర ఎరువుల, రసాయనాల మంత్రిత్వశాఖ ప్రతినిధి విక్రమ్‌శర్మ పేర్కొన్నారు. జి.కొండూరులోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఈపోస్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆధార్ అనుసంధానంతో ఈపోస్ విధానం ద్వారా ఎరువులు విక్రయాలు జరుగుతున్న తీరు బాగుందని పేర్కొన్నారు. ఏవో రాంకుమార్ మాట్లాడుతూ ప్రతి షాపులోను, పీఏసీఎస్‌ల్లో విధిగా ఈపోస్ యంత్రాల ద్వారానే ఎరువుల విక్రయాలు జరగాలన్నారు. స్టాకు బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

దళిత కుటుంబాలకు న్యాయం చేయాలి


మూలపాడులో దళిత కుటుంబాలను పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు

మూలపాడు(ఇబ్రహీంపట్నం): మూలపాడు మేరి మాత గుట్టపై గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న కుటుంబాలకు న్యాయం చేయాలని కుల వివక్షత పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం మూలపాడులో నిరుపేద దళితుల గుడిసెలను గుర్తు తెలియని దుండగులు కూల్చివేసి వెళ్లిపోమ్మనటంతో నిరాశ్రయులైన బాధితులను మంగళవారం సీపీఎం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి పేద వాడికి ఇళ్ల స్థలం హామీని తుంగలో తొక్కి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భూములను ధారాదత్తం చేస్తుందని విమర్శించారు. మూలపాడులో ఒకొక్క ఇంటిలో రెండు మూడు కుటుంబాలు నివాసముంటున్నా ఇళ్ల స్థలం కేటాయించిన సందర్భం లేదన్నారు. అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదల గుడిసెలు కూల్చివేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి విఠల్ రావు, జిల్లా కుల వివక్షత పోరాట సమితి కార్యదర్శి నటరాజన్ పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం


సదస్సులో మాట్లాడుతున్న కమర్షియల్ ట్యాక్స్ అధికారి కోటేశ్వరరావు

మైలవరం: దేశమంతా ఒకే పన్ను విధానం అమలులో ఉందని ఇబ్రహీంపట్నం కమర్షియల్ ట్యాక్స్ అధికారి ఎంవీఎస్ఎస్ కోటేశ్వరరావు పేర్కొన్నారు. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్(జీఎస్టీ)పై స్థానిక కోదండ రామాలయంలో మంగళవారం వ్యాపారస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతా ఒకే పన్ను ఉండటం వల్ల అక్రమాలకు ఆస్కారం ఉండదన్నారు. జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి లావాదేవికి బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలన్నారు. రూ.200 పైన వ్యాపారం నిర్వహిస్తే బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. వ్యాపారస్తులు విక్రయించే సరుకుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. ట్యాక్స్, ఐటీ రిటర్న్లు తప్పనిసరిగా పేర్కొన్నారు. రూ.20లక్షల లోపు టర్నోవర్ ఉన్న వ్యాపారాలకు రిజిస్ట్రేషన్ అవసరం లేదని, 10 కిలోమీటర్ల లోపు సరుకు లు పంపేటప్పుడు వే బిల్లు రాయాల్సిన పనిలేదన్నారు. ఈ విధానంలో వ్యాపారులకు పనిభారం పెరుగుతుందన్నది అపోహ మాత్రమేనన్నారు. రెండు మూడు నెలల్లో అంతా సర్దుకుంటుందని వెల్లడించారు.

మైలవరానికి 148 ఎన్టీఆర్ గృహాలు మంజూరు

మైలవరం: మైలవరం పట్టణానికి 148 ఎన్టీఆర్ గృహాలు మంజూరైనట్లు టీడీపీ పట్టణ కార్యదర్శి బాలకృష్ణ తెలిపారు. స్థానిక 10వ వార్డులో అన్నపురెడ్డి జమలయ్య స్వగృహంలో మంగళవారం పార్టీ గ్రామ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణవేణి మాట్లాడుతూ నూజివీడు రోడ్డు పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ మంజూరైనట్లు తెలిపారు. దోమల నివారణకు దోమల మందు పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు మల్లెల రాధాకృష్ణ, ఎంపీపీ లక్ష్మి, షహనాబేగం, రుక్మిణీ, చారుగుండ్ల, రేణుక, గ్రేసమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుశిక్షణా కేంద్రం శంకుస్థాపన నేడు

మైలవరం: స్థానిక తిరువూరు రోడ్డులోని ఎన్ఎస్‌పీ క్వార్టర్స్ వద్ద రైతుశిక్షణా కేంద్రం నిర్మాణానికి మంత్రి ఉమా బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఈఈ అర్జునరావు తెలిపారు. భవనానికి రూ.1.40 కోట్లు మంజూరయ్యాయన్నారు. బుధవారం సాయంత్రం 3 గంటలకు జరిగే శంకుస్థాపనకు రైతులంతా విచ్చేయాలని కోరారు.

ఐదు పాఠశాలల్లో డిజిటల్ తరగతులు

విజయవాడ రూరల్: మండలంలోని మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రెండు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ఏర్పాటు కానున్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి డిజిటల్ తరగతులను ప్రారంభించేందుకు విద్యాశాఖాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. మండలంలోని నున్న, రామవరప్పాడు, నిడమానూరు జడ్పీ హైస్కూళ్లతో పాటు ఇటీవలే హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ అయిన గొల్లపూడి యూపీ పాఠశాల, సూరాయపాలెం యూపీలో డిజిటల్ పరికరాలను బిగించనున్నారు. దీని నిమిత్తం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మచిలీపట్నంలో జరుగుతున్న డిజిటల్ క్లాసుల నిర్వహణ శిక్షణ తరగతులకు హాజరయ్యారు.

గ్రామాభివృద్ధే టీడీపీ ధ్యేయం

గంగినేనిపాలెం(జి.కొండూరు): గ్రామాభివృద్ధే ధ్యేయంగా టీడీపీ పని చేస్తుందని గంగినేనిపాలెం సర్పంచ్ మంగలంపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని గంగినేనిపాలెం గ్రామంలో పోతనబోయిన శివనాగేశ్వరరావు ఇంటి ఆవరణలో మంగళవారం రాత్రి గ్రామ టీడీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధిపై పార్టీ సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో గతంలో 22, ప్రస్తుతం 24 పక్కా గృహాలు మంజూరయ్యాయన్నారు. ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా పక్కా డ్రెయినేజీ నిర్మాణానికి తీర్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్ష, క్యారదర్శులు ఆలా నరసింహారావు, అన్నంశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు గోరుకొండ గోపీ, ఇరికిబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటేశ్వరరావు



● డీ నోటిఫై.. ట్రబుల్స్

● అటవీ భూముల డీనోటిఫై చేయటంలో కేంద్రం తాత్సారం
● 5116 హెక్టార్ల డీ నోటిఫైకి ప్రతిపాదనలు
● వన, జల సంరక్షణా చర్యలకు ప్రతిబంధకం
● నగర వనం ఏర్పాటులో అంతులేని తాత్సారం

వనంపై.. మౌనం!

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అటవీ భూముల డీ నోటిఫికేషన్ విషయంలో కేంద్రం నుంచి అంతులేని జాప్యం జరుగుతోంది. డీ నోటిఫికేషన్ జాబితాలో ఉన్న అటవీ భూములపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవటంతో వాటిలో ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. రాజధాని ప్రాంత అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అటవీ భూములను ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. ఇందుకనుగుణంగా అప్పటి కలెక్టర్లకు అటవీ భూములను గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించింది. రాజధాని ప్రాంతంలోని కృష్ణాజిల్లాలో 30 వేల అటవీ భూములను గుర్తించటం జరిగింది. రాజధాని ప్రాంత అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని డీ నోటిఫికేషన్ చేస్తున్న నేపథ్యంలో, వీటి వ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యతలను ఆ తర్వాత సీఆర్‌డీఏ పరిధిలోకి తీసుకు రావటం జరిగింది. సీఆర్‌డీఏ చేతికి వెళ్లాక రాజధాని ప్రాంతం పరిధిలో కృష్ణాజిల్లాలో ఉన్న 5116 హెక్టార్ల అటవీ భూములను అవసర ప్రాతిపదికన గుర్తించటం జరిగింది. వీటికి సంబంధించి డీ నోటిఫై చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి పంపించటం జరిగింది. ఈ భూమలకు డీ నోటిఫై చేస్తే ప్రతిగా వేరే ప్రాంతాలలో అడవుల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రభుత్వం తెలిపింది. కేంద్రానికి దీనికి సంబంధించిన ప్రతిపాదనలు వెళ్లిన తర్వాత అనేక కొర్రీలు వేయటం జరిగింది. జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) విధానంలో ఫొటోలు తీసి పంపించాలని కూడా కేంద్రం కోరింది. జీఐఎస్ విధానంలో కూడా మ్యాపింగ్ చేసి కేంద్రానికి పంపించటం జరిగింది. ఇది జరిగి దాదాపు ఆర్ధ సంవత్సర కాలం పైగానే గడుస్తోంది. ఇప్పటివరకు కేంద్రం నుంచి ఎలాంటి సమాచారం లేదు. ఇటీవలి కాలంలో అటవీ విస్తీర్ణం చాలా తక్కువగా ఉందన్న వాదనలను కేంద్రం వినిపిస్తోంది. వాస్తవానికి అటవీ విస్తీర్ణం తక్కువగానే ఉంది. అయినప్పటికీ ప్రత్యామ్నాయంగా అడవుల పెంపకానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. దాదాపుగా ఏడాదిన్నరకాలంగా అటవీ భూముల డీ నోటిఫైపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోవటం లేదు. అటవీశాఖ అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేయలేకపోతోంది. ప్రతిపాదిత భూములలో వన పెంపకం చేపట్టలేకపోతోంది. దీంతో పాటు నీటి సంరక్షణ చర్యలను కూడా చేపట్టలేకపోతోంది. నీటి సంరక్షణ చర్యల కింద చెక్ డ్యామ్‌లను నిర్మించటం.. నీటిని నిల్వ చేయటం వంటి చర్యలు చేపడతారు. డీ నోటిఫై ప్రతిపాదిత భూములలో ఉండగా.. వీటిని ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతోంది.

నగర వనం.. తాత్సారం

రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో నగర వనాలు రూపుదిద్దుకున్నా.. కృష్ణాజిల్లాలో ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు లేవు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నగరవనాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్రం ఆర్థిక మద్దతు ఇస్తుంది. కృష్ణాజిల్లాలో విజయవాడ శివారును ఉన్న కొత్తూరు తాడేపల్లిని నగర వనంగా అభివృద్ధి చేయాలని అటవీ శాఖ నిర్ణయించింది. రూ.2 కోట్ల వ్యయంతో వాకింగ్ ట్రాక్, పిల్లల ఆటపరికరాలు వంటివి ఏర్పాటు చేసి ఓ పిక్నిక్ స్పాట్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. అయితే ఆ తర్వాత అప్పటి కలెక్టర్ బాబు దీనిని అద్వితీయంగా అభివృద్ధి చేస్తామంటూ ఈ ప్రాజెక్టును తన అధీనంలోకి తీసుకున్నారు. భారీ డిజైన్లు చేయించారు. ముందు రూ.8 కోట్లతో అభివృద్ధి చేయిస్తామన్నారు. ఆ తర్వాత రూ.20 కోట్లకు దీని వ్యయం పెంచారు. డిజైన్లు తప్పితే ఆచరణలో ఒక్క పని కూడా పూర్తి కాలేదు. దీంతో కృష్ణా జిల్లా నగర వనం విషయంలో వెనుకపడాల్సి వచ్చింది. ప్రస్తుత కలెక్టర్ లక్ష్మీకాంతం దీనిపై జోక్యం చేసుకోకుండా.. అటవీశాఖాధికారులనే అభివృద్ధి చేయాల్సిందిగా సూచించటం జరిగింది. దీంతో అటవీ శాఖ అధికారులు తక్షణం రంగంలోకి దిగారు. వాకింగ్ ట్రాక్, పిల్లల ఆటపరికరాలు, ఫెన్సింగ్ వంటి ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నారు.

జాతీయ స్థాయిలో ఏఎన్‌యూకి 25వ ర్యాంకు

● విద్యార్థి అభివృద్ధి విభాగంలో 7..



ఏఎన్‌యూ: విద్య, విషయక, పరిశోధన, మౌలిక వసతుల విషయంలో రాజధాని వర్సిటీగా కీర్తిగడించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి మరొకసారి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు లభించినట్లు వైస్‌చాన్సలర్ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య కేఆర్‌ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్‌లు తెలిపారు. 2017 సంవత్సరానికి దేశంలోని వర్సిటీలకు అవుట్‌లుక్ డ్రస్టియూనివర్సిటీ సర్వే ర్యాంకులను ప్రకటించింది. దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలను సర్వే చేసి, 30 వర్సిటీలను అత్యున్నత వర్సిటీలుగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో ఏఎన్‌యూకి 25వ ర్యాంకు, విద్యార్థి అభివృద్ధి విభాగంలో 7వ ర్యాంకు లభించింది. సర్వే ప్రముఖంగా విశ్వ విద్యాలయాల్లో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థి సంక్షేమం, ఉద్యోగ మేళ తదితర ప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని ర్యాంకులు ప్రకటించారు. అత్యున్నత యూనివర్సిటీల జాబితాలో ఏఎన్‌యూకి చోటు దక్కడంపై వర్సిటీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

మరో కలికితురాయి..

● రూ.4,640 కోట్లు- 8 వేల ఉద్యోగాలు.. ● విద్య, వైద్యరంగాల్లో ఉన్నత లక్ష్యాలతో బీఆర్ షెట్టి మెడిసిటీ
● పిచ్చుకలపాలెం- దొండపాడు మధ్య రేపు శంకుస్థాపన ● ముఖ్యమంత్రి చంద్రబాబుచే పునాది కార్యక్రమం
● ఏర్పాట్లు చేస్తున్న షెట్టి యాజమాన్యం, సీఆర్డీయే అధికారులు

ఆంధ్రజ్యోతి, అమరావతి/తుళ్లూరు: రాజధానికి మరో కలికితురాయిగా నిలవనున్న బీఆర్ షెట్టి మెడిసిటీ హెల్త్‌కేర్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు గురువారం ఉదయం అమరావతిలోని పిచ్చుకలపాలెం- దొండపాడుల మధ్య శంకుస్థాపన జరగనుంది. ఈ 2 గ్రామాలకు చేరువలో రాష్ట్ర ప్రభుత్వం ఎకరం రూ.50 లక్షల ధరకు కేటాయించిన 100 ఎకరాల్లో ఏర్పాటవనున్న ఈ ప్రతిష్టాత్మక విద్య, వైద్యకేంద్ర నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టనున్నారు. గల్ఫ్‌లోని అబుదబి కేంద్రంగా కలిగిన ఈ సంస్థల అధినేత బి.ఆర్.షెట్టి సహా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరవనున్న ఈ కార్యక్రమానికి ఆ సంస్థ యాజమాన్యంతోపాటు సీఆర్డీయే విస్తృత సన్నాహాలు చేస్తున్నాయి.

సుమారు రూ.4,640 కోట్ల అంచనా వ్యయంతో దశలవారీగా అభివృద్ధి పరచనున్న బీఆర్ షెట్టి మెడిసిటీ ఓ పక్క వైద్యవిద్యను అందజేస్తూనే మరొకపక్క వైద్య కళాశాలకు అనుబంధంగా ఏర్పాటు చేయబోయే అంతర్జాతీయస్థాయి ఆస్పత్రి ద్వారా రాజధాని వాసులతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వారికి అత్యధునాతన వైద్యాన్ని అందుబాటులోకి తేనుంది. పైగా.. వివిధ వ్యాధులకు సంబంధించి విస్తృత పరిశోధనలు జరపడం ద్వారా ఉత్తమస్థాయి పరిశోధనా కేంద్రంగా కూడా నిలవనుంది. కేవలం వైద్యవిద్యకే పరిమితం కాకుండా అనుబంధ విభాగాలపైనా దృష్టిని కేంద్రీకరించడం ద్వారా చక్కటి సమగ్ర వైద్య, విద్యాకేంద్రంగా రూపుదిద్దుకోనుంది. అనుబంధ ఆస్పత్రి, అవసరమైన ఇతర విభాగాలకు కావలసిన భవనాలను సాధ్యమైనంత త్వరగా (సుమారు రెండేళ్లలోపు) పూర్తి చేసి, 2019 విద్యా సంవత్సరం నుంచి వైద్యకళాశాలను ప్రారంభించేందుకు యాజమాన్యం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిసింది.

ఇందులో పనిచేసే ఉద్యోగుల సంఖ్య తొలి ఏళ్ళల్లో వందల్లోనే ఉన్నా, క్రమంగా పెరుగుతూ దాదాపు 8,000కు చేరనుంది. ఆ సమయానికి ఈ సంస్థలో వైద్యవిద్యను, ఇతర అనుబంధ కోర్సులను అభ్యసించే వారి సంఖ్య కూడా వేలల్లోకి చేరి, దీనిని రాష్ట్రంలోని ప్రఖ్యాత సంస్థల్లో ఒకటిగా చేయనుంది. ఈమేరకు ఈ ఏడాది మొదట్లో ఈ సంస్థకు, సీఆర్డీయేకు మధ్య ఒప్పందం కుదిరింది. దీనిని తూచా తప్పకుండా పాటించేందుకు సీఆర్డీయే, రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో బీఆర్ షెట్టి యాజమాన్యం ఉద్యుక్తమవుతోంది.


ఫొటో ఎగ్జిబిషన్

నమూనాల ప్రదర్శన..

పిచ్చుకలపాలెం వద్ద గురువారం ఉదయం 11 గంటలకు జరగనున్న శంకుస్థాపనోత్సవానికి రాజధాని, పరిసర ప్రాంతాల నుంచి సుమారు 5,000 మంది వరకూ హాజరు కావొచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు. వీరికి ఎటువంటి అసౌకర్యం కలుగని రీతిలో బీఆర్ షెట్టి మేనేజ్‌మెంట్, సీఆర్డీయే చర్యలు తీసుకుంటున్నాయి. ఈ సందర్భంగా బహిరంగసభా ప్రాంగణం వద్ద సీఆర్డీయే అమరావతి నిర్మాణంలో ఇప్పటి వరకూ చోటు చేసుకున్న ప్రధాన ఘట్టాలకు సంబంధించిన ఛాయాచిత్రాలతో ప్రదర్శన ఏర్పాటు చేస్తోంది. అంతే కాకుండా రాజధానిలో ప్రప్రథమంగా తరగతులు ప్రారంభించిన ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ, అమరావతికి ముంపు బెడదను నివారించేందుకు తలపెట్టిన కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం, త్వరలో సింగపూర్ కన్సార్షియం పనులు మొదలుపెట్టబోతున్న రాజధాని స్టార్టప్ ఏరియాకు చెందిన 3డీ నమూనాలను కూడా ప్రదర్శించేందుకు సన్నాహాలు జరుపుతోంది.

ఏర్పాట్ల పరిశీలన.

శంకుస్థాపన ఏర్పాట్లను అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సీఎం చంద్రబాబు రోడ్డు మార్గాన కార్యక్రమం జరిగే ప్రదేశానికి చేరుకుంటారని అధికార వర్గాలు ప్రకటించాయి. అందుకు తగ్గట్టుగా పోలీసులు బందోబస్తుపై దృష్టిపెట్టారు. విద్యార్థులు, రైతులు కలిపి 5 వేలమంది కార్యక్రమానికి హాజరవుతారని అంచనా వేసి అందుకు తగిన ఏరాట్లు చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో వాటర్‌ప్రూఫ్ టెంట్లు వేయిస్తున్నారు. మంగళవారం రూరల్ ఎస్పీ అప్పలనాయుడు శంకుస్థాపన ప్రదేశాన్ని పరిశీలించారు. జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ సహా పలువురు ఉన్నతాధికారులు మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు.



వర్షం పడుతుండగా టెంట్లలో ఉండి పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు





మహామండపం ఎదురుగా వంటశాలకు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం

ప్రక్షాళన!

- ఈశాన్యంలో మంట పెట్టొద్దు..
- భక్తుల దర్శనం టికెట్ రూ.200కు తగ్గించాల్సిందే
- భక్తులకు సౌకర్యాల పెంపుపై దృష్టి
- నేడు దుర్గగుడి ట్రస్ట్‌బోర్డు సమావేశం
- 17 అంశాలపై జరగనున్న చర్చ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

దుర్గామల్లేశ్వర దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఆలయ పాలనపై దృష్టిపెట్టారు. దుబారా తగ్గించాలని నిర్ణయించుకున్నారు. గతంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు చేసిన తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఒక వేళ దేవస్థానంలో భోజనం చేయాలంటే సామాన్య భక్తులవలె తాము కూడా క్యూలో వెళ్లి అందరి సరసన భోజనానికి కూర్చుని ఆర్శంగా నిలవాలని యోచిస్తున్నారు. దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు బాధ్యతలు స్వీకరించాక మొదటి అధికారిక సమావేశం బుధవారం జరగనుంది. ఈ సమావేశంలో ముఖ్యఅంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు సమా చారం. ఆలయట్రస్ట్ బోర్డు సభ్యులకు ఇప్పటికే దేవస్థానం అధికారులు సమా వేశంలో చర్చించనున్న 17 అంశాలతో అజెండాను పంపించారు. వీటిపై చర్చించే అవకాశం ఉంది.

● ఇటీవల దేవస్థానం భక్తులకు వడ్డించే భోజనంలో సాంబారు ఎత్తివేసి రసం పెట్టడం వల్ల భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భక్తులకు వడ్డించే భోజనంలో అదనంగా ఇంకొక కూరను వడ్డించాలని కూడా అనుకుని ప్రయోగం చేసి వ్యయం ఎక్కువవుతుందని ఆ ప్రయత్నాన్ని విరమి ంచారు. దేవస్థాన అన్నదాన కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే రూ.42 కోట్ల మూలనిధి ఉండడంతో పాటు అన్న ప్రసాద వితరణకు చాలామంది దాతలు విరాళాలు ఇస్తున్న దృష్ట్యా ఉన్నంతలో కనీసం ఒక కూర, చెట్నీ, పప్పు, సాంబారు, మజ్జిగతో భోజనం పెట్టాల ని సూచిస్తున్నారు. దీనిపై సాధ్యా సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

● అమ్మవారి ఆలయం విశిష్టత ప్రపంచవ్యాప్తంగా కూడా తెలిసిందే. అయితే ఇతర కొన్ని ఆలయాలకు సంబంధించి పోస్టల్ స్టాంపులను విడుదల చేశారు. అదే తరహాలో దుర్గమ్మకు కూడా పోస్టల్ స్టాంపును విడుదల చేయించేందుకు ప్రయత్నాలు చేయాలని అధికారులు ప్రతిపాదించారు.

● దసరా ఉత్సవాలకు సంబంధించి ఇంజనీరింగ్ విభాగం రూపొందించిన వ్యయం అంచనాలు, కాలెండర్లు, ఫోటోల ముద్రణ, ఫెస్టివల్ విభాగంలో స్టేషనరీ కొనుగోలు ఇతరత్రా కొన్ని అంశాలను అజండాలో ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది. అజండాలో లేని అంశాలను టేబుల్ ఐటమ్ గా ప్రస్తావనకు తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లుగా సమాచారం.



● అమ్మవారి ప్రత్యేక దర్శనానికి ప్రస్తుతం రూ.300 రుసుం తీసుకుంటున్నారు. ఇంత రుసుం పెట్టి సామాన్య, మధ్యతరగతి భక్తులు ప్రత్యేక దర్శనానికి వెళ్లే అవకాశం ఉండదు. కుటుంబ సభ్యులు అందరు కలిసి దర్శనానికి వెళితే భారీగా వ్యయమయ్యే అవకాశం ఉన్నందున రుసుంను తగ్గించాలని ట్రస్ట్‌బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది, బుధవారం నాటి ట్రస్ట్‌బోర్డు సమావేశంలో టికెట్‌ను రూ. 200 చేయాలని తీర్మానం చేయాలని అనుకున్నట్లు సమాచారం.

● వన్‌టౌన్ పాడివీధిలో దేవస్థానానికి చెందిన సి.వి.రెడ్డి చారిటీస్ స్థలంలో భక్తులు వేచి ఉండేందుకు షెడ్లను నిర్మించారు. ఈ షెడ్ల వల్ల ఉపయోగం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కోట్లాది విలువ చేసే స్థలంలో కేవలం షెడ్లను నిర్మించడం వల్ల దేవస్థానం పరువు పోతుందన్న అభిప్రాయంగా ఉంది. ఇక్కడ కనీసం ఐదు అంతస్థుల భవనాన్ని నిర్మించి భక్తులకు సౌకర్యం కల్పించవచ్చునని చెబుతున్నారు. దీనిపై కూడా ట్రస్ట్‌బోర్డు చర్చించినట్లుగా తెలుస్తోంది.

సివి రెడ్డి చారిటీస్ స్థలంలో షెడ్లు



ఈశాన్యంలో పోటు...

అమ్మవారి ప్రసాదాలను తయారు చేసేందుకు దేవస్థానం అధికారులు మహామండపం వద్ద ఈశాన్య మూలలో పోటు (వంటశాల)ను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ విషయమై బోర్డు సభ్యులు దేవస్థానం జ్యోతిష్యుడిని సంప్రదించగా ఈశాన్యంలో మంటపెడితే నష్టం జరుగుతుందని వాస్తు చెబుతుంది కదా? అని జ్యోతిష్యుడిని ప్రశ్నించినట్లుగా తెలిసింది. ఈశాన్యాన పోటును నిర్మించాలని చెప్పలేదని, తాను సలహా ఇవ్వలేదని, గుడిలో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంలో కూడా తనను సంప్రదించకుండానే చర్యలు తీసుకున్నారని ఆయన సమాధానమిచ్చినట్లు సమాచారం. ఈశాన్యంలో తాను వంటశాలను ఏర్పాటు చేయాలని సూచించలేదని రాసి ఇవ్వాలని కూడా జ్యోతిష్యుడిని కోరినట్లు సమాచారం. ఇటీవల దేవస్థానానికి జ్యోతిష్య సలహాదారుని నియమించారు, ఆయనకు నెలకు రూ.45 వేలు వేతనాన్ని దేవస్థానం చెల్లిస్తోంది. ప్రత్యేకంగా గది, సిబ్బంది, కారు వంటి సౌకర్యాలు కూడా కల్పించారు. దుర్గగుడిలో వేద పండితులు, సీనియర్ అర్చకులు చాలామందికి శాస్త్ర జ్ఞానం తెలిసి ఉంటుంది. ఆలయానికి స్థపతి కూడా ఉంటారు. వారి నుంచి సలహాలు తీసుకునే బదులు భారీ వేతనం ఇచ్చి జ్యోతిష్యుని నిమమించుకోవడం అవసరమా అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కోర్టు ద్వారానే న్యాయ పోరాటం

- హైకోర్టుపై నమ్మకం పెరిగింది..
- అయేషా తల్లి సంషాద్ బేగం

తెనాలి : విజయవాడలో హత్యకు గురైన అయేషామీరా కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టినా, సిట్ జరిపినా, మరే సంస్థ చేసినా హైకోర్టుకు లోబడే జరగాలని అయేషా తల్లి సంషాద్ బేగం అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పుడే తమకు న్యాయం జరుగుతుందన్నారు. హైకోర్టులో తాము వేసిన రిట్‌పై మంగళవారం విచారణకు హాజరై రాత్రి తెనాలి చేరుకున్న ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. సిట్ బృందంలో ఎవరుంటారనే పేర్లు జీవోలో చూపకపోవటంపై న్యాయవాది అభ్యంతరం తెలిపారని తెలిపారు. ప్రభుత్వం తరపు న్యాయవాది దీనికోసం మూడువారాలు గడువు కోరినా సమయం ఇవ్వకుండా రెండో రోజునే(గురువారం) ఆ వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆదేశించటం చూస్తే, తమకు హైకోర్టుపై చాలా నమ్మకం కలిగిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం కూడా తమకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తోందని, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారికూడా సిట్‌లో విజయవాడ కమిషనర్ గౌతమ్‌సవాంగ్‌ను తప్పించాలని కోరడంపై కృతజతలు తెలిపారు. తాముకూడా విజయవాడ సీపీని దర్యాప్తు బాధ్యతల నుంచి తప్పించాలని కోరుతున్నామన్నారు. దర్యాప్తు చేపట్టే విషయంలో తాముకూడా న్యాయ సలహాలు కోరామన్నారు. ప్రభుత్వం మా విన్నపాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. తమ అభ్యర్థనకు విరుద్ధంగా స్థానికులకు ప్రాధాన్యం ఇస్తే కోర్టు ద్వారానే న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

ఏఎన్‌యూలో ఫిల్మ్ అండ్ టీవీ ఇన్‌స్టిట్యూట్ తరగతులు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఫిల్మ్ అండ్ టీవీ ఇన్‌స్టిట్యూట్ తరగతులు జరుగుతాయని వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ తెలిపారు. అమరావతిలో ఫిల్మ్ అండ్ టీవీ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే జీవో నెంబర్ 84ను విడుదల చేసిందన్నారు. వర్సిటీ ప్రాంగణంలో ఈ సంస్థకు సంబంధించిన తరగతులు, కోర్సులు ప్రారంభమైతే, విద్యార్థులకు ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని తెలిపారు. ఇనిస్టిట్యూట్ ఏర్పాటు తదితర అంశాలపై క్షుణంగా పరిశీలించేందుకు ప్రభుత్వం కమిటీని నియమించిందని తెలిపారు.

విదేశీ వైద్య బృందం పర్యటన



వైద్యాధికారులతో విదేశీ వైద్య బృందం

పెదనందిపాడు: పెదనందిపాడు, నాగులపాడు గ్రామాల్లో మంగళవారం ఆస్ట్రేలియా జార్జ్, లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇన్‌స్టిట్యూట్ వైద్యబృందం పర్యటించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రోగులకు అందిస్తున్న వివరాలను వైద్యాధికారిని, వసతుల గురించి ఎంపీపీ ముద్దన నగరాజకుమారిని అడిగి తెలుసుకున్నారు. నాగులపాడులోని సబ్‌సెంటర్‌ను పరిశీలించి ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు ఎలా సేవలు అందిస్తున్నారు, గర్భిణులకు షుగర్, బీపీ లాంటివి ఉన్నాయేమోనని ఆరా తీశారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాబిన్, జైన్, షోబినాగార్జున్, వైద్యాధికారులు ప్రవీణ్, కిషోర్, ప్రాజెక్ట్ మేనేజర్ అమర్, సూపర్‌వైజర్ గంగరాజు బాలరాజు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముద్దన రాఘవయ్య, సీహెచ్‌వో రమణానంద, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వ్యవస్థలపై సమాలోచన

- నిర్మాణం కానున్న అసెంబ్లీ, హైకోర్టుల్లో సురక్షిత అగ్నిమాపక వ్యవస్థ
- భద్రతా ఏర్పాట్లు, నిర్మాణ మెలకువలపై నిపుణులతో సంప్రదింపులు

ఆంధ్రజ్యోతి, అమరావతి : రాజధానిలోని పరిపాలన, న్యాయనగరాల్లో భాగంగా నిర్మించనున్న అసెంబ్లీ, హైకోర్టుల్లో ఏర్పాటు చేయాల్సిన అత్యాధునిక అగ్నిమాపక వ్యవస్థలపై సీఆర్డీయే ఉన్నతాధికారులు నిపుణులతో సంప్రదింపులు జరిపారు. విజయవాడలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఈ సమావేశం జరిపింది. అమరావతికే వన్నె తెచ్చే విధంగా ఐకానిక్ బిల్డింగులుగా అసెంబ్లీ, హైకోర్టు భవనాలు రూపుదిద్దుకోవాలన్న సీఎం చంద్రబాబునాయుడి ఆకాంక్షల మేరకు, సుదీర్ఘ కసరత్తు అనంతరం కొద్ది వారాల క్రితమే వాటి డిజైన్లు సిద్ధమైన విషయం తెలిసిందే. కృష్ణాతీరంలో లభించిన ప్రపంచ ప్రసిద్ధ కోహినూర్ వజ్రాకృతిలో అసెంబ్లీ, ఈ ప్రాంతంలో పరిఢవిల్లిన బౌద్ధమతాన్ని స్ఫురింపజేసేలా బౌద్ధ స్థూపాకారంలో హైకోర్టులను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతీ విదితమే. కొన్ని నెలలపాటు సాగిన డిజైన్ల ఖరారు ప్రక్రియ ఎట్టకేలకు ఒక కొలిక్కి రావడంతో ఈ 2 ప్రతిష్టాత్మక నిర్మాణాలకు సంబంధించిన తదనంతర చర్యల్లో భాగంగా సీఆర్డీయే వాటిల్లో భద్రతాపరమైన వ్యవస్థలను నెలకొల్పడంపై దృష్టి సారించింది. ఈ భవనాల్లో అత్యుత్తమమైన, అత్యంత సురక్షితమైన, ప్రపంచస్థాయి అగ్నినిరోధక వ్యవస్థలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఆ రంగంలో పేరొందిన నిపుణులతో సవివరంగా చర్చించింది. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఈ భవంతుల్లో అగ్నిప్రమాదాలు జరగరాదన్న అభిప్రాయంతో ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యధునాతన అగ్నిమాపక వ్యవస్థల గురించి ఈ సమావేశంలో నిపుణులు సీఆర్డీయేకు వివరించినట్లు తెలిసింది. ఇప్పటికే ఈ రంగంపై విస్తృత అధ్యయనం జరిపిన సీఆర్డీయే ఉన్నతాధికారులతో వారు జరిపిన సంప్రదింపులు ఫలవంతంగా జరిగాయని సమాచారం. ఇటువంటి మరిన్ని సమావేశాలను భవిష్యత్తులో నిర్వహించడం ద్వారా ప్రమా దాలకు ఏమాత్రం ఆస్కారమివ్వని ఫైర్‌ఫైటింగ్ వ్యవస్థలను అసెంబ్లీ, హైకోర్టుల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. రాజధానిలో ప్రధానంగా తొట్టతొలుత నిర్మాణం జరుపుకోనున్న పరిపాలన, న్యాయనగరాలు ఇతరాలకు సంబంధించిన భద్రతా వ్యవస్థలు ఏవిధంగా ఉండాలన్న దానిపై కూడా సీఆర్డీయే అధికారులు సంబంధిత నిపుణులతో మరో సమావేశంలో విపులంగా చర్చించినట్లు సమాచారం. వచ్చే నెలాఖరు నుంచి ప్రారంభం కానున్న అడ్మినిస్ట్రేటివ్, జస్టిస్ సిటీలతోపాటు ఇతర నిర్మాణాలు ప్రపంచస్థాయి నాణ్యతా ప్రమా ణాలతో, నిర్దేశించిన కాలవ్యవధిలోగా పూర్తవ్వాలంటే అవలంబి ంచదగిన నిర్మాణ రీతులపై కూడా సీఆర్డీయే ఇంకొక సమావేశాన్ని నిర్వహించింది. దేశంలోని పేరొందిన నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సీఆర్డీయేలోని సంబంధిత అధికారులు పాల్గొన్న ఈ భేటీలో అత్యధునాతన నిర్మాణ విధానాల గురించి చర్చించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

సోలార్ పంపు సెట్ల పంపిణీలో ముందంజ

విజయవాడ: వ్యవసాయ రంగానికి సోలార్ పంపు సెట్ల మంజూరులో రాష్ట్రంలో జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సోలార్ పంపు సెట్లపై రైతులకు అవగాహన కల్పించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్టీఆర్ జలసిరి పథకంలో మంజూరైన బోర్లకు విద్యుత్ కనెక్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు డ్వామా సంస్థచే బోర్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలకు సంబధించి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజగోపాల్, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఎన్.వెంకటేశ్వరరావు, నెడ్ క్యాప్ జీఎం శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి ప్రత్తిపాటి, కలెక్టర్

గవర్నర్ నరసింహన్‌కు ఘనస్వాగతం

ఎయిర్‌పోర్టు(గన్నవరం) : తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్‌కు గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. విజయవాడలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ఎయిరిండియా విమానంలో ఇక్కడికి విచ్చేశారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, సీపీ గౌతమ్ సవాంగ్, డీసీపీ గజరావ్ భూపాల్, ఏసీపీ రాజీవ్ కుమార్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన విజయవాడ వెళ్లారు.

విజృంభిస్తున్న వ్యాధులు..!

- ప్రభుత్వాసుపత్రిలో 42 మలేరియా, 6 డెంగ్యూ కేసులు
- నిర్మూలనకు యుద్ధం ప్రకటించిన జిల్లా యంత్రాంగం
- దోమల నిర్మూలన, పారిశుధ్య పరిస్థితులు మెరుగుకు చర్యలు
- రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు
- ఇంటింటికి వెళ్లి రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

(ఆంధ్రజ్యోతి,విజయవాడ/ప్రభుత్వాసుపత్రి)

నగరంలో మలేరియా, డెంగ్యూ విజృంభిస్తోంది. రెండు, మూడు సంవత్సరాలుగా స్తబ్ధుగా ఉన్న మలేరియా, డెంగ్యూ మళ్లీ ఇప్పుడు గర్జిస్తోంది. రెండు, మూడేళ్ల అదుపులో ఉండటం, తిరిగి ఒక్కసారిగా విశ్వరూపం చూపటం షరా మామూలుగా మారుతోంది. నగర, రూరల్ ప్రాంతాల నుంచి మలేరియా, డెంగ్యూ బాధితులతో ప్రభుత్వాసుపత్రి (జీజీహెచ్) కిటకిటలాడుతోంది. వర్షాకాలం ప్రారంభమయ్యాక సీజనల్ వ్యాధులు సోకుతున్నాయి. జూన్ నుంచే విషజ్వరాలు ప్రారంభమయ్యాయి. జూలైలో మాత్రం రికార్డు స్థాయిలో మలేరియా, డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. ప్రభుత్వాసుపత్రిలో జూలైలో 46 మలేరియా, ఆరు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అదృష్టవశాత్తూ ఈ కేసుల్లో ఎక్కడా మరణం సంభవించలేదు.



ఆసుపత్రికి వచ్చిన మలేరియా సోకిన మహిళ

కేసులపై జిల్లా యంత్రాంగం యుద్ధం

జిల్లా యంత్రాంగం మలేరియా, డెంగ్యూ కేసులపై యుద్ధం ప్రకటించింది. మలేరియా, డెంగ్యూలకు కారణమవుతున్న అంశాలపై సీరియస్‌గా దృష్టి సారించింది. దోమలపై దండయాత్రను చేపడుతోంది. దోమల ఉత్పత్తికి కారకమవుతున్న ప్రాంతాల్లో నిర్మూలనా చర్యలను ఒకవైపు చేపడు తూనే, మరోవైపు ఇంటింటికీ వెళ్లి రక్త పరీక్షలు నిర్వహించటం, మందులు అందించటం జరుగుతోంది. మలేరియా, డెంగ్యూ వ్యాధులు జిల్లా యంత్రాంగానికి సవాల్ విసురుతున్నాయి. వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా దోమలపై దండయాత్ర ప్రకటించినా తగిన ఆరోగ్యరక్ష చర్యలు చేపట్టినా.. మలేరియా, డెంగ్యూ కేసులు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి.

వ్యాధులు ఇలా

వర్షాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో, నీటిజనిత, కీటక జనిత వ్యాధులు ప్రబలుతాయి. నీటి జనిత వ్యాధుల్లో కలరా, టైఫాయిడ్, జాండిస్ (కామెర్లు) వంటి వ్యాధులు విజృంభిస్తే, కీటక జనిత వ్యాధుల్లో చికెన్‌గునియా, మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతాయి.మలేరియా కేసులకు సంబంధించి విశ్లేషిస్తే ప్లాస్మోడియం వైవాక్స్ కేసులు ఎక్కువగా నమోదయ్యాయి.

జిల్లా యంత్రాంగం అప్రమత్తం

జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేసింది. ఒకేసారి సమర సన్నద్ధతతో వెళుతోంది. ప్రధానంగా మలేరియా వ్యాధిగ్రస్తులను రక్షించేందుకు చర్యలు చేపట్టింది. ఒక్క మరణం కూడా సంభవించకూడదన్న లక్ష్యంతో ముందుకు కదలాలని వైద్యారోగ్యశాఖకు, కలెక్టర్ లక్ష్మీకాంతం సూచించారు. జిల్లా వ్యాప్తంగా రూరల్ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి వ్యాధులపై మరో దఫా సర్వే నిర్వహించాలని, రక్తనమూనా సేకరించి ఎక్కడి కక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోమని సూచించారు. సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు.

నాలుగు రోజులుగా చలి జ్వరం



నాలుగు రోజులుగా చలితో కూడిన జ్వరం వస్తోంది. ముస్తాబాద ఆసుపత్రిలో చూపించాను. జ్వరం తగ్గలేదు. విడవని జ్వరంతో భయం వేసి ప్రభుత్వాసుపత్రికి వచ్చాను. ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నారు. ఇక్కడ వైద్యం బాగానే అందుతోంది.

-జ్యోతి, సూరంపల్లి.

పది రోజులకుపైగా బాధపడుతున్నా



పది రోజులకు పైగా నేను చలి జ్వరంతో బాధపడుతున్నాను. నాలుగు రోజుల నుంచి ఆహారం తీసుకోలేకపోతున్నాను. కేసీపీ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నాను. అయినా తగ్గలేదు. అక్కడ వైద్యులు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి వెళ్లమన్నారు.

-శివాజీ , ఉయ్యూరు.

రోజు విడిచి రోజు చలి జ్వరం



ఐదు రోజులుగా ఏమీ బాగోలేదు. రోజు విడిచి రోజు చలి జ్వరం వస్తుంది. స్థానిక మలేరియా హాస్పిటల్‌లో చూయించుకున్నాను. జ్వరం తగ్గటం లేదు. పల్స్ పడిపోతుందని, ఇక్కడి వైద్యులు చెప్పారు. ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోమన్నారు.

- కోటీశ్వరి, కస్తూరిబాయిపేట

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

విజయవాడ: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అని, నవసమాజ నిర్మాణానికి విశిష్టమైన తల్లి పాలు అవసరమని జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం పిల్ల తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల పాటు తల్లి పాలు అందిచడం వలన ఆరోగ్యవంతులుగా ఎదుగుతారన్నారు. ఆధునిక జీవన శైలికి అలవాటుపడిన యువత బిడ్డకు పాలు ఇవ్వడంలో ఆసక్తి చూపడం లేదన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా తల్లి పాలు నిల్వచేసి అందిస్తున్న విషయం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పౌష్టిక విలువలు కలిగిన తల్లిపాలు ప్రాధాన్యతపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. తల్లి బిడ్డ సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

అనంతరం కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ తల్లి పాల విశిష్టత సమాజానికి అర్థమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రక్తహీనత రహిత, సమగ్ర పౌష్టికాహార జిల్లాగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతను అధికారులు తీసుకున్నారన్నారు. అనతరం కలెక్టర్ సతీమణి శోభాలత మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు అందిచడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.కృష్ణకుమారి, ఆర్డీవో డాక్టర్ ఎస్.హరీష్ నగర పాలక సంస్థ కార్పొరేటర్లు పాల్గొన్నారు.



బెలూన్లు ఎగురవేస్తున్న ప్రజా ప్రతినిధులు,అధికారులు



మంత్రి ప్రత్తిపాటికి వినతిపత్రం అందజేస్తున్న కొండ

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

ఇబ్రహీంపట్నం: రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కాగితపు కొండ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును కోరారు. రేషన్ షాపులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించటంతో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రేషన్ డీలర్ సూర్యనారాయణను మంగళవారం ఆసుపత్రిలో సంఘం ప్రతినిధులు పరామర్శించారు.

అనంతరం సంబంధిత మంత్రి పత్తిపాటి పుల్లారావును కలసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం కేవలం రేషన్ బియ్యంను మాత్రమే ప్రజలకు సరఫరా చేస్తున్నందున ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి సమయంలో తనిఖీల పేరుతో రేషన్ డీలర్లను భయబ్రాంతులకు గురి చేసి మానసికంగా వేధిస్తూ ఆందోళనకు గురి చేయటం తగదన్నారు.

రాజకీయ పార్టీగా రాష్ట్ర బీసీ సంఘం

గాంధీనగర్ : రాష్ట్ర బీసీ సంఘం త్వరలో రాజకీయ పార్టీగా అవతరించనుందని రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి చక్రవర్తి తెలిపారు. గాంధీనగర్‌లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చక్రవర్తి మాట్లాడుతూ బీసీ సంఘం ఏ పార్టీకి మద్దతు ఇవ్వదని తెలిపారు. చిత్తూరుకు చెందిన టీడీపీ బీసీ నాయకుడు షణ్ముగం మాట్లాడుతూ ఓటు రాజకీయాల కోసం కాపులను బీసీ జాబితాలోకి చేర్చాలని టీడీపీ ప్రయత్నిస్తోందని, దీనిని గట్టిగా అడ్డుకుంటామన్నారు. సమావేశంలో రాష్ట్ర బీసీ నాయకులు టి.లీలాకృష్ణ, శ్రీరామ్ రాజేశ్వరరావు, ఓంకార్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ముసాయిదా చట్టంపై సదస్సు13న

విజయవాడసెంట్రల్: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయిలో విద్యా వ్యాపారాన్ని అడ్డూ అదుపులేకుండా విస్తరించడానికి, కార్పొరేట్ సంస్థల చేతికి అప్పజెప్పడానికి ఒక ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టిందని, దీనిపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈ నెల 13న ఎంబీవీకెలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేసినట్లు ఫ్యాప్టో ఛైర్మన్ పి.బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ జి.హృదయరాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం-1984కు అనుగుణంగా జీవో నెంబరు ఒకటి ద్వారా ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల స్థాపన, నిర్వహణ జరుగుతున్నా లోపాలను సవరించాలని కోరుతున్న సందర్భంలో దుర్మార్గమైన ముసాయిదా చట్టం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.

నాలుగేళ్లకు కదలిక!

- సుదీర్ఘ కాలం తర్వాత ఇన్నర్ రింగురోడ్డు పనులు ప్రారంభం
- మూడోఫేజ్‌లో భాగంగా స్వర్ణభారతినగర్‌లో పలు ఇళ్ల తొలగింపునకు సర్వే
- సీపీ చక్రపాణి ఆధ్వర్యంలో అధికారుల పర్యటన
- స్వర్ణభారతినగర్ నుంచి పలకలూరు రోడ్డు వరకు..
- 4.21 కి.మీ పొడువు 80 అడుగుల వెడల్పు

గుంటూరు (కార్పొరేషన్): గుంటూరు నగరానికి ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు చేపట్టిన ఇన్నర్ రింగురోడ్డు 3వ ఫేస్‌లో పనులకు మోక్షం కలిగింది. ఫేజ్3 పనులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ అధికారులు మంగళవారం పలకలూరు రోడ్డులో పరిశీలించారు. వారితో కలిసి సీపీ చక్రపాణి, జీఎంసీ ఏసీపీ విజయ్ భాస్కర్ తదితరులు తొలుత స్వర్ణభారతినగర్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూమిని సర్వే చేపట్టారు. రోడ్డు కింద పోయే పలు ఇళ్లకు సంబంధించి జాబితాలను సిద్ధం చేస్తున్నారు. వీరందరికి కూడా మరో చోట ఇళ్ల స్థలాలు కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోబోతున్నారు. అనంతరం పలకలూరు వద్ద డొంక పోరంబోకును, రోడ్డు ఏర్పాటుకు సబంధించిన సర్వేను చేపట్టారు. స్వర్ణభారతీనగర్ నుంచి పలకలూరు వరకు మూడో ఫేజ్ కింద ఈ రోడ్డును ఏర్పాటు చేయాలని గతంలో ఉడా ఉన్నప్పుడే ప్రయత్నాలు జరిగాయి. అప్పట్లో భూసేకరణ వరకు వచ్చి ఆగింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఉడా రద్దు చేయడంతో అప్పట్లో ఈ రోడ్డు మరుగున పడిపోయింది. అనంతరం ఈ రోడ్డు యొక్క ప్రాముఖ్యతను ప్రభుత్వానికి వివరించి సీఆర్‌డీఏ ద్వారా ఈ రోడ్డును చేపట్టేందుకు వినతి పత్రాలు అందజేశారు. దీంతో ఎట్టకేలకు అధికారులు దృష్టిసారించి జేడీ స్థాయి అధికారి రోడ్డును పరిశీలించి మొత్తం 4.21 కిలోమీటర్ల పొడవును 80 అడుగుల వెడల్పుతో ఈ రోడ్డును ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.





ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇన్‌సెట్‌లో స్థానికులతో మాట్లాడుతున్న అధికారులు

మూడోఫేజ్ రోడ్డుకు ప్రాధాన్యం

మహాత్మాగాంధీ ఇన్నర్ రింగురోడ్డులో మూడో ఫేజ్ ప్రాధాన్యత ఎక్కువగా ఉంది. ఆటోనగర్ వద్దగల గడ్డిపాడు నుంచి అమరావతి రోడ్డు వరకు ఇన్నర్ రింగురోడ్డు ఫేజ్ 1 పూర్తి చేశారు. అదే విధంగా అమరావతి రోడ్డు నుంచి స్వర్ణభారతీనగర్ వరకు ఇన్నర్ రింగురోడ్డు ఫేజ్ 2ను పూర్తి చేశారు. ఫేజ్ 3 మాత్రం నాలుగేళ్ళుగా పెండింగ్‌లో ఉంది. ఈ రోడ్డును అప్పట్లోనే ఏర్పాటు చేయాలని సుమారు రూ.24 కోట్ల నిధులతో చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ రోడ్డు పనులు అంతగా ముందుకు సాగలేదు. తాజాగా రాజధాని అమరావతిలో అంతర్భాగమైన గుంటూరు నగరానికి ఎంతో ముఖ్యమైన ఈ రోడ్డుపై సీఆర్‌డీఏ దృష్టి సారించింది. తొలి విడుత స్వర్ణభారతీనగర్ నుంచి పలకలూరు వరకు భూసేకరణను చేపట్టనున్నారు. దీనికి సంబంధించి హద్దులను నిర్ణయించనున్నారు. భూసేకరణ అనంతరం రైతులకు అవగాహన సదస్సు కల్పించి వారి ఒప్పందం మేరకు భూమిని తీసుకోనున్నారు. అందుకు ప్రతిఫలంగా రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించనున్నారు. వీటన్నింటికి సంబంధించి జీఎంసీ నుంచి సమగ్ర నివేదికను సీఆర్‌డీఏకు అందజేశారు. ఆర్డీపీ ప్రకారం రోడ్డును అభివృద్ధి చేసేందుకు సీఆర్‌డీఏ చర్యలు తీసుకుంటుంది.

భూసేకరణ ప్రారంభం

స్వర్ణభారతినగర్ వద్ద భూసేకరణను నగరపాలక సంస్థ సీపీ చక్రపాణి, ఏసీపీ విజయ్ భాస్కర్, టౌన్ సర్వేయర్-2 సునీల్‌కుమార్ ప్రారంభించారు. తొలుత పలకలూరులో డొంక పోరంబోకును సర్వే చేస్తున్నారు. దీనికి 80 అడుగుల మేరకు హద్దులను నిర్ణయించారు. నేటి నుంచి ముమ్మరంగా భూసేకరణ ప్రారంభం కానుంది. సీఆర్‌డీఏ అధికారులకు నగరపాలక సంస్థ సహాయ సహకారాలు అందించనున్నారు. అడవి తక్కెళ్ళపాడుకు దక్షిణం వైపుగా ఈ రోడ్డును ఇన్నర్ రింగురోడ్డుకు ఫేజ్ 2కు ఎదురుగానే మార్కింగ్‌ను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

ఇన్నర్ రింగురోడ్డు ఫేజ్ 3 పూర్తయితే నగరంలో ట్రాఫిక్ సమస్య దాదాపు పరిష్కారం కానుంది. ఇప్పటికీ పేరేచర్ల, పలకలూరుతో పాటు నరసరావుపేట వైపు వెళ్ళే వాహనాలు గుంటూరు నగరం మీదుగానే వెళ్ళాల్సిన పరిస్థితి ఉంది. దూర ప్రాంతాల నుంచి వెళ్ళే వాహనాలు ఇన్నర్ రింగురోడ్డు ద్వారా వెళ్తే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు మార్గం సుగుమం అవుతుంది. దాదాపు టూటౌన్, గోరంట్ల, అమరావతి రోడ్డు, కాకాని రోడ్డులో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కానుంది.

పవిత్ర సంగమం హారతులకు నూతన శోభ



బోయపాటికి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరిస్తున్న ఈవో

ఆంధ్రజ్యోతి, విజయవాడ : విజయవాడ పవిత్ర సంగమం వద్ద లక్షలాది మంది భక్తులను ఆకట్టుకునే విధంగా పంచహారతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఈ నెల 12వ తేదీకి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా దర్శకుడు బోయపాటి శ్రీను మంగళవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు శంకరంబాబు, ధర్మారావు, సాంబశివరావు, పద్మశేఖర్‌లు స్వాదర స్వాగతం చెప్పారు. అనంతరం ఆయన ఆలయంలో అమ్మవారికి ఆయన పేరిట అర్చకులు ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. అనంతరం పండితులు ఆశీస్సులు అందచేశారు. ఈవో సూర్యకుమారి ఆలయ మర్యాదల అందచేశారు. అమ్మవారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణాపుష్కరాల సందర్భంగా విజయవాడ ఇబ్రహీంపట్నం వద్ద పవిత్రసంగమం వద్ద పవిత్ర కృష్ణాహారతులు, అమ్మవారి హారతులకు ప్రత్యేక సెట్టింగులను ఏర్పాటు చేసి ఈనెల 12వ తేదీనాటికి ఏడాది పూర్తవుతోందని అన్నారు. ఇప్పుడు అక్కడున్న సెట్టింగ్ మార్చి కొత్తగా రీ మోడల్ చేస్తున్నట్లు అలయ అధికారులకు చెప్పారు. దీంతో పాటు జయజానకీ నాయక సినిమా విడుదల సందర్భంగా కూడా దుర్గమ్మ ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు.

కల్తీ చేసేవారిపై కఠినచర్యలు

మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

గొల్లపూడి : రాష్ట్రంలో కల్తీ చేస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం గొల్లపూడిలోని పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయంలో వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సభ్యుల దగ్గర నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నామని తెలిపారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లను పటిష్టపరిచి కల్తీ నిర్వాహకులపై ఉక్కుపాదం మోపనున్నామని తెలిపారు. పెనాల్టీలను సుమారు 5 వేల నుంచి 25 వేల వరకు వుంటే కొంత భయం ఏర్పడుతుందని, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్యాస్‌ను బండలలో తక్కువుగా ఇస్తున్న ఏజెన్సీల దగ్గర కంట్రోల్ చేశామని, ఫిల్లింగ్ స్టేషన్ లో కూడా చేస్తామన్నారు. జనరిక్ మెడిసిన్‌ను తక్కువుగా అమ్మాలనేది ప్రభుత్వ ముఖ్యఉద్దేశ్యం అని, వాటిని గ్రామాల్లో ఎవరైనా ఆర్ఎంపీ, ఇతరులు అమ్మినట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. రానున్న పదిరోజుల్లో హాస్పటల్స్, గోల్డ్‌షాపుల్లో కూడా తనిఖీ చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైయ్ కమిషనర్ రవిబాబు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి

ప్రతిపక్షం పెద్ద డ్రామా కంపెనీ

- రోజా విమర్శలపై ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆగ్రహం
- ఆమెకు ఆల్కహాల్ పరీక్షలు చేయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

విజయవాడ : రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న వైసీపీ పెద్ద డ్రామ కంపెనీలా మారిందని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. భూమా అఖిలప్రియపై వ్యక్తి గత విమర్శలు చేసిన ఎమ్మెల్యే రోజాపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్టేట్ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయనమాట్లాడుతూ వైసీపీ నేతలు నైతికవిలువలు మరిచి మాట్లాడుతున్నారన్నారు. వైసీపీ ఎమ్మెల్యే రోజా ఆడా, మగ తేడా లేకుండా వ్యక్తిగత విమర్మలకు దిగుతున్నారని, ఆమెకు ఆల్కహాల్ పరీక్షలు చేయించి ప్రెస్‌మీట్‌లకు పంపాలని పార్టీ నేతలకు సూచించారు. తల్లి, తండ్రిని పోగొట్టుకుని దుఖంలో ఉన్న భూమా అఖిలప్రియ వస్త్రధారణపై విమర్శలు చేస్తున్న ఆమె తన సినిమాలు, ప్రోగ్రాంలలో ఎలాంటి దుస్తులు వేస్తారో ప్రజలకు తెలియవా అని ప్రశ్నించారు. చెల్లని చెక్కుల కేసులో కోర్టుల చుట్టూ తిరిగే రోజాకు నైతిక విలువలు కలిగిన అఖిలప్రియను విమర్శించేస్థాయి లేదన్నారు. రాష్ట్రంలో పిడుగు ఎప్పుడు ఎక్కడ పడుతుందో తెలుసుకునే టెక్నాలజీని తీసుకొస్తున్న ప్రభుత్వానికి వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అండ్‌కోకు బుద్ధి జ్ఞానం ఎలా తీసుకురావాలో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. విమర్శలు చేస్తున్న వారు తనతో ముఖాముఖి చర్చకు రావాలని సవాల్ విసిరారు.

అర్బన్‌కు నాలుగు పోలీసు వాహనాల కేటాయింపు

గుంటూరు : రాజధాని జిల్లా కేంద్రమైన గుంటూరుకు పోలీసుశాఖ నాలుగు వాహనాలను కేటాయించింది. అర్బన్ పోలీస్ ఉన్నతాధికారుల కోసం స్కార్పియోను, అలాగే హైవే మీద రోడ్డు ప్రమాదాల నియంత్రణకు గాను రెండు రోడ్డు సేఫ్టీ వాహనాలను కేటాయించారు. అలాగే పోలీస్‌స్టేషన్ పరిధిలో వినియోగించుకునేందుకు మరోమొబైల్ వాహనాన్ని కేటాయించారు. ఈ మేరకు మంగళవారం పోలీసు కార్యాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం అర్బన్ ఎస్పీ విజయరావు ఆయా వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఈ వాహనాలు ఉపయోగపడతాయన్నారు. అంతేకాక శాంతిభద్రతల పరిరక్షణకు, ఏదైనా ఘటన జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ఈ వాహనాలు పోలీసుశాఖకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వీటి ద్వారా పోలీసులు మరింతగా మెరుగైన సేవలు అందించేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సాయికృష్ణ, ఏఆర్ డీఎస్పీ మెహర్‌బాబు, ఆర్ఐ దీవెనరావు సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలను ప్రారంభిస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు



విగ్రహాలకు వివిధ భాగాలను తయారు చేస్తున్న మహిళా కళాకారులు

“ వినాయక చవితి ఆబాలగోపాలంలో సంతోషాన్ని నింపే పండుగ. వినాయక నవరాత్రుల సమయంలో ప్రతి వీధి ఓ దేవాలయంగా మారుతుంది. ఆయా ప్రాంతవాసులు తమ తాహతుకు తగినట్లు మండపాలను ఏర్పాటు చేసి రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి బొజ్జ గణపయ్యను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. తమకు ఏ విఘ్నాలు రాకుండా చూడాలని వేడుకుంటారు. ఈ నవరాత్రుల్లో మైకుల హోరు, సంప్రదాయ నృత్య పోటీలు అలరిస్తాయి. అయితే ఈ పండుగ వెనుక శ్రామికుల కఠోర శ్రమ ఉంది. వినాయక విగ్రహాల తయారీయే జీవనంగా సాగిస్తున్న జనుల కథ ఉంది. జీవనాధారం కోసం ఎక్కడో వేల మైళ్ల దూరం నుంచి విజయవాడకు వస్తారు. బొమ్మల తయారీతో బొంగరంలా బతుకుతున్న రాజస్థానీ కార్మికుల గాథ ఇది..... ”

బొమ్మలే బతుకు..
జీవితం అతుకు...

● వినాయకుల విగ్రహాల తయారీలో రాజస్థానీలు

విజయవాడ, సెంట్రల్ : ఏడాదికి ఒకసారి తొమ్మిది రోజులు జరిపే ఉత్సవాలకు వేలాది వినాయక విగ్రహాలు అవసరం. రకరకాల రూపాల్లో, అవతారాల్లో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. అందుకనుగుణంగా రాజస్థానీ కళాకారులు తమ కళను, నైపుణ్యాన్ని జోడించి, నెలల తరబడి శ్రమించి అందమైన బొమ్మలను రూపొందిస్తారు. ఈ వినాయకుడి విగ్రహాలను ఎంత అందంగా తీర్చిదిద్దితేనే అంత డిమాండ్. కార్మికుల కష్టానికి తగిన ఫలితం కూడా అప్పుడే ఉంటుంది. ఆ ప్రతిఫలమే వారి కడుపు నింపుతుంది. ఈ విగ్రహాల తయారీకి రాజస్థానీయులు తమ కుటుంబంతో వలస వస్తారు. రోడ్ల వెంట టెంట్లు వేసుకుని దుర్భర జీవనం గడుపుతూ, వినాయక ఉత్సవాలకు ముందస్తుగా విగ్రహాలను ముస్తాబు చేస్తున్నారు.



వినాయక చవితికి సిదమవుతున్న విగ్రహాలు

20 ఏళ్ల క్రితం గణపతి ఉత్సవాలను ముఖ్య కూడళ్లలో జరుపుకునేవారు. ముంబయి, హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రతి గల్లీలో గణపతి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ. ఇది విజయవాడతో పాటు ఏపీలోని ప్రధాన నగరాలకూ విస్తరించింది. పట్నం, పల్లె అన్న తేడా లేకుండా భారీ స్థాయిలో ఉత్సవాలు నిర్వహించుకుంటున్నారు. ఈ పండుగకు వేలాది వినాయక విగ్రహాలు అవసరమైనందున రాజస్థానీలు ఇక్కడకి వలస వచ్చి స్థావరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. వినాయకుడి బొమ్మల డైలు (అచ్చులు) అక్కడ నుంచి తీసుకువచ్చి ఇక్కడ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు తయారు చేయడం మొదలు పెట్టారు.

విజయవాడ కృష్ణలంక రాణిగారితోట పార్కులో ఏర్పాటు చేసుకున్న ఒక స్థావరంలో 300 వరకు చిన్నా, పెద్ద విగ్రహాలు తయారు చేస్తున్నారు. వీటిని చవితికి విక్రయిస్తారు. ఆ తర్వాత వచ్చే దేవీ నవరాత్రుల కోసం కనకదుర్గ విగ్రహాలను తయారు చేస్తారు. ఆ తదుపరి రెండు నెలల పాటు రాధాకృష్ణుల బొమ్మలు తయారు చేసి, స్టాళ్లతో పాటు గ్రామాల్లో పర్యటించి అమ్ముతారు. తమ పిల్లలను సమీపంలోని పాఠశాలలకు పంపి సెలవుల్లో 15 రోజుల పాటు సొంత రాష్ట్రానికి వెళ్లి వస్తుంటారు. ఏడాదంతా ఈ బొమ్మల తయారీలో చాలీచాలని ఆదాయంతో బతుకుబండిని వెళ్లతీస్తున్నారు. ఈ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు తెలియవు. రాష్ట్రంలో బతుకుతున్నా వీరికి ఎటువంటి చిరునామాలు ఉండవు. గుర్తింపు కార్డులుండవు. కార్డుల కోసం, ఆధార్ కార్డుల కోసం ఈ కార్మికులు దరఖాస్తు చేసినా నివాసానికి సంబంధించిన ఆధారాలు లేకపోవడంతో అవి అధికారుల తిరస్కరణకు గురవుతున్నాయి.

రాజస్థాన్ నుంచి సామగ్రి...

బొమ్మల తయారీకి అవసరమైన అచ్చులు, కొబ్బరి పీచు, సామగ్రి రాజస్థాన్ నుంచే కార్మికులు తెచ్చుకుంటారు. అక్కడే తక్కువ ధరకు లభిస్తుండటంతో ట్రాన్స్‌పోర్టు ద్వారా ఇక్కడికి తెస్తారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. పల్లెల్లో కూడా విగ్రహాల తయారీ స్థావరాలు విస్తరించారు.

ముందు ఆర్డరు ఇస్తే ఎన్ని అడుగుల ఎత్తైన విగ్రహాలైనా తయారు చేస్తారు. ఖాళీ జాగాలను అద్దెకు తీసుకుని గుడారాలు ఏర్పాటు చేసుకుని చవితికి మూడు నెలల ముందు నుంచి బొమ్మల తయారీని మొదలు పెడతారు. బొమ్మలు పోతపోయడం మొదలు పెట్టి, వాటికి చేతులు అతకడం, నగిషీలు దిద్దడం వంటి పనులతో ఆగస్టు మాసంలో వచ్చే వినాయక చవితి వరకు విగ్రహాలను సిద్ధం చేస్తారు.

నష్టాలు వస్తున్నాయి



20 ఏళ్ళ క్రితమే విజయవాడ వచ్చాను. చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా. పది సంవత్సరాలుగా బొమ్మల తయారీ వృత్తిలో స్థిరపడ్డాను. కళాకారుల్ని, కార్మికుల్ని రాజస్థాన్ నుంచి తీసుకువచ్చి తయారీని కొనసాగిస్తున్నా. మేము ఏడాదంతా కష్టపడి విగ్రహాలు తయారు చేసినా అన్నీ అమ్ముడుపోవడం లేదు. దీంతో నష్టాలు వస్తున్నాయి. ఏడాదికేడాదికీ విగ్రహాల తయారీ సామగ్రి ధర పెరుగుతోంది. అందుకు అనుగుణంగా బొమ్మల ధర పెరగడం లేదు. అయినా జీవనోపాధి కోసం ఇదే వృత్తిని నమ్ముకుని బతుకుతున్నాం. ఓ ఏడాది నష్టం వచ్చినా మరో ఏడాదిలో తిరిగి లాభాలు తెచ్చుకోవాలనే తాపత్రయంతో ఈ వృత్తిని వీడలేకపోతున్నాం.

- పూనం సింగ్, మేస్త్రీ-రాజస్థానీ

గుర్తింపు కార్డులు కావాలి



మేము పదేళ్లుగా ఇదే వృత్తిలో ఇక్కడే బతుకుతున్నాం. రెక్కల కష్టం మీదనే బతుకు లాగిస్తున్నాం. నాలుగు నెలల పాటు వినాయక బొమ్మలు తయారీ పని ఉంటుంది. మిగిలిన కాలం పనులు ఉండటం కష్టం. చిన్న చిన్న బొమ్మలు తయారు చేసుకుని ఇళ్ళవెంట తిరిగి విక్రయాలు చేస్తూ ఉంటాం. ప్రభుత్వం నుంచి ఎటువంటి పథకాలు అందడం లేదు. మమ్మల్ని ఇక్కడి పౌరులుగా గుర్తించాలి. మాకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. ప్రభుత్వ రాయితీలు అందించాలి.

- నరేష్ చౌహాన్

అక్షరాలంకరణ

● అంకెలు.. పదాలు... పద్యాలు.. ఏవైనా ఇంటి అలంకరణలో భాగమే
● ఇంటీరియర్ డెకరేషన్‌లో మారుతున్న పోకడలు ● చిన్నారుల కళ్లకు, మెదడుకు పనిచెప్పేలా డిజైన్లు



ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : గోడల మీద చూడచక్కని ఫొటోలు, చిత్రలేఖనాలు, లేదంటే రకరకాల బొమ్మల్ని అలంకరించడం ద్వారా ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవడం అందరికీ తెల్సిందే. అయితే ఎప్పుడూ ఒకేలా ఉంటే బోరే కదా. అందుకే ఇంట్లో ఓ గదినో, హాలునో అంకెలతో గానీ అక్షరాలతో గానీ అలంకరిస్తే వినూత్నంగా ఉంటుందంటున్నారు ఆధునిక డిజైనర్లు. కొత్తదనం కోసం మాత్రమే కాదు. అంకెలు, లెక్కల ప్రాశస్త్యాన్ని, అక్షరాలు వర్ణమాలలోని అనుపానుల్ని పదాల భావసౌందర్యాన్ని గుర్తు చేస్తూ మన ఆలోచనలకు, అభిరుచికి అద్దం పడుతుంటాయి. అంకెలు... అక్షరాలు.... పదాలు.... పద్యాలు.... సూక్తులు.... ఏవైనా ఎక్కడైనా అలంకారమే అంటున్నారు ఆధునిక గృహాలంకరణ నిపుణులు. కొందరు తమ ఇళ్ల ఇంటీరియర్ డెకరేషన్‌లో అక్షరాలకు పెద్దపీట వేస్తూ ఇంటి అందాన్ని ఇనుమడింప చేసుకుంటున్నారు.

ప్రభావితం చేసే సూక్తులు, వ్యాఖ్యానాలు

పదాలు, పదబంధాలు మన జీవితాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయనడంలో సందేహం లేదు. అందులోనూ ప్రముఖులు చెప్పిన మంచి మాటలు, అద్భుతమైన వ్యాఖ్యానాలు,... హాల్, బెడ్‌రూమ్, డ్రాయింగ్‌రూమ్, రీడింగ్‌రూమ్ గోడల మీద అందంగా చెక్కినట్లుగా రాయడం వల్ల అవి కళ్లకి ప్రతిక్షణం కనిపిస్తూ మనల్ని ఉత్తేజితం చేస్తుంటాయి. ఇంటికి వచ్చిన వాళ్ల కళ్లకీ, మెదడుకీ కూడా పనిచెబుతాయి. పైగా ఇవన్నీ కూడా మనలోని సృజనాత్మకతను ప్రతిబింబిస్తుంటాయి.

వినూత్నంగా పిల్లల బెడ్‌రూమ్

పిల్లల బెడ్‌రూమ్‌లో అక్షరాలతో డెకరేషన్ ట్రెండ్ మొదలై చాలా కాలమైనా ఇటీవల ఎన్నో నూతన డిజైన్లు చొప్పించి ఆకర్షణీయంగా మలుస్తున్నారు. ప్రత్యేకంగా చెప్పేదేముంది. రంగురంగుల అక్షరాలతో అలంకరిస్తే వాళ్ల ఆనందానికి అంతే ఉండదు. మామూలుగా అక్షరాలనీ, అంకెలనీ, పుస్తకాల్లో చూపించో లేదా పలక మీద రాయమంటే ఓ పట్టాన మాట వినరు. అదే అక్షరాన్ని గోడల మీద అందంగా వర్ణరంజితంగా రాయడం వల్ల వాటిని ఏదో ఓ క్షణంలో చూస్తూ చదువుతారు. అంతేకాదు ఒకటికి పదిసార్లు అలా చూడటం వల్ల అవి ఆ చిన్న బుర్రల్లో పీఠమేసుకుని కూర్చుంటాయి. ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

ఫర్నిచర్‌లోనూ అక్షరాల ఆకర్షణ

అక్షరాలు గోడల మీద రాతలకే పరిమితం కాలేదు. ఫర్నిచర్ రూపంలోనూ వస్తున్నాయి. ఎక్కువగా బుక్‌ర్యాక్‌లు, బల్లలు, కుర్చీలను ఈ అక్షర క్రమం వచ్చేలా రూపొందిస్తున్నారు. పిల్లల కోసం వచ్చే బంక్ బెడ్‌లను ఈ అక్షర మాల వచ్చేలా తయారు చేస్తున్నారు. అక్షరాలు, పదాలు, పదబంధాలు ఉన్న కుషన్ కవర్లతో సోఫాల్ని దివాన్‌లను అలంకరిస్తే మన ఫర్నిచరు ఇల్లు వినూత్నంగా కనిపిస్తాయి. బాల్కనీలు, వాకిట్లో అమర్చే కుండీలను సైతం అందంగా కుదురుకున్న అక్షరాలతో అమర్చుకోవచ్చు. బెడ్ ల్యాంప్‌లు, ఫ్లవర్‌వేజ్‌లు, గోడగడియారాలు.... ఇలా ఇంటిని అలంకరించే సమస్త వస్తువులను అంకెలతోనూ అక్షరాలతోనూ ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటే ఇల్లు మరింత వినూత్నంగా కనిపిస్తుంది. సృజన ప్రియులయితే లేసులతోనూ దారాలతోనూ అల్లిన అక్షరమాలల్ని కూడా గోడలకు అలంకరించి తమ కళాపిపాస చాటుకోవచ్చు.

కావాల్సిందల్లా ఓపిక, సృజన

ఆంగ్ల అక్షరాలు, ఆంగ్ల పదాలే కాదు. మన తెలుగు వర్ణమాల సైతం ఇంటికి కొత్త అందాలు సంతరింపజేస్తుందనడంలో సందేహం లేదు. ఎంతైనా తల్లి భాష తరవాతే కదా ఏదైనా కావాల్సిందల్లా కాస్త ఓపిక. మరికాస్త సృజన. ఈ రెండూ ఉంటే మనదైన అభిరుచితో ఇంటిని అలంకరించుకోవచ్చు. ఇంటికి వచ్చిన అతిథుల్లోనూ కొత్త ఆలోచనలు రేకెత్తించేలా చేయవచ్చు. అన్నింటికీ మించి అక్షరాల అలంకరణ అనేది చిన్నా పెద్దా అందరినీ అలరిస్తుదనడంలో అతిశయోక్తి లేదు.


ఇ అంటే ఇల్లు... అ అంటే అక్షరం అనుకుంటూ మీ పొదరింటిని అక్షరాలు, అంకెలతో అలంకరించడం వెంటనే ప్రారంభించండి మరి!















జనం పాట జాలాది

● నివాళి

● అసమానతలపై కలం ఝుళిపించిన కవి ● నేడు జయంతి




విజయవాడ కల్చరల్ : జాలాది అంటే జానపదం... జానపదం అంటే జాలాది... 'ఏతమేసి తోడినా ఏరు ఎండదు... పొగిలి పొగిలి ఏడ్చినా పొంత నిండదు'... 'బండెల్లిపోతోంది సెల్లెలా... బతుకు బండెల్లిపోతోందె సెల్లెలా'... ఇలా ఎన్నో... ఎన్నెన్నో జానపదాలు ఆయన కలం నుంచి జాలువారాయి... జానపదమే కాదు పుణ్యభూమి నాదేశం నమో నమామీ... ధన్యభూమి నాదేశం సదా స్మరామి... అంటూ దేశభక్తిని తన సాహిత్యంలో చొప్పించిన గొప్ప రచయిత జాలాది. జాతిని జాగృతం చేసే పాటలెన్నో రాశారు. ఆయన తన పాటతో నవ్వించారు, కవ్వించారు.. కన్నీరు పెట్టించారు. సమాజంలో ఉన్న అసమానతలపై పోరాడారు. బుధవారం ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం....

విద్య - ఉద్యోగం....

కృష్ణాజిల్లా గుడివాడ ప్రాథమిక పాఠశాలలో జాలాది అక్షరాభ్యాసం చేశారు. ఇక్కడ ఆయనకు కులం అడ్డుగోడైంది. పాఠశాలలోకి రానివ్వకుండా బయట కూర్చొని ఇసుకలో అక్షరాలు దిద్దమనే వారు. ఇలా ఇబ్బందులతోనే ఎస్ఎస్ఎల్‌సి పూర్తి చేశారు. అప్పటికే ఆయన చిన్న చిన్న కవితలు రాయడం మొదలుపెట్టారు. ఉపాధ్యాయులు పండగలు, విశిష్టమైన రోజుల్లో మంచి పాట రాయరా రాజా అని అడిగేవారట. విజయనగరం జిల్లా పార్వతీపురం మండలం రాయివలసలో చిత్రలేఖన ఉపాధ్యాయునిగా ఆయన ఉగ్యోగ ప్రస్తానం మొదలైంది. ఉద్యోగం చేస్తూనే వయోజన విద్య, నాటకాలు, నాటికలు రచనలు నిర్వహణ చేసేవారు. 1968లో ఉద్యోగానికి రాజీనామా చేశారు.

జన హృదయాల్లో నిలిచిన పాటలు....

సినీ రంగంలో ప్రవేశించిన ఆయన మరపురాని పాటలను అందించారు. ఆయన పాట జనజీవనంలో నుంచి పుడుతుంది. ఆ పాటలో జానపదాలు, మాండలికాలు కనిపిస్తాయి. సామాన్యుడి మనసుకి హత్తుకుంటాయి. ప్రాణం ఖరీదు సినిమాలో 'ఏతమేసి తోడినా ఏరు ఎండదు.. పొగిలి పొగిలి ఏడ్చినా పొంతనిండదు' అంటూ జీవిత సత్యాలను ఆలపిస్తారు. 'పలుపుతాడు మెడకేస్తే పాడి ఆవురా... పసుపు తాడు ముడులేస్తే ఆడదాయెరా... బొడ్డు పేగు తెగిపడ్డ రోజు తెలుసుకో... గొడ్డుకాదు ఆడదనే గుణం తెలుసుకో...' అంటూ కళ్లు తెరిపిస్తారు. 'కూతనేర్చి నోల్ల కులం కోకిలంటారా... ఆకలేసి అరిసినోల్లు కాకులంటారా....' అని ఈ సమాజాన్ని సూటిగా ప్రశ్నిస్తారు. ఈ పాటలు ఈ నాటికీ జనం హృదయాల్లో నిలిచిపోయాయి. జాలాది సుమారు 280 సినిమాలకు 1200 పాటలు రాశారు. కవితలు, నాటికలు, బుర్రకథలు రాశారు. అమరజీవి, తండ్రి సమాధి, కారుమేఘాలు, గాజుపలకలు, విశ్వమోహిని, వంటి రచనలు చేశారు. ఎన్టీఆర్, మోహన్‌బాబు సినిమాలకు ఎక్కువ పని చేశారు. చాలా పాటలకు నంది అవార్డులు కూడా అందుకున్నారు. ఉత్తమ పాటల రచయితగా ప్రశంసలు పొందారు.



నాన్న పేరిట జాతీయ పురస్కారాలు అందిస్తున్నాం

నేను కవిని కాను. రచయితని మాత్రమేనని చాలా వేదికల్లో నాన్న స్పష్టం చేశారు. వాస్తవాలకు దూరంగా ఊహాజనితంగా కవి రచనలు ఉంటాయి. రచయిత రాసినవి వాస్తవాలకు జీవితాలకు దగ్గరగా ఉంటాయన్నది నాన్న వాదన. ఇందుకు నాన్న పాటలే ఉదాహరణగా నిలుస్తాయి. ప్రస్తుతం జాలాది చారిటబుల్ ట్రస్ట్ పేరుతో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నాము. కళాకారులను గౌరవిస్తూ ప్రతి యేటా నాన్న పేరిట అవార్డులు అందిస్తున్నాం. ఈ ఏడాది ప్రముఖ ప్రజాకవి, గాయకుడు గోరటి వెంకన్న, తెలుగు సినిమా కథ, పాటల రచయిత సుద్దాల అశోక్‌తేజలకు జాలాది రాజారావు జాతీయ పురస్కారాలు అందిస్తున్నాం. బుధవారం వైజాగ్‌లోని ఉడా చిల్డ్రన్ బీచ్‌లో ఈ వేడుక నిర్వహిస్తున్నాము.

- జాలాది విజయ

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనక దుర్గమ్మను మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఎ.సూర్యకుమారి, దేవస్థానం కమిటీ సభ్యులు వి.శంకర్‌బాబు, జి.పద్మశేఖర్, బి.ధర్మరావు, ఇ.సాంబశివరావు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉద్యోగులు వారిని అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు వారికి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. ఈవో అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం, లడ్డూప్రసాదం బహూకరించారు. దుర్గమ్మను దర్శించుకున్న వారిలో టీడీపీ అర్బన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, సినీ దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత రవీంద్రరెడ్డి తదితరులు వున్నారు.

దుర్గమ్మ దర్శనానికి వచ్చినదివ్యదర్శన యాత్రికులు

రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ ప్రవేశపెట్టిన దివ్య దర్శనం పథకం ద్వారా పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి గ్రామానికి చెందిన యాత్రికులు మంగళవారం అమ్మవారి దర్శనానికి వచ్చారు.

ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో వారికి దర్శనం చేయించారు. అనంతరం మల్లికార్జున మహామండపంలో వేదపండితులు అమ్మవారి ఆశీస్సులందజేశారు. ఆలయ ఉద్యోగులు వారికి అమ్మవారి కుంకుమ ప్రసాదం, శక్తికంకణం, చిన్న లడ్డూ ప్రసాదం బహుకరించారు.



బుద్దా వెంకన్న పుట్టిన రోజు సందర్భంగా కేకు తినిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చిత్రంలో బుద్దా వెంకన్న కుమారుడు వరుణ్, కోడలు గిరీష తదితరులు



పాతబస్తీలో మేయర్ శ్రీధర్

ఘనంగా ఎమ్మెల్సీ బుద్దా పుట్టిన రోజు

వన్‌టౌన్ : టీడీపీ అర్బన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పుట్టిన రోజు వేడుకలు మంగళవారం పాతబస్తీ మల్లికార్జునపేటలోని ఆయన కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల సమక్షంలో బుద్దా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మేయర్ కోనేరు శ్రీధర్, టీడీపీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు, పార్టీ నేత, డీ చానల్ ఎండీ కడియాల బుచ్చిబాబు, వస్త్రలత కమిటీ అధ్యక్షుడు సిహెచ్.రఘురామ్, కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, నాయకులు వెంకన్నను సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

కేశినేని భవన్‌లో...

కేశినేనిభవన్‌లో పార్టీ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్లు, పార్టీ నేతల సమక్షంలో వెంకన్న కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ డి.వి.రమణారావు, ఫ్లోర్‌లీడర్ గుండారపు హరిబాబు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



కేశినేనిభవన్‌లో గజమాలతో సత్కరిస్తున్న కార్పొరేటర్లు



పాతబస్తీలో ఎమ్మెల్సీ వెంకన్నను సత్కరించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కార్పొరేటర్ రామయ్య, పార్టీ నేతలు

మరో రగడ

● నేడు కౌన్సిల్ సమావేశం ● టీచర్ల బదిలీలపై ఏకపక్ష నిర్ణయం ● షాపు లీజులపై... ● పీపీపీ పద్ధతిపై సుదీర్ఘ చర్చ

ఆంధ్రజ్యోతి, విజయవాడ : నేడు జరగనున్న కౌన్సిల్ సమావేశం రసవత్తరంగా సాగనుంది. వాడివేడి చర్చకు వేదిక కానుంది. అజెండాలో పొందుపర్చిన పలు ప్రధాన అంశాలకు సంబంధించి తీసుకుంటున్న నిర్ణయాలపై అధికార పక్ష నేతల్లో కొందరి నుంచి భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) కార్యాలయంలో మంగళవారం జరిగిన కౌన్సిల్ సన్నద్ధతా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఆసక్తికర సంభాషణలకు తెరతీశాయి. ఉపాధ్యాయుల బదిలీలు, మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సుల అంశం, పీపీపీ పద్ధతిన మునిసిపల్ ఆస్తుల పునఃనిర్మాణం వంటి వ్యవహారాలు సమావేశంలో హాట్‌టాపిక్‌గా మారనున్నాయి.

గత సమావేశాల్లో విమర్శలకు కేంద్ర బిందువుగా మారిన ఉపాధ్యాయుల బదిలీల అంశాన్ని తిరిగి అజెండాలో పొందుపరిచారు. ఈ అంశంపై రహస్య నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొద్దికాలంగా ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్న పలువురు నేతలు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. 'ఇష్టం వచ్చినట్లు చేసుకోవడమేనా? సంప్రదింపులతో పనిలేదా' అని ప్రశ్నించినట్లు సమాచారం. జూలై 20న జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో మునిసిపల్ ఆస్తుల పునఃనిర్మాణాలకు పీపీపీ పద్ధతి ఆశ్రయించాలన్న అధికారుల ఏకపక్ష నిర్ణయాన్ని మేయర్ కోనేరు శ్రీధర్ అధ్యక్షతన ప్రజాప్రతినిధులు తీవ్రంగా ప్రతిఘటించిన విషయం తెలిసిందే. అయితే కార్పొరేషన్‌కు చెందిన ఓ ఉన్నత ప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో ఆ అంశానికి ఆమోదం రాబోతున్నట్లు తెలుస్తోంది. దీనిపై కౌన్సిల్ సన్నద్ధతా సమావేశంలో వాడివేడి చర్చ జరిగినట్లు సమాచారం. పైగా ఆ అంశాన్ని సమర్థిస్తున్న నేత అది ముఖ్యమంత్రి నిర్ణయమని, వ్యతిరేకిస్తే పార్టీకి నష్టం జరుగుతుందని చెప్పుకొస్తున్నారు.

ఖల్‌నాయక్ అనుచరులపై బైండోవర్ కేసులు

అజిత్‌సింగ్‌నగర్ : నగర బహిష్కరణలో ఉన్న రౌడీషీటర్ కట్టా వేణుగోపాల్ అలియాస్ ఖల్‌నాయక్ అనుచరులపై మంగళవారం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. గతనెల 27న న్యూరాజరాజేశ్వరిపేటలో పట్టపగలు గంధసిరి వెంకటేశ్వర్లును ఖల్‌నాయక్, అతని కుమారులు, మరి కొందరు దారుణంగా హత్య చేసిన విషయం విదితమే. ఈ ఘటనతో రౌడీలపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు గతంలో ఖల్‌నాయక్‌తో కలసి పలు నేరాలకు పాల్పడిన రౌడీషీటర్లు జమ్ముల సాంబశివరావు, కొండాబత్తుల జాన్, మరో అనుచరుడు మున్నా, ఖల్‌నాయక్ తమ్ముడు చిన్న వేణుగోపాల్‌లను మంగళవారం అదుపులోకి తీసుకున్న పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి, అర్బన్ తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు.

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!







బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటిసారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె దిడ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హ' అంటే ఐదు అని అర్థం. హాహాహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.



బుడమేరు కాల్వలో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలు తొలగించాలని అధికారులను ఆదేశిస్తున్న నగర కమిషనర్ నివాస్



ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రంలోని డాక్టరును వివరాలు అడిగి తెలుసుకుంటున్న మేయర్ శ్రీధర్

కదిలిన యంత్రాంగం

● అధికారుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం ● జక్కంపూడికి పరుగులు తీసిన వైద్యశాఖ ● రంగంలోకి 25 వైద్య బృందాలు ● కాలనీలో పర్యటించిన మేయర్, కమిషనర్ ● సీఎం ఆరోగ్య కేంద్రం, వైద్యులపై ఫిర్యాదులు ● 200 మంది కాదంటూ నచ్చజెప్పే ప్రయత్నం ● మొదటి రోజు రెండు మలేరియా కేసుల నిర్ధారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆంధ్రజ్యోతి, విజయవాడ/చిట్టినగర్ : మలేరియా మహమ్మారిపై అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ 'ఆంధ్రజ్యోతి' సంధించిన ప్రశ్నా స్త్రాలకు జిల్లా యంత్రాంగం పరుగులు పెట్టింది. జక్కంపూడి కాలనీలో తిష్ట వేసిన మలేరియాపై తక్షణ చర్యలకు ఉపక్రమించింది. 'మహమ్మారి నీడలో' అన్న శీర్షికన జక్కంపూడిలోని వాస్తవ పరిస్థితులను 'ఆంధ్రజ్యోతి' యథాతథంగా మంగళవారం ప్రచురించిన కథనానికి కలెక్టర్ బి.లక్ష్మీకాంతం స్పందించారు. నగర పాలక సంస్థ, జిల్లా వైద్యశాఖాధికారులతో ప్రత్యేక సమావేశం పెట్టారు. ఇటీవలే ఆయన జిల్లా వైద్యాధికారులతో సమావేశాలు ఏర్పాటుచేసి, మలేరియా నిర్మూలనపై ఆదేశాలు ఇచ్చినా, 'ఆంధ్రజ్యోతి' కథనంతో అధికారుల తీరుపై మరింత మండి పడ్డారు. 25 వైద్య బృందాలతో ఇంటింటి సర్వే నిర్వహించి మలేరియా వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించాలని ఆదేశించారు.

కలెక్టర్ సమావేశంలో మలేరియా కేసులు తక్కువ సంఖ్యలో నమోదయ్యాయని, 200 కాదని అధికారులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. జక్కంపూడిలో గత వారం నుంచి మలేరియా అనుమానిత కేసులుగా అధికారులు నమోదు చేసిన కేసులు దేనికి సంబంధించినవి అనే దానిపై స్పష్టత ఇవ్వలేకపోవడం గమనార్హం. మేయర్ కోనేరు శ్రీధర్, కమిషనర్ జె.నివాస్ జక్కంపూడిలో పర్యటించిన సందర్భంగా సీఎం ఆరోగ్య కేంద్రంపై, వైద్యుల, పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై స్థానికులు వరుస ఫిర్యాదులు చేశారు. స్పందించిన కమిషనర్, డీఎంహెచ్‌వో పి.వి.ఎస్.ఎన్.శాస్త్రి వైద్యులు, పారిశుధ్య సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు సరిగాలేని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.



బ్లాక్ అయిన యూజీడీని పరిశీలిస్తున్న జిల్లా ఆరోగ్య విభాగ అధ్యక్షుడు డాక్టర్ విజయ భాస్కర్, జిల్లా మలేరియా అధికారి ఆదినారాయణ

వాటర్ ట్యాంకులు శుభ్రపర్చి ఏళ్లు గడుస్తోంది

● జిల్లా ఆరోగ్య విభాగ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పి.వి.ఎస్.విజయ భాస్కర్

పటమట : జక్కంపూడిలో వాటర్ ట్యాంకులు శుభ్రపర్చి ఏళ్లు గడుస్తున్నాయని జిల్లా ఆరోగ్య విభాగ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పి.వి.ఎస్.విజయ భాస్కర్ పేర్కొన్నారు. 'మహమ్మారి నీడలో... జక్కంపూడి' శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించారు. డీఎంహెచ్‌వో శాస్త్రి, జిల్లా మలేరియా అధికారి ఆదినారాయణ, తహసీల్దారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. యూజీడీ (భూగర్భ డ్రైయినేజీ) బ్లాక్ అయి నిరుపయోగంగా ఉండడాన్ని గుర్తించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మలేరియా పరీక్షలను నిర్వహించగా ఆరు అనుమానిత కేసులు మాత్రమే వచ్చాయని వారికి నివారణ మందులు అందించారన్నారు. ఇప్పటి వరకు మలేరియా బాధితులు ఒక్కరు కూడా లేరని వైద్యులు చెప్పారన్నారు. సీజనల్ జ్వరాలు వచ్చిన వారి సంఖ్య మాత్రం అధికంగా ఉందన్నారు.

మస్తర్లకు, విధులకూ లింకేది?

కాలనీలో పనిచేసే శానిటరీ సిబ్బంది రోజూ విధులకు హాజరయ్యే ముందు వన్‌టౌన్‌లోని సర్కిల్-1 కార్యాలయంలో మస్తర్లు వేసి కాలనీకి వెళ్తుంటారు. ఆ కారణంగా అధిక శాతం మంది విధులకు సరిగా హాజరుకావడంలేదని, వచ్చినా సకాలంలో విధులు నిర్వహించడంలేదని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. కాలనీకి పంపే సిబ్బందికి సంబంధించి జక్కంపూడిలోనే రోజూ మస్తర్లు తీసుకునే విధానంపై ఒక పర్యవేక్షణాధికారిని నియమిస్తే సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంటుంది.

నగర కమిషనర్, మేయర్ పర్యటన

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన మేయర్, నగర కమిషనర్ మంగళవారం ఉదయం జక్కంపూడిలో పర్యటించారు. చెత్త, వ్యర్థాలు పేరుకుపోయిన ప్రాంతాల్లో పర్యటించారు. పల్లపు ప్రాంతాల్లో మురుగు, చెత్త పేరుకుపోయిన స్థలాలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్‌ను కలిసిన పలువురు స్థానికులు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, ఏఎన్ఎం నర్సుల పనితీరుపై ఫిర్యాదులు చేశారు. వ్యాధిగ్రస్తులను ఎగతాళి చేస్తున్న తీరును ఈ సందర్భంగా వివరించారు. వెంటనే ఆరోగ్య కేంద్రానికి చేరుకున్న అధికారులు వైద్యులను ప్రశ్నించి, ఆరోపణలు వచ్చిన వైద్యుడు, ఏఎన్ఎం నర్సుపై హెచ్చరికలు చేశారు. పైస్థాయిలో ఫిర్యాదులను అందజేసి చర్యలకు ఉపక్రమిస్తామని ఆదేశించారు.

అధికారులది తప్పే

పి.వి.ఎస్.ఎన్.శాస్త్రి, జిల్లా మెడికల్ ఆఫీసరు



రికార్డుల విషయంలో మలేరియా అధికారులు వ్యవహరించింది తప్పే. వారు పారదర్శకంగా ఉండాల్సింది. కాలనీలో అధిక శాతం జ్వరాలైతే ఉన్నాయి. కానీ అవన్నీ మలేరియాగా నిర్ధారించలేం. సర్వే నిర్వహించగా, మలేరియాగా గుర్తించిన వారికి 14 రోజులపాటు చికిత్స అందిస్తాం. ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రంలో ఓ వైద్యుడు, ఏఎన్ఎం నర్సు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలిసింది.

ఆ నివేదిక ఏది?

200 కేసులు నమోదు కాలేదని చెబుతున్న మలేరియా అధికారులు సోమవారం మధ్యాహ్నం నమోదు చేసిన ఓపీ(అవుట్ పేషెంట్) రికార్డులను గంట వ్యవధిలో ఎక్కడికి పంపించారన్నది తెలపడంలేదు. ఉదయం ఓ అధికారి నమోదు చేసిన రికార్డు మధ్యాహ్నం మరో అధికారి వచ్చే లోపు కనిపించడంలేదని చెప్పడం గమనార్హం. సమావేశంలో భాగంగా సోమవారం రికార్డుల్లో నమోదు చేసిన 56 మంది ఓపీ కేసుల్లో మలేరియా అనుమానిత కేసులుగా 22 మందిని మాత్రమే చూపించినట్లు తెలుస్తోంది. స్థానిక బ్లాకుల్లోని జనాలు కూడా వారం నుంచి చలి జ్వరం, వాంతులతో బాధపడుతున్నా, ఏ అధికారీ పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు.

హెడ్‌లే ఉన్నాయి మూతల్లేవు

కాలనీలోని 250 బ్లాకుల్లో ఒక్కో బ్లాకుపై నాలుగా ఓవర్ వాటర్ హెడ్ ట్యాంకులున్నాయి. కానీ దేనిపైనామూతల్లేవు. సమస్య ఈస్థాయిలో తీవ్రతరం అయితే గానీ మలేరియా అధికారులకు ఆ విషయం గుర్తుకు రాలేదు. రోజూ మూతల్లేని ట్యాంకు ల్లో సంతానోత్పత్తి చేస్తున్న దోమలను గుర్తించిన వైద్యశాఖాధికారులు తక్షణం ట్యాంకులకు మూతలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

టీం వర్క్

కలెక్టర్ ఆదేశాల మేరకు 25 బృందాలను అధికారులు రంగంలోకి దించారు. జిల్లా యంత్రాంగం మొత్తం జక్కంపూడివైపే దృష్టి పెట్టింది. జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసరు మొదలుకుని మలేరియా అధికారులు, సబ్ యూనిట్ అధికారులు, హెల్త్ అసిస్టెంట్లు, వీఎంసీ చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ అధికారి, మలేరియా అధికారులు, అసిస్టెంట్ మెడికల్ అధికారులు యావత్ వైద్యశాఖ ప్రత్యేక సర్వేలు నిర్వహించే కార్యక్రమంలో నిమగ్నమయింది. వీరుగాక బ్లాకుల్లో నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో లార్వా బ్రీడింగ్‌ను న్యూట్రలైజ్ చేయడం కోసం 14 మంది పీడీపీ వర్కర్లను, పది మంది వర్కర్లను దోమల నివారణ మందు స్ప్రే చేయించేందుకు కేటాయించారు. ప్రస్తుతం పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది కాక అదనంగా మరో ముప్పై మందితో రోడ్ల శుభ్రత, చెత్త సేకరణ కార్యక్రమాలు చేపట్టారు.

బ్లీచింగ్ కూడా చల్లించడం లేదు

మలేరియా అధికారుల తీరు ఇలా ఉంటే కాలనీలోని స్థానికుల అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి. రెండు రోజుల క్రితమే ఎవరో అధికారులు వస్తున్నారని తెలిసి ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తను తొలగించి, బ్లీచింగ్ చల్లడం ప్రారంభించారని, అది కూడా కాలనీ ప్రారంభంలోని బ్లాకుల వద్దే తప్ప లోపల ఉన్న 36, 25, 38, 39నుంచి మొదలుకుని 49 బ్లాకుల వరకు బ్లీచింగ్ చల్లలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల మధ్య మురుగు పేరుకుపోయి, దుర్వాసన వస్తు న్నా, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గానీ, పారిశుధ్యసిబ్బంది స్పందించడంలేదని వాపోతున్నారు. మంచినీటికు బదులు ఉప్పునీరు, బురదనీళ్లు వస్తున్నా, పట్టించుకోక పోవడం వెనుక గల కారణాలేమిటో అర్థంకావడంలేదని అంటున్నారు.



మురికి ప్రాంతాలు సరి చేయడానికి తెచ్చిన ఎక్స్‌కవేటర్లను అధికారులు వెళ్లిపోయిన వెంటనే ఇలా పక్కన పెట్టేశారు



జక్కంపూడి కాలనీ 132వ బ్లాక్ వద్ద బ్లీచింగ్ చల్లించకుండా వదిలేసిన వైనం

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 30-00, వంకాయ (గులాబీ) 22-00, వంకాయ(గుండ్రం) 20-00, బెండకాయలు 10-00, పచ్చిమిర్చి-సన్నం 26-00, కాకరకాయలు 14-00, బీర నాటు 10-00, క్యాబేజీ 13-00, క్యారెట్ 48-00, దొండకాయలు 14-00, బంగాళాదుంపలు 12-00, ఉల్లిపాయలు 25-00, గోరుచిక్కుళ్లు 18-00, దోస 14-00, సొరపెద్ద/చిన్న 6-00/ 5-00, పొట్ల 10-00/8-00, అరటి1కి 7-00/6-00, చిక్కుళ్లు నాటు/హైబ్రీడ్ 38-00/25-00, చామదుంప 26-00, మునగ పెద్ద/చిన్న 5-00/4-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 25-00, బీట్‌రూట్ 23-00, కాప్సికం 46-00, కీరదోస 20-00, ఫ్రెంచ్ బీన్స్ 48-00, నిమ్మకాయలు డజను 12-00/10-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 10-00/5-00, పొదీన 3-00/7-00, ముల్లంగిదుంప (1కి) 8-00, పచ్చిమామిడి 1కాయ10-00/8-00.

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	09	10	11	12
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	40	46	43	41
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	41	43	46	43
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	31	40	44	46
3581	ఉ.07.30	(బీహెచ్ఈఎల్,గ)	27	46	47	36
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	33	44	44	45
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	22	32	31	34
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	37	36	28	38
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	32	43	35	41
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	33	37	37	33
3583	మ.14.30	(మియాపూర్,గ+)	37	41	47	44
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	21	29	15	28
3573	మ.15.30	(మియాపూర్,గ+)	40	41	44	36
3585	సా.4.30	(మియాపూర్,గ)	46	30	33	43
35133	సా.5.00	(మియాపూర్,గ)	43	43	41	44
35135	సా.05.30	(మియాపూర్,గ)	44	45	34	46
35085	సా.06.30	(మియాపూర్,గ)	47	43	46	44
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	23	23	35	19
35155	రా.10.00	(మియాపూర్,గ)	21	22	17	21
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	05	21	06	04
3938	రా.10.00	(మధురవాడ,గ)	37	29	12	21
9377	రా.11.15	(మియాపూర్,గ)	35	33	29	33
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	36	40	36	37
3599	రా.10.45	(మియాపూర్,గ)	41	46	46	46
3633	రా.10.30	(మియాపూర్,గ+)	36	47	40	44
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	24	34	33	35
3838	రా.11.00	(మియాపూర్,గ+)	43	44	44	46
3569	రా.11.15	(మియాపూర్,గ)	33	29	32	32
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	37	40	41	40
3872	సా.5.00	(బెంగళూర్, గ)	20	25	13	24
3874	సా.6.00	(బెంగళూర్, గ)	23	35	27	26
35115	రా.8.30	(వీజేఏ-సీఎస్ఐ,గ)	35	29	30	31
3918	రా.9.30	(వీజేఏ-సీఎస్ఐ, గ)	19	33	24	34
3876	రా.8.00	(కుప్పం, గ)	31	36	18	25
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	37	41	33	43
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	37	38	31	32
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	36	37	34	32
6058	రా.9.45	(కడప ఇంద్ర)	35	33	23	26
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	18	23	12	23

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : ------------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యవదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యవదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5		12	15	22	5
F	A	M	E		L	O	V	E
+4	+4	+4	+4		+4	+4	+4	+4
J	E	Q	I		P	S	Z	I
10	5	17	9		16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చురీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటొమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటిక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటిక్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటిక్
4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైస్రాయ్?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటిక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజీ



తాళ్లపల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హాలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

			25) 1	34) 3	43) 3
1) 4	9) 3	17) 2	26) 1	35) 1	44) 1
2) 3	10) 3	18) 2	27) 3	36) 2	45) 3
3) 1	11) 2	19) 1	28) 2	37) 3	46) 3
4) 4	12) 3	20) 3	29) 2	38) 3	47) 2
5) 1	13) 2	21) 3	30) 1	39) 3	48) 2
6) 3	14) 2	22) 4	31) 2	40) 3	49) 1
7) 2	15) 2	23) 4	32) 4	41) 1	50) 3
8) 3	16) 1	24) 4	33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటీస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

భరోసా కావాలి

వృద్ధులకు భరోసా కావాలి. అలసిన జీవితాలకు ఓదార్పు కావాలి. బిడ్డలకు దూరంగా ఉంటూ.. ఆదరణ కరువైన వారికి నేనున్నా నంటూ ఓదార్చేందుకు నేస్తం కావాలి. ఆ నేస్తం ప్రభుత్వ రూపంలో ఉండాలి. ప్రభుత్వం వారి కోసం కొన్ని పథకాలను చేపట్టినా వారికి చేరడం లేదు. ఇటీవల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధికారులకు కొన్ని అంశాలను తెలియజేసింది. వృద్ధుల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది. కొన్ని సూచనలు చేసింది.



- ●సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- ●వేధింపులను నిరోధించాలి
- ● వృద్ధ మిత్రలను జిల్లా అంతటా ఏర్పాటు చేయాలి



ఆంధ్రజ్యోతి, విజయవాడ

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటున్నా, వాటిని అమలు చేయడంలో అధికార వర్గాలు అంత శ్రద్ధ చూపించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పోలీసులు వృద్ధమిత్ర ప్రవేశ పెట్టారు. కానీ ఇది జిల్లాలో పూర్తిగా అమలు కావడం లేదు. వృద్ధుల సంక్షేమానికి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధికారులకు కొన్ని సూచనలు చేసింది. అవి ఇలా ఉన్నాయి.

ఏం చేయాలి?

బాధిత వృద్ధుల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన 90 రోజుల్లో పరిష్కరించాలి. ఇది సక్రమంగా అమలు జరుగుతుందా లేదా పర్యవేక్షించాలి. అలాగే పరిష్కార ఉత్తర్వులపై మరలా హైకోర్టుల్లో, ఇతరత్రా న్యాయవేదికల్లో సవాల్ చేయకుండా అవతలి వారిని నిరోధించేందుకు, బాధిత వృద్ధుల పక్షాన నిలబడేందుకు తగిన నిబంధనలు తేవాలి.

వేధింపులు ఆపాలి

వృద్ధుల పట్ల వేధింపులు ఆపాలి. వృద్ధుల ఆస్తులు, ప్రాణాల రక్షణకు విజయవాడలో వృద్ధమిత్రను ఏర్పాటు చేసినట్లుగానే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి. దీన్ని పటిష్ఠంగా అమలు చేయాలి. వీరి సమస్యలపై పోలీసు యంత్రాంగం తక్షణం స్పందించాలి. కుల, రాజకీయాలకతీతంగా విజ్ఞులైన పెద్దలతో వృద్ధమిత్ర కమిటీలు ఏర్పాటు చేయాలి.

వైద్య సదుపాయాలు

ఆస్పత్రులకు వృద్ధులు వెళ్లినప్పుడు వారికి ప్రత్యేకంగా కుర్చునే ఏర్పాటు చేయాలి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పేదలైన వృద్ధుల పట్ల నిర్లక్ష్యం చూపకుండా వారికి చికిత్స చేసేలా చర్యలు తీసుకోవాలి. జనరిక్ మందుల వ్యవస్థను విస్తృతం చేయాలి, పీహెచ్‌సీల్లో పేద వృద్ధులకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలి. వృద్ధాప్యంలో సహజసిద్ధంగా వచ్చే వ్యాధులను చూసేందుకు ఆస్పత్రులలో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేయాలి. ప్రత్యేక వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయాలి.

రుణ సదుపాయం

వృద్ధులకు ఆస్తులు ఉంటాయి, పిల్లలు వారిని చూడరు. అలాంటి పరిస్థితుల్లో జీవనం గడవడం కోసం, వారి అవసరాలకోసం బ్యాంకర్లు రివర్స్ మార్టిగేజ్ సిస్టమ్ ద్వారా రుణాలు ఇప్పించడానికి ప్రయత్నించాలి.

వీరి సూచనలను పరిగణనలోకి తీసుకుని. కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీ కొన్ని నిర్ణయాలు తీసుకుంది.

●సీనియర్ సిటిజన్ మెయింటెనెన్స్ ఆర్డర్ మేరకు వృద్ధులను నిర్లక్ష్యం చేయకూడదు. ఒకవేళ అలా నిర్లక్ష్యం చేసినట్లయితే మూడు నెలల శిక్ష, లేదా రూ 5000 వరకు జరిమానా విధిస్తారు.

● విజయవాడ, నూజివీడు, గుడివాడ, మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ల పరిధిలో అధికారులను నియమించి పెండింగ్ కేసులు పరిష్కారమయ్యేలా చూస్తారు. అన్ని పోలీసు స్టేషన్లలో వృద్ధమిత్రలను ఏర్పాటుకు డీఐజీ సహకారంతో చర్యలు తీసుకుంటారు.

● విజయవాడ, మచిలీపట్నంలలో వైద్య శిబిరాలను విస్తృతంగా ఏర్పాటు చేసి చికిత్సలు చేస్తారు.

● వృద్ధాశ్రమాలు నడిపేవారు తప్పనిసరిగా వాటిని రిజిస్టర్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటారు. వృద్ధుల వేలి ముద్రలు, కంటిపాపలు పడని పక్షంలో ఓల్డేజ్ హోమ్‌లకు వెళ్ళి బిజినెస్ కరస్పాండెంట్లు వృద్ధాప్య పింఛన్ అందజేస్తారు

పీఎన్‌బీఎస్‌లో అభివృద్ధి పనులు

- ● ఆహ్లాదం కోసం.. బస్‌స్టేషన్ చుట్టూ గార్డెనింగ్
- ●డ్రెయినేజీ వ్యవస్థ పటిష్ఠం ● ప్రయాణికుల భద్రత కోసం నడకదారి
- ● ఆంధ్రజ్యోతితో పీఎన్‌బీఎస్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ నాగేంద్రబాబు



డ్రెయిన్ పక్కన గార్డెనింగ్‌కు ఏర్పాట్లు

ఆంధ్రజ్యోతి, విజయవాడ

ఉన్నతాధికారుల ఆదేశాలతో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ (పీఎన్‌బీఎస్) స్థాయి పెంచేలా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (డీసీటీఎం) నాగేంద్రబాబు తెలిపారు. పీఎన్‌బీఎస్ నూతన డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగేంద్రబాబు మంగళవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని, సౌకర్యంతో పాటు ఆహ్లాదంగా ఉంచటానికి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.



డీసీటీఎం నాగేంద్ర బాబు

● డ్రెయినేజీ వ్యవస్థ పటిష్టత

బస్‌స్టేషన్ బయట డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, దీనిని పూర్తిగా మార్చివేస్తున్నామని ఆయన తెలిపారు. ఈడీ ఎన్‌వీ రావు, ఆర్ఎం పీవీ రామారావుల సహకారంతో కొత్త డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని నాగేంద్రబాబు తెలిపారు. దీనిని పూర్తిగా వర్షం నీటిని మళ్లించటానికే ఏర్పాటు చేస్తున్నామన్నారు. హోటల్స్, ఇతరఫుడ్ స్టాల్స్ నుంచి వచ్చే వ్యర్థాలు డ్రెయినేజీలోకి వెళ్ళకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఆహార పదార్థాల వ్యర్థాలను డ్రెయిన్స్‌లోకి వదిలించకుండా హోటల్స్ దగ్గరే ఒక డంపర్ పెట్టుకుని అందులో వేసి నిండిన తర్వాత ప్యాక్ చేయించి బయటకు తీసుకువెళ్లేలా ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.

ఆహ్లాదం కోసం..

బస్‌స్టేషన్ ఆవరణలో గార్డెనింగ్ పనులు చేపడు తున్నాం. చుట్టూ గార్డెనింగ్ ఆకట్టుకునేలా చేస్తున్నామనీ, అలాగే ప్రమాదాలు జరగ కుండా ఉండటానికి జీబ్రా క్రాసింగ్స్‌తో పాటు, డ్రెయిన్ వెంబడి నడకదారులు అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

ప్లాట్‌ఫామ్స్‌ను మార్చింది వాస్తవమే

హైదరాబాద్ బస్‌స్టేషన్‌లో ఆంధ్ర ప్లాట్‌ఫామ్‌లను మార్చిన మాట వాస్తవమేనని అంత మాత్రాన కక్ష సాధింపు చర్యలకు పాల్పడవలసిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.



బస్‌స్టేషన్ వెంబడి గార్డెనింగ్



ప్రయాణికుల కోసం నడక మార్గం

యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

ప్రొఫెసర్ జార్జ్ కొలియర్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ జార్జ్ కొలియర్

విజయవాడ: విద్యార్థి దశ నుంచే యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జార్జ్ కొలియర్ ఉద్బోధించారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అభివృద్ధిపై వివిధ కళాశాలల అధ్యాపకులకు నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ ప్రొఫెసర్లతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం స్థానిక ఒక హోటల్‌లో మంగళవారం జరిగింది. కొలియర్ మాట్లాడుతూ మనిషి మేధా శక్తిని వ్యవస్థాపక అభివృద్ధికి వినియోగిస్తే పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతారన్నారు. విద్యార్థుల్లో వచ్చే ఆలోచనలు ఏదైనా సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహించే విధంగా అధ్యాపకులు చొరవ తీసుకోవాలన్నారు.

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతినిధి కృష్ణ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పరిశ్రమలు నెలకొల్పడానికి ఏపీఐఐసీ సంస్థ తగిన భూమిని కూడా అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. సదస్సుకు కేఎల్, జేఎన్‌టీయూ,ఎన్ఆర్ఐ, సిద్ధార్థ, విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు హాజరయ్యారు.

సెప్టెంబర్ 22నుంచి 27వరకు

షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాషువా సాంస్కృతిక వేదిక, షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ సభ్యులు

విజయవాడ, సెంట్రల్ : జాషువా సాంస్కృతిక వేదిక, తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో సెప్టెంబర్ 22 నుంచి 27వ తేదీ వరకు "తెలుగు షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్" నిర్వహిస్తున్నట్లు జాషువా సాంస్కృతిక వేదిక కన్వీనర్ కవి, తెలుగు షార్ట్ ఫిల్మ్స్ అసోసియేషన్ కన్వీనర్ బీకేఎన్‌వీ ప్రసాద్‌లు తెలిపారు. ఫెస్టివల్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగింది. వారు మాట్లాడుతూ ఎంబీ విజ్ఞాన కేంద్రంలోని చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో జరిగే ఫెస్టివల్‌లో రోజూ ఉదయం కెమెరా, ఎడిటింగ్, డైరెక్షన్, లైటింగ్ తదితర అంశాలపై వర్క్‌షాప్ జరుగుతుందని తెలిపారు. సాయంత్రం మూడు గంటల నుంచి రోజూ పది లఘు చిత్రాలు చొప్పున 50 చిత్రాల ప్రదర్శన ఉంటుందన్నారు. లఘు చిత్రాలు డీవీడీ రూపంలోనే స్వీకరిస్తామని, ఆగస్టు 31వ తేదీ లోగా ఎంబీవీకేకు పంపాలని కోరారు. చిత్రాల నిడివి 20 నిమిషాలకు మించకూడదన్నారు. ప్రాథమిక పరిశీలన జరుగుతుందని, ఇతర వివరాలకు 99126 15747, 94404 97672 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. జాషువా సాంస్కృతిక వేదిక సభ్యులు రంగారెడ్డి, జి. నారాయణ, బాలరాజు పాల్గొన్నారు.

ఈ-ఆఫీసు ద్వారా ఫైళ్లు పంపాలి : ఇన్‌చార్జి సీఈవో

మచిలీపట్నం : మండల పరిషత్ కార్యాలయాల్లో విధిగా ఈ-ఆఫీసు ద్వారా జిల్లా పరిషత్‌కు ఫైళ్ళు పంపాలని జడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ పేర్కొన్నారు. జడ్పీ సమావేశపు హాలులో మంగళవారం వివిధ మండలాల సూపరింటెండెంట్లకు, కం ప్యూటర్ ఆపరేటర్లకు ఈ ఆఫీసుపై శిక్షణ తరగతుల్లో సీఈవో పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	జబ్ హారీమెట్ సెజల్
అన్నపూర్ణ	నిన్నుకోరి
అప్సర	గౌతమ్‌నంద
శ్రీదుర్గాకళామందిర్	దూకుడు
జయరామ్	నక్షత్రం
కళ్యాణచక్రవర్తి	శ్రీమంతుడు
కపర్థి	ఫిదా
నవరంగ్	జబ్ హారీమెట్ సెజల్
నీలిమ	నక్షత్రం
రాజ్	దర్శకుడు/నక్షత్రం/ఫిదా
రామ్‌గోపాల్	నక్షత్రం
రాజకుమారి	గౌతమ్‌నంద
రాఘవేంద్ర	నక్షత్రం
స్వర్ణప్యాలెస్	వాసుకి
శకుంతల	నక్షత్రం
శైలజ	దువ్వాడ జగన్నాథమ్
శ్రీనివాసమహల్	నక్షత్రం
స్వాతి	గౌతమ్‌నంద
సౌమ్య	దర్శకుడు
వెంకటేశ్వరప్యాలెస్	ఏజంట్ భైరవ
వెంకటస్వర్ణప్యాలెస్	శమంతకమణి
యువరాజ్	దర్శకుడు/నక్షత్రం/ఫిదా

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	నక్షత్రం/ఫిదా/గౌతమ్‌నంద
స్వర్ణలక్ష్మి	నక్షత్రం
శ్రీవెంకటేశ్వరడీలక్స్	ఇదేం దెయ్యం

పటమట

దుర్గామహల్	నక్షత్రం
రామకృష్ణ	గౌతమ్‌నంద
వినాయక్	ఫిదా
విజయలక్ష్మి (కానూరు)	నక్షత్రం

పోరంకి

బాలాజీ సినీవిల్లా	నక్షత్రం
వెంకటకృష్ణ	గౌతమ్‌నంద
శ్రీనివాస	దర్శకుడు

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	గౌతమ్‌నంద
శ్రీచంద్ర	ఫిదా
శ్రీరామచంద్ర	నక్షత్రం

గన్నవరం

శాంతి	నక్షత్రం
శ్రీవెంకటేశ్వర	దర్శకుడు

ఇబ్రహీంపట్నం

బాలాజీ	ఫిదా
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నక్షత్రం
శివకృష్ణ(కొండపల్లి)	నక్షత్రం

ఊర్వశి ఐనాక్స్: నక్షత్రం, దర్శకుడు, ఫిదా, జబ్ హారీమెట్ సెజల్ , గౌతమ్‌నంద
మీరజ్ సినిమాస్: నక్షత్రం, దర్శకుడు, జబ్ హారీమెట్ సెజల్
పైస్ర్కీన్స్: నక్షత్రం, దర్శకుడు, గౌతమినంద, ఫిదా
పీవీఆర్ సినిమాస్: నక్షత్రం, దర్శకుడు, ఫిదా, గౌతమ్‌నంద, జబ్ హారీమెట్ సెజల్
క్యాపిటల్ సినిమాస్: నక్షత్రం, దర్శకుడు, ఫిదా, గౌతమ్‌నంద, జబ్ హారీమెట్ సెజల్ , బాహుబలి -2, డంకిర్క్, దర్శకుడు, నిన్నుకోరి
ఎల్‌ఈపీఎల్‌ఐనాక్స్: నక్షత్రం, దర్శకుడు, ఫిదా, జబ్ హారీమెట్ సెజల్, గౌతమ్‌నంద

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)

బ్రాయిలర్ బర్డ్	84, 91, 101
చికెన్ విత్ స్కిన్	162
చికెన్ స్కిన్‌లెస్	172

వెన్‌కాబ్ (రూపాయల్లో)

ఫారం ధర	79
రిటైల్ ధర	93
చికెన్ విత్ స్కిన్	130
చికెన్ స్కిన్‌లెస్	153

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.35

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.2,94,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,300
వెండి (కిలో)	రూ.38,600
వెండి (10 గ్రా)	రూ.386



సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌తో గొడవ పడుతున్న ఆర్కెస్ట్రా నిర్వాహకులు

సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌తో వాగ్వాదం

విజయవాడ కల్చరల్ : ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ఆర్కెస్ట్రా నిర్వాహకులకు, ప్రిన్సిపల్ గోవిందరాజన్‌కు వాగ్వాదం జరిగింది. కళాశాలలో భక్తిగీతాల పేటరి మంగళవారం నిర్వహణ తలపెట్టారు. కూచిపూడి నృత్యం, రెండు భక్తి గీతాలు పాడిన అనంతరం నిర్వాహకులు సినిమా గీతాలు పాడించడం మొదలుపెట్టారు. వేసవి కాలంలో (ఏప్రిల్, మే నెలల్లో) మాత్రమే సినీసంగీత విభావరికి అవకాశం ఇచ్చారు. తరువాత మరే సంస్థకు సినీ సంగీత విభావరి నిర్వాహణకు అవకాశం ఇవ్వడం లేదు. శబ్ద కాలుష్యం పేరిట వస్తున్న ఫిర్యాదుల మేరకు ఈ నియమాన్ని ప్రిన్సిపల్ పెట్టారు. అయితే మంగళవారం భక్తిగీతాల పేరిట వేదికను బుక్ చేసుకున్న నిర్వాహకులు సినీ గీతాలు ఆలపించడంతో వారిరువురి మధ్య గొడవకు దారి తీసింది. పరస్పరం వాదనలకు దిగి కొట్టుకున్నంత పని చేశారు.

సిటీ డైరీ

సమావేశం
విషయం : దుర్గగుడి ట్రస్టు బోర్డు సమావేశం
సమయం : ఉదయం 10 గంటలకు
వేదిక : మాడపాటి సత్రం

ధర్నా
విషయం : రైతు సమస్యలపై ధర్నా
సమయం : ఉదయం 11 గంటలకు
వేదిక : ధర్నా చౌక్

ఆదివాసి దినోత్సవం
విషయం : ప్రపంచ ఆదివాసి దినోత్సవం
సమయం : మధ్యాహ్నం 3 గంటలకు
వేదిక : మాంటిస్సోరి కళాశాల

పుస్తకావిష్కరణ
విషయం : కల్పవృక్షం పుస్తకావిష్కరణ
సమయం : సాయంత్రం 6 గంటలకు
వేదిక : కల్చరల్ సెంటర్

నాటిక
విషయం : శ్రీకృష్ణ తులాభారం నాటిక
సమయం : సాయంత్రం 6.30 గంటలకు
వేదిక : సంగీత కళాశాల



కానుకలు లెక్కిస్తున్న ఆలయ ఉద్యోగులు

దుర్గగుడి హుండీ ఆదాయం రూ.1.22 కోట్లు

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మను దర్శించుకున్న భక్తులు 13 రోజుల్లో హుండీల్లో సమర్పించిన కానుకలను ఈవో ఎ.సూర్యకుమారి ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు మంగళవారం లెక్కించారు. కానుకలను లెక్కించగా రూ.1,22,41,220ల నగదు, 270 గ్రాముల బంగారు, మూడు కేజీల వంద గ్రాముల వెండి ఆభరణాలు భక్తులు సమర్పించినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు యలమంచిలి గౌరంగబాబు, సభ్యుడు ఇ.సాంబశివరావు, ఆలయ ఏఈవోలు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది రెవెన్యూ, సిబ్బందితో పాటు దేవాదాయ శాఖ జిల్లా అధికారి, ఎస్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ధరల స్థిరీకరణలో ప్రత్యేక యాప్ : జేసీ

విద్యాధరపురం : ఇసుక ధరల స్థిరీకరణలో భాగంగా ప్రత్యేక యాప్ రూపొందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మైనింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇసుక రవాణాకు ఆర్టీవో అధికారులు గుర్తించిన వాహనాలకు రవాణా చార్జీలు చెల్లించడానికి ప్రత్యేక యాప్ రూపొందిస్తున్నామన్నారు. ఈసేవలో ఇసుక కోసం చెల్లించాల్సిన మొత్తాన్ని ఈ యాప్ ద్వారా సకాలంలో చెల్లించే అవకాశం ఉంటుందన్నారు.

విజయవాడ వయా సూర్యాపేట మీదగా
సికింద్రాబాద్‌కు రైలుమార్గం వేయాలి

రైల్వేస్టేషన్ : విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కు వయా సూర్యాపేట జాతీయ రహదారికి సమాంతరంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని ముస్లిం ఐక్యవేదిక, అంజుమన్ ఇస్లామిక్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జలీల్ రైల్వేమంత్రికి విజ్ఞప్తి చేశారు. గాంధీనగర్‌లోని తమ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం వున్న కాజీపేట, నడికుడి మార్గాలు అత్యంత రద్దీగా వుండడం వల్ల సికింద్రాబాద్‌కు అదనపు రైళ్లను నడపలేకపోతున్నారని పేర్కొన్నారు. కేవలం 260 కి.మీలకు రూ.2,600 కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకు వెళ్లనున్నట్లు వివరించారు. ఈ రైలుమార్గం ఏర్పాటు వల్ల కేవలం మూడు గంటల్లో సికింద్రాబాద్‌కు చేరుకోవచ్చని, సామాన్య ప్రజలకు కూడా టికెట్ ధరలు అందుబాటులో వుంటాయని తెలిపారు. ఈ విషయంపై త్వరలో న్యూఢిల్లీకి వెళ్లి మంత్రిని కలుస్తామని తెలిపారు. సమావేశంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీజ్, లాంజైబాబు, జబార్ సిద్ధూ పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయాల్లో
ఈ-ఆఫీసు ద్వారా ఫైళ్లు పంపాలి : ఇన్‌చార్జి సీఈవో

మచిలీపట్నం : మండల పరిషత్ కార్యాలయాల్లో విధిగా ఈ-ఆఫీసు ద్వారా జిల్లా పరిషత్‌కు ఫైళ్లు పంపాలని జడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ పేర్కొన్నారు. జడ్పీ సమావేశ హాలులో మంగళవారం వివిధ మండలాల సూపరింటెండెంట్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఈ ఆఫీసుపై శిక్షణా తరగతులు నిర్వహించారు. సీఈవో మాట్లాడుతూ ఆగిరిపల్లి, అవనిగడ్డ, చల్లపల్లి, గంపలగూడెం, గుడివాడ, గూడూరు, కలిదిండి, కోడూరు, పామర్రు, పెడన, పెనమలూరు, తోట్లవల్లూరు, ముసునూరు, ఘంటసాల, గన్నవరం, కంకిపాడు, పమిడిముక్కల మండలాల్లో ఈ-ఆఫీస్‌లో ఫైళ్ళు నడపటం లేదన్నారు. సమావేశంలో డిప్యూటీ సీఈవో కృష్ణమోహన్, ఏవో సుబ్బారావు పాల్గొన్నారు.



రోడ్డు ట్రాన్స్‌పోర్టు డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆటో, ముఠా కార్మికుల సంఘాల నేతలు

చదువుతో సంబంధం లేకుండా

లైసెన్సులు మంజూరు చేయాలి

విజయవాడ సెంట్రల్ : ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులకు ఎటువంటి చదువు లేకపోయినా ఎన్నికల్లో పోటీచేయవచ్చు. కానీ ఆటో నడుపుకోవాలంటే మాత్రం చదువు ఉంటేనే లైసెన్సులు ఇస్తామని నిబంధన పెట్టడం విడ్డూరంగా ఉందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు సిహెచ్.బాబూరావు అన్నారు. ఆటో, ముఠా, ఆటోడ్రైవర్లకు చదువుతో సంబంధం లేకుండా లైసెన్స్, బ్యాడ్జీలు ఇవ్వాలని, లైట్ మోటర్ వెహికల్ లైసెన్స్ ఉన్న వారికి బ్యాడ్జీ నెంబర్లు ఇవ్వాలని, జైలుశిక్షలు, అధిక పెనాల్టీలు ఆపాలని కోరుతూ ఆటో, ముఠా రంగాలు నగర కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం లెనిన్ సెంటర్‌లో ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ చదువుతో సంబంధం లేకుండా లైసెన్స్ ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక మాట తప్పిందన్నారు. ముఠా వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి టి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్మికులు చదువు ఉంటే ముఠా పనులే ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. హామీలు నిలబెట్టుకోవాలని లేనిఎడల రోడ్డు రవాణా కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం కార్మికులు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఈ.మీరాప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కేంద్రం చదువుతో సంబంధం లేకుండా లైసెన్సులు ఇవ్వమని ఆదేశాలు ఇచ్చిందని, దానిపై పార్లమెంటు సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటారని మీరా ప్రసాద్ యూనియన్ నేతలకు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి కె.దుర్గారావు, నేతలు దుర్గావలీ, వి.వెంకటేశ్వరరావు, హనుమంతరావు, శ్రీనివాసరావు, ముఠా నేతలు బ్రహ్మయ్య, సీతారామ్, నారాయణ పాల్గొన్నారు.

రైతుబజార్ల పరిస్థితి అధ్వానం

● రైతుల కంటే దళారులే అధికం ● అందుబాటులో లేని ఉల్లి, టమోటా ధరలు ● పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి



స్వరాజ్యమైదానం రైతుబజారులో కూరగాయల స్టాల్స్ వాళ్లతో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

విజయవాడ : కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా రైతుబజార్ల పరిస్థితి అధ్వానంగా ఉందని పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు. స్వరాజ్యమైదానంలోని రైతుబజార్ ను మంగళవారం ఆయన నగర కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు. సౌకర్యాలపై ఆరా తీశారు. వినియోగదారులను, షాపు యజమానులను సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రైతుబజార్‌లో తాగునీరు లేదని, రైతుబజారుకు వచ్చే వాళ్లే రూ.30 పెట్టి కొనుగోలు చేస్తున్నారన్నారు. 400 షాపు లు, నిత్యం 12 వేల మంది వినియోగదారులు వచ్చే రైతు బజార్‌లో మంచినీటిని కొనుగోలు చేసే పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితి ఎప్పటి నుంచి ఉందంటే అధికారుల వద్ద సమాధానమే లేదని, త్వరలో ట్యాంక్ నిర్మాణం చేస్తామని సమాధానం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నరు. ఇక్కడి మరుగుదొడ్ల వైపు పశువులు కూడా అడుగు వేయడానికి భయపడతాయన్నారు. వాటికి నీటి సదుపాయం, తలుపులు లేవని మహిళలు సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తోందన్నారు. 400 షాపులుంటే అందులో 250 లో వ్యాపారస్తులు, 150 రైతులవని, అసలైన వారికంటే దళారీలే అధికంగా ఉన్నారని వారిపై నియంత్రణ లేదన్నారు. నాణ్యత లేని కూరగాయలు అమ్ముతున్నారని వినియోగదారులు వాపోతున్నారన్నారు. ఉల్లి, టమోటా ధరలు అందుబాటులో లేవని, టన్ను ఉల్లిపాయలతో ఎక్కడ సరిపెడతారని ప్రశ్నించారు. రైతుబజారు కుళ్లిన కూరగాయల కంపుతోపాటు, అవినీతి కంపుకొడుతోందన్నారు. రాజధానిలోనే ఈవిధంగా ఉంటే రాష్ట్రం మొత్తం మీద రైతుబజార్ల పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందన్నారు. వీటి మీద చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, ఉపాధ్యక్షురాలు కుర్షిదా, ఇందిరా, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల రాజేశ్వరరావు, నరహరిశెట్టి నరసింహారావు, డీసీసీ అధ్యక్షుడు ధనేకుల మురళి తదితరులు పాల్గొన్నారు.



అలంకార్ సెంటర్‌లో మున్సిపల్ వర్కర్స్ ధర్నా నుద్దేశించి ప్రసంగిస్తున్న రవీంద్రనాథ్


ఉధృతం కానున్న మున్సిపల్ కార్మికుల ఆందోళన

● ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్

విజయవాడ సెంట్రల్ : మున్సిపల్ కార్మికుల కడుపు కొట్టే 279 జీవో ఉపసంహరించాలంటూ కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావులపల్లి రవీంద్రనాథ్ విమర్శించారు. అలంకార్ సెంటర్‌లో జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన రెండో రోజు ధర్నాను ప్రారంభించి, మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కార్మికులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

279 జీవో వల్ల కార్మికులకు ప్రయోజనం లేదని, కేవలం ముగ్గురు కాంట్రాక్టర్ల కోసమే ఈ అనర్థానికి దారితీసే జీవో తెచ్చారన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమాల్లో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్నాలో ఎన్.సుబ్బారావు, బి. సోమయ్య, రంగనాయకులు, డేవిడ్, ఉమామహేశ్వరరావు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, జేపీసీ నేతలు కె.మల్లేశ్వరరావు, తాడికొండ వాసు, నాగరాజు, సత్యవతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

● వయ్యారి భామా!




ఫోటో : ఎస్.సాంబశివరావు

ఎన్నో రోజుల తరువాత కురిసిన వర్షానికి పరవశించిందో ఏమో! వయ్యారి గొల్లభామ వరి చేలను వీడి జనారణ్యంలోకి వచ్చింది. ముచ్చటగా కదలాడుతూ మనసు దోచుకుంది.

శైవ, బౌద్ధ క్షేత్రాల్లో జపాన్ ప్రొఫెసర్లు

ఘంటసాల : ఘంటసాలలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శైవ, బౌద్ధక్షేత్రాలను జపాన్ దేశానికి చెందిన హిరోషిమా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నాకో ఈకో, ప్రొఫెసర్ డాక్టర్ పార్క్ మంగళవారం సందర్శించారు. దక్షిణ భారతదేశంలోని రెండు, మూడు శతాబ్దాలకు చెందిన హిందూ, బౌద్ధమతాలకు చెందిన నిర్మాణాల పరిశోధన నిమిత్తం వచ్చినట్లు వారు వివరించారు. ఈ పరిశోధనకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకున్నట్లు చెప్పారు. బౌద్ధక్షేత్రంలో ఉన్న శిల్పసంపద వివరాలను, జలధీశ్వరస్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ వారికి వివరించారు. బౌద్ధ మ్యూజియంలో భద్రపర్చిన 60 శిల్పాలను వాటి వివరాలను నమోదు చేశారు. అంతేకాకుండా జలధీశ్వరస్వామి దేవాలయాన్ని, ఏకపీఠంపై కొలువై ఉన్న శివపార్వతులను, కాలభైరవుని విగ్రహాన్ని, నరసింహస్వామి విగ్రహానికి సంబంధించిన వివరాలను చిత్రీకరించి వివరాలను పొందుపర్చుకున్నారు. ఈ సందర్భంగా బౌద్ధభిక్షువు బంతేజీ ప్రత్యేక పూజలు చేశారు. జలధీశ్వరస్వామి దేవాలయంలో అర్చకులు మొవ్వ ఉమామహేశ్వరరావు స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించి, ప్రొఫెసర్లను శేషవస్త్రాలతో సత్కరించి స్వామి, అమ్మవార్ల జ్ఞాపికలను అందజేశారు.



కీర్తిలాల్స్‌లో ప్రదర్శించిన డైమండ్



ప్రత్యేక డైమండ్ విభాగాన్ని ప్రారంభిస్తున్న రాశీఖన్నా

ఫరెవర్ మార్క్ వజ్రాభరణాలు

కీర్తిలాల్స్‌లో ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించిన నటి రాశీఖన్నా

లబ్బీపేట : నగరంలోని కీర్తిలాల్స్ బంగారు ఆభరణాల షోరూమ్‌లో ప్రపంచ ప్రఖ్యాత వజ్రాల తయారీ సంస్థ డీబీర్స్ వారి ఫర్‌ఎవర్ మార్క్ వజ్రాలు పొదిగిన ఆభరణాలను టాలీవుడ్ అందాల తార రాశీఖన్నా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్భుతమైన మిరుమిట్లుగొలిపే కాంతులతో ఫర్‌ఎవర్‌మార్క్ వజ్రాలు పొదిగిన ఆభరణాలు మగువుల అందాన్ని మరింత ఇనుమడింపచేస్తాయని అన్నారు. ఫర్‌ఎవర్ మార్క్ ఇండియా ప్రెసిడెంట్ సచిన్ జైన్ మాట్లాడుతూ కీర్తిలాల్స్‌తో తమకున్న అనుబంధంతో ఈ ప్రత్యేక వజ్రాభరణాల విభాగాన్ని ప్రారంభించడం తమకు గర్వంగా ఉందన్నారు. ఫర్‌ఎవర్ డెమండ్‌తో చేసిన వజ్రాభరణాలు వినియోగదారులకు మరింత ప్రీతికరంగా మారుతాయని అన్నారు. కీర్తిలాల్స్ వ్యాపార వ్యవహారాల డైరెక్టర్ సూరత్ శాంతకుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ఫర్‌ఎవర్ మార్క్‌తో గత నాలుగు సంవత్సరాల నుంచి భాగస్వామిగా ఉందన్నారు. ఈ వజ్రాల నాణ్యతను తెలిపేందుకు వాటి అద్భుత కాంతులను వెదజల్లేందుకు 5 క్యారెట్‌ల వజ్రం పై లేజర్ కాంతిని ప్రసరింపచేసి వినియోగదారులకు వజ్రాల నాణ్యతను తెలియచేస్తామని అన్నారు. ఈ అవకాశం ఈ నెల 12వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.

కోట మైసమ్మ జాతర ప్రారంభం

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు పాలిగడ్డపై వేంచేసివున్న కోటమైసమ్మ జాతర మంగళవారం వైభవంగా ప్రారంభమయింది. మూడురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రామంలో ఊరేగింపు నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పలువురు భక్తులు అమ్మవారికి బోనాలు చెల్లించారు.

ఈ-క్రాఫ్ బుకింగ్‌లో కృష్ణా ఫస్ట్

కలెక్టర్‌కు వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి రాజశేఖర్ ప్రశంసలు

విద్యాధరపురం : ఈ-క్రాప్ బుకింగ్‌లో రాష్ట్రంలోనే కృష్ణాజిల్లాను మొదటి స్థానంలో నిలిపిన కలెక్టర్ లక్ష్మీకాంతంను వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బి.రాజశేఖర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ఈ-క్రాప్ బుకింగ్ ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాలు, సూక్ష్మ పోషకాలు తదితర అంశాలపై మంగళవారం సచివాలయం నుంచి రాజశేఖర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహారావు, కలెక్టర్ తరపున మాట్లాడారు. జిల్లాలో రెండు లక్షల 33 వేల 849 హెక్టార్లులో పంటలు వేయగా, రెండు లక్షల 19 వేల 505 హెక్టార్ల పంటల వివరాలను ఈ-క్రాప్ బుకింగ్‌లో నమోదు చేసినట్టు ఆయన చెప్పారు. ఈ-క్రాప్ బుకింగ్ 94 శాతం నిర్వహించి రాష్ట్రంలోనే జిల్లా ముందు ఉండటం పట్ల ప్రిన్సిపల్ సెక్రటరి రాజశేఖర్, జిల్లా యంత్రాంగాన్ని ప్రశంసించారు. కలెక్టర్ లక్ష్మీకాంతం వ్యవసాయ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు టెలీకాన్ఫరెన్స్‌లు, సమీక్షా సమావేశాలు నిర్వహించారని, పలు సూచనలు, సలహాలతో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, జేడీ నరసింహారావు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆత్మా పిడి ప్రసాద్, కమాండ్ కంట్రోల్ ఏఓ శివప్రసాద్, పలువురు ఏడీలు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా సొమ్ము అందజేత

రాజీవ్‌నగర్ (గన్నవరం) : మండలంలోని బుద్దవరం శివారు రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన పర్వతం జయలక్ష్మి, సహజ మరణం పొందగా చంద్రన్న బీమా రూ.ఐదువేలను మంగళవారం మండల సమైఖ్య కార్యదర్శి గొంది రాణి అందజేశారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ చంద్రన్న బీమా చేయించుకున్న వారికి ఎలాంటి ప్రమాదం జరిగినా పరిహారం అందుతుందని చెప్పారు.



బీమా సొమ్ము అందజేస్తున్న రాణి

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

ఎమ్మెల్యే వల్లభనేని వంశీ



దాతలతో కలిసి హైస్కూల్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీ

ఉంగుటూరు: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ అభివృద్ధికి పలు అంశాలను పూర్వవిద్యార్థులు, గ్రామస్థులతో ఎమ్మెల్యే వంశీ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉంగుటూరు జెడ్పీ హైస్కూల్ మోడల్ స్కూల్‌గా నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం రూ.1.10కోట్లు మంజూరు చేసిందన్నారు. హైస్కూల్ నిర్మాణం జరిగి 70ఏళ్ల కావస్తుండటంతో పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లడంతో 15 గదుల భవనం నిర్మాణం చేసేవిధంగా సర్వశిక్షాఅభియాన్ నిధులు రూ 1.10కోట్లు మంజూరు చేశారన్నారు. ఆధునాతనంగా పాఠశాలను నిర్మిస్తానన్నారు. అదే విధంగా గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభం చేయిస్తానని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు ఎస్ఎంఎస్ ఫార్మసూటికల్స్ అధినేత పొట్లూరి రమేష్‌బాబు మాట్లాడుతూ గ్రామంలో సీసీరోడ్లు, చెరువులు సుందరీకరణ, హస్పిటల్, హాస్టల్ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు రూ.రెండు కోట్లు వెచ్చిస్తానన్నారు. గ్రామస్థులు బొప్పా వెంకటాద్రి రూ. 65లక్షలు, గోగినేని రాజేంద్రప్రసాద్, మాదవరావులు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ నిధులకుతోడుగా దాతలు తోడ్పాటు నందించడానికి ముందుకురావడంపై ఎమ్మెల్యే వారిని అభినందించారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడె ఇందిర, సర్పంచ్ వరప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు చిలారి, టీడీపీ మండల అధ్యక్షుడు గుండె రవి, ఉపాధ్యక్షుడు టి.ప్రసాద్, సుంకర ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.



ఎంపీడీవో అనురాధను సత్కరిస్తున్న పొట్లూరి

రూరల్ ఎంపీడీవో అనురాధకు సన్మానం

విజయవాడ రూరల్ : రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొడాలి అనురాధకు పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో జరిగిన జాతీయ కవి సమ్మేళనంలో ఘన సన్మానం జరిగింది. తెలుగు రక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ ఎంపీడీవోను ఘనంగా సత్కరించారు. ఆదివారం జరిగిన 'నల్లధనంపై వేటు - చెల్లని రూ.1,000, రూ.500 నోటు' అనే పుస్తకావిష్కరణ సభకు ఎంపీడీవో అనురాధ ఆత్మీయ అతిథిగా హాజరయ్యారు. వందలాది మంది కవుల మధ్య తనకు సన్మానం జరగటంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు.



క్యారమ్ బోర్డులను అందజేస్తున్న ఎంఈవో బీజీ మార్గరేట్

ఇండోర్ గేమ్స్ కిట్‌ల పంపిణీ

నున్న (విజయవాడ రూరల్) : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులను ఆటలలో ప్రోత్సహించేదుకు ఇండోర్ స్పోర్ట్స్ కిట్‌లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు రూరల్ ఎంఈవో బీజీ మార్గరెట్ తెలిపారు. విద్యార్థులు ఇండోర్‌లో ఆడుకునే క్యారమ్, చెస్ తదితర స్పోర్ట్స్ కిట్‌లను ప్రభుత్వం మండలానికి పంపించిందన్నారు. వాటిని నున్నలోని మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎంఈవో మార్గరెట్ ఉపాధ్యాయులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మార్గరెట్ మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల్లోనే విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ శాంతకుమారి, బాడిశ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఐదు పాఠశాలల్లో డిజిటల్ తరగతులు

విజయవాడ రూరల్ : మండలంలోని మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రెండు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు కానున్నాయి. ఈ నెల పదవ తేదీ నుంచి డిజిటల్ తరగతులను ప్రారంభించేందుకు విద్యాశాఖాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. మండలంలోని నున్న, రామవరప్పాడు, నిడమానూరు జడ్పీ హైస్కూళ్లతోపాటు ఇటీవలే హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ అయిన గొల్లపూడి యూపీ పాఠశాల, సూరాయపాలెం యూపీలో డిజిటల్ ఎక్విప్‌మెంట్‌ను బిగించనున్నారు. ఇందుకోసం ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు మచిలీపట్నంలో జరుగుతున్న డిజిటల్ క్లాసుల శిక్షణ తరగతులకు హాజరయ్యారు.

జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రం చేయాలి



జాతీయ నేతకు నివాళులర్పిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

సూరంపల్లి(గన్నవరం) : జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రం చేయటం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని గన్నవరం సూరంపల్లితో పాటు పలు గ్రామాల్లో ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలను నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో పార్వార్డ్ ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ, ఛైల్డ్ పర్ ఇండియా ఆర్గనైజేషన్ సభ్యులు స్వచ్ఛత పక్షోత్సవాలలో భాగంగా నెహ్రూ విగ్రహాన్ని కడిగి శుభ్రం చేశారు. లింక్ వర్కర్ మాతంగి సదాలక్ష్మి, శరాబంది, జాన్ అరుణా, గుడ్డేటి బుజ్జి, బాబూరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



విద్యార్థులకు షూ, సాక్స్, బెల్ట్, టై పంపిణీ చేస్తున్న ఎంపీపీ

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు

ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు

విజయవాడ రూరల్ : దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతున్నట్లు విజయవాడ రూరల్ ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు అన్నారు. అందులో భాగంగానే మండల పరిషత్ పాఠశాలల్లో డ్రెస్ కోడ్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఎనికేపాడు మండల పరిషత్ (మెయిన్)లో దాతల సహకారంతో విద్యార్థులకు షూ, సాక్స్ బెల్ట్, టైలను ఎంపీపీ జగన్మోహనరావు మంగళవారం పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ కోనేరు శివరామకృష్ణ, ఉప సర్పంచ్ కోనేరు కోటేశ్వరరావు, స్థానికులు కోనేరు సుబ్బారావు, ప్రతాప్ ఇండస్ట్రీస్ ఇందుకు అవసరమైన మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జగన్మోహనరావు మాట్లాడుతూ, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకే పంపించాలని కోరారు. దాతలు ఇచ్చిన షూ, టై, బెల్ట్ వేసి పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎనికేపాడు సర్పంచ్ వరికూటి కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ కోనేరు కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోనేరు శివరామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు రాచమళ్ల రామ్మోహనరావు, ఎంఈవో మార్గరెట్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్లలో పూడికతీత

ముస్తాబాద(గన్నవరం) : మండల పరిధిలోని ముస్తాబాదలో డ్రెయినేజీలో పూడికతీత పనులు మంగళవారం ప్రారంభించారు. పనులను పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరమ్మ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పూడుకు పోయినా డ్రెయిన్లు శుభ్రం చేస్తున్నామని చెప్పారు. పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెంకటేశ్వరమ్మ చెప్పారు.



పనులు పరిశీలిస్తున్న కార్యదర్శి వెంకటేశ్వరమ్మ

వేగవంతంగా ఇంటింటి సర్వే



సర్వే చేస్తున్న ఈవోపీఆర్డీ జాన్సన్

బుద్ధవరం(గన్నవరం) : మండలంలో ఇంటింటి సర్వే వేగవంతంగా జరుగుతుందని ఈవోపీఆర్డీ వి.ఎస్. జాన్సన్ అన్నారు. మండల పరిధిలోని బుద్ధవరంలో మంగళవారం ఇంటింటికి తిరిగి సర్వేని నిర్వహించారు. జాన్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచన మేరకు ఇంటి ఆవరణ కొలతలు వేసి, ఆధార్, రేషన్ కార్డులను ఆన్‌లైన్ చేయటం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ ఉన్నా ఆధార్ నెంబర్ ఆన్ లైన్‌లో చెక్ చేస్తే ఇంటి వివరాలు కూడా తెలుస్తాయన్నారు. మండలంలో 20వేల ఇళ్లు ఉంటే 11వేల ఇళ్లను ఆన్‌లైన్ చేయటం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనువజేష్ పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ ధ్వంసం



పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ ఆదిలక్ష్మి

ముస్తాబాద(గన్నవరం) : మండల పరిధిలోని ముస్తాబాద హైస్కూల్ వద్ద ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంతో తాగునీటి పైప్‌లైన్ ధ్వంసం అయింది. గట్టు దగ్గర డ్రెయినేజీలు నిర్మించే క్రమంలో గోతులు తవ్వారు. పైప్‌లైన్ చూడక పోవటంతో ధ్వంసం అయ్యింది.

నీటి ఇబ్బందులు తలెత్తక ముందే పంచాయతీ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారు. పైప్‌లైన్ నిర్మాణం కోసం మంగళవారం తవ్వకం పనులు ప్రారంభించారు. రెండు రోజుల్లో కొత్త పైప్‌లైన్ నిర్మాణం చేయటం జరుగుతుందని సర్పంచ్ కైలే ఆదిలక్ష్మి తెలిపారు. పైప్‌లైన్ ధ్వంసం కావటంతో ఈ చర్యలు తీసుకుంటున్నామని గ్రామస్థులు సహకరించాలన్నారు. ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ నాగేశ్వరరావు, కార్యదర్శి వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

మీ ఇంటికి - మీ భూమి'ని సద్వినియోగం చేసుకోవాలి

కోలవెన్ను (కంకిపాడు): రెవెన్యూ సేవలను ప్రజలు, రైతులకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎల్లారావు అన్నారు. కోలవెన్నులో మంగళవారం గ్రామ సభ జరిగింది. రైతుల సమస్యలపై అర్జీలు స్వీకరించి తక్షణ పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగల్, వన్ బీలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఆట, పాటలతో మానసిక ఉల్లాసం

ముస్తాబాద(గన్నరం) : ఆట పాటలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలకు ఆట పరికరాలను అందజేస్తుందని హెచ్ఎం తోటమోజెస్ అన్నారు. ముస్తాబాద ఆర్సీఎం పాఠశాలకు మంగళవారం విద్యా వనరుల కేంద్రం ద్వారా ఆట పరికరాలను అందజేశారు. హెచ్ఎం మాట్లాడుతూ ఆట,పాటలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.


ఆట పరికరాలను అందజేస్తున్న హెచ్ఎం

ఉన్నత శిఖరాలే లక్ష్యంగా చదవాలి

ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు


పార్థుని సత్కరిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు

గన్నవరం : ఉన్నత శిఖరాలే లక్ష్యంగా చదవాలని ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు అన్నారు. స్థానిక వివిఎస్ సెయింట్‌జాన్స్ హైస్కూల్‌లో మంగళవారం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అ గ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్) పీజీ ప్రవేశపరీక్షలో జాతీయ స్థాయిలో 51వ ర్యాంకు సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి గరిమెళ్ల పార్థుని ఘనం గా సత్కరించారు. తొలుత ప్రిన్సిపాల్ కార్యాలయం నుండి సంప్రదాయంగా మేళతాళాలతో సత్కారం సభ వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపాల్ బ్రదర్ బాలశౌరి అధ్యక్షత వహించారు. బసవరావు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులకు సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు గుర్తింపు వస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, పట్టుదల ప్రణాళిక ఉండాలన్నారు. అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. కష్టపడి చదివాకంటే విష్టపడి చదవాలన్నారు. ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ మాట్లాడుతూ రాష్ట్రంమొత్తంలో పార్థు ర్యాంకు సాధించి రాష్ట్ర ఖ్యాతిని పెంచారన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యావంతు లను ఆదర్శంగా తీసుకుని చదువులో ముందుకు సాగాలన్నారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్, రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ ఎం.విజయ్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ వడ్లమూడి సుబ్బారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి వల్లభనేని మురళీమోహన్, పిచ్చియ్య, రామచంద్రరావు, రమణమూర్తి, తల్లిదండ్రులు గరిమెళ్ళ నాగేశ్వరావు, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో ఇందిరా ప్రియదర్శిని

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

మాదలవారిగూడెం(గన్నవరం) : ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా చేయాలని ఎంపీడీవో యండ్లమూరి ఇందిరా ప్రియదర్శిని అన్నారు. మండల పరిధిలోని మాదలవారిగూడెంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ జరిగింది. దీనికి ఏఈ సాయిబాబు అధ్యక్షత వహించారు. లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు.కొత్త దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహాలకు రూ.1.50 లక్షలు పీఎంవై పథకం ద్వారా రూ.2లక్షలు ఇవ్వటం జరుగుతుందన్నారు. అయితే గృహ నిర్మాణంలో ఈ రెండిటి మధ్య వ్యత్యాసం ఉంటుందని వివరించారు. ప్రజాసాధికార సర్వే సందర్భంగా గ్రామంలో ఇళ్లు లేని వారి వివరాలు ప్రభుత్వం పంపించిందన్నారు. సర్పంచ్ మాదల శివరాణి, ఎంపీటీసీ సభ్యుడు బెజవాడ తాతబ్బాయి, రామినేని బసవపూర్ణయ్య, కార్యదర్శి నామేశ్వరరావు పాల్గొన్నారు.


ఆక్రమించి పూడుస్తున్న పంట కాల్వ

కనుమరుగవుతున్న పంట కాల్వ

ముస్తాబాద(గన్నవరం) : మండల పరిధిలోని ముస్తాబాదలో సర్వే నెంబర్ 417,418,లో ఉన్న 30లింకుల పంట కాల్వ కనుమరుగవుతోంది. ఈ పంట కాల్వకు పెద్ద చెరువు నీరు వస్తుంది. కాలువ ద్వారా మాలకుంట, శంకర కుంటలకు నీరు చేరుతుంది. అయితే అధికారుల నిర్లక్ష్యం వలన పంట కాల్వ కాలక్రమేణా పూడుకుపోతూ వచ్చింది. దీంతో కిందకు నీరు పారేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇటీవల కాల్వ పక్కన రైతులు కాల్వను ఆక్రమించి రోడ్డు వేయాలని ప్రయత్నించారు. పక్కన ఉన్న రైతులు, గ్రామస్థులు ఇన్‌ఛార్జి తహసీల్దార్ ముత్యాల శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. కాల్వ పనులను ఎక్స్‌కవేటర్‌తో చేస్తుండగా రెవెన్యూ సిబ్బంది వచ్చి అడ్డుకున్నారు. సర్వే జరిపేంత వరకూ పనులు చేయవద్దని సూచించారు. పెద్ద చెరువులో నీరు పుష్కలంగా ఉండటంతో దిగువ కుంటలను త్వరితగతిన నింపేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. పంట కాల్వను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచి అన్యక్రాంతం కాకుండా చూడాలని రెవెన్యూ అధికారులను కోరుతున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే

మాచవరం : విద్యుత్ మరమ్మతుల సందర్భంగా బుధవారం ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం మూడు గంటల వరకు కరెన్సీనగర్, రామవరప్పాడు, ఓం నమశివాయ వీధి, కృష్ణా ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎఈ పరమేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీపీ కవిత

దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గన్నవరం : ఆర్థిక ఇబ్బందుల వలన చదువులకు ఏ ఒక్కరూ దూరం కాకూడదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే వంశీ ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఎంపీపీ ప ట్రా కవిత అన్నారు. స్థానిక వల్లభనేని అరుణా మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రసాదంపాడుకు చెందిన ప్రేమ్‌చంద్, అభిషేక్‌ల చదువుల నిమిత్తం రూ.10వేలను వారి తల్లి జయశ్రీకి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దాతల సాయాన్ని సద్వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కుల, మత రాజకీయాలకు సంబంధం లేకుండా ఆర్థిక సహాయాలను అందజేయటం జరుగుతుందని చెప్పారు. టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్, అల్లాపురం సర్పంచ్ అనగాని రవి, ఉంగుటూరు వైస్ ఎంపీపీ ఏ.సింహాచలం, మెండెం రాంబాబు, చింతల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఆనందపురంలో వ్యాక్సిన్ వేయడాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ

15 ఏళ్లలోపు వారికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలి

ఉంగుటూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌ను 15ఏళ్లలోపు ప్రతి ఒక్కరికి వేయాలని ఎంపీపీ గుదె ఇందిర అన్నారు. ఆనందపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయడాన్ని మంగళవారం ఎంపీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిది నెలల పిల్లల దగ్గర నుంచి 15సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న తుమ్మల జగదీష్

పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కృషి

కోలవెన్ను (కంకిపాడు): పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కోలవెన్ను నీటి సంఘం అధ్యక్షుడు తుమ్మల జగదీష్ అన్నారు. కోలవెన్నులో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సుమారు 400 మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. వెలుగు అధికారులు మొక్కలు నాటి వదిలేయటం కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు కూ డా చేపట్టాలని సూచించారు. వీవోఏలు ఎస్.రమాదేవి, జి.రజని, వి.ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కాదు.. ఆత్మహత్యాయత్నం

కంకిపాడు: వివాహేతర సంబంధం నేపథ్యంలో వ్యక్తిపై జరిగినది హత్యాయత్నం కాదని, ఆత్మహత్యాయత్నమని ఎస్సై హనీష్ బాబు చెప్పారు. హత్యాయత్నం జరిగినట్లు ఓ వ్యక్తి సోమవారం రాత్రి స్థానిక పోలీసులను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై తూర్పు జోన్ ఏసీపీ విజయభాస్కర్, ఎస్సై హనీష్ బాబు మంగళవారం దర్యాప్తు చేపట్టారు. లాకు రోడ్డులోని సుబ్రహ్మణ్యంతో వివాహేతర సంబంధం కలిగిన మహిళ ఇంటికి వెళ్లి విచారించారు. సోమవారం సాయంత్రం సుబ్రహ్మణ్యం చింత చెట్టు సెంటర్‌లో మహిళ వద్దకు వెళ్తుండగా స్థానిక మహిళలు అడ్డుకున్నారు. దీంతో అతను వాగ్వాదానికి దిగాడు. ఇంతలో అక్కడికి చేరుకున్న పలువురు అతన్ని మందలించి పంపించి చేశారు. మద్యం మత్తులో ఉన్న సుబ్రహ్మణ్యం ఓ దుకాణంలో కత్తి కొనుగోలు చేసి పొడుచుకున్నాడు. తనపై హత్యాయత్నం చేశారని, మహిళ వద్దకు వెళ్లకుండా అడ్డుకున్న వారిపై కేసు నమోదు చేయించేందుకు ప్రయత్నించాడు. సంఘటన జరిగిన ప్రదేశంలో ముగ్గురు ప్రత్యక్ష సాక్షులను విచారించగా, మద్యం మత్తులో కావాలనే కత్తితో పొడుచుకున్నాడని చెప్పారు.

కలుపు మొక్కలు నివారించాలి

గంగూరు/కానూరు (పెనమలూరు): కలుపు మొక్కలు పంట మొక్కలతో పోటీపడి పోషకాలను లాగేసుకోవడంతో దిగుబడులు తగ్గిపోతాయని, అందువల్ల రైతులు కలుపు నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణాధికారి ఎం.డి. షరీఫ్ సూచించారు. గంగూరు, కానూరు గ్రామాల్లో రైతులకు క్షేత్రస్థాయిలో మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుపు మొక్కల వల్ల పైరుకు నష్టం లేకుండా ఉండాలంటే పంట కాలంలో మొదటి 1/3 వంతు పంటకాలం కలుపు లేకుండా చూడాలన్నారు. ఎక్కువ కాలం పొలంలో కలుపు సమస్య ఉంటే దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందన్నారు. కలుపు మొక్కలు వివిధ రకాల చీడపీడలను ఆక్రమిస్తాయని, ప్రస్తుతం రసాయనాలతో కలుపు నిర్మూలన ఉత్తమమన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న విస్తరణాధికారి షరీఫ్

విద్యా సంస్థల బంద్ రేపు

ఉయ్యూరు: విద్యారంగంపై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ పరం చేసేందుకు పూనుకుందని ఆరోపించారు. విద్యను అంగడి సరకుగా మార్చేసిందని, ఈ విధానాన్ని నిరసిస్తూ పాఠశాలల బంద్ చేపట్టామన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు చేయడం బాధాకరమని, తెలుగు అందని ద్రాక్షగా మారుతుందన్నారు.



బస్ పాస్‌లు అందజేస్తున్న రోటరీ కౌన్సిలర్ వెంకటేశ్వరరావు

500 మంది విద్యార్థులకు బస్‌పాస్‌లు

ఉయ్యూరు: ప్రభుత్వ పాఠశాలల్లో 500 మంది విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా బస్‌పాస్‌లు అందజేశారు. రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్లబ్ కౌన్సిలర్ జి.వెంకటేశ్వరరావు పాస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు బస్‌పాస్‌లు ఇచ్చేందుకు అవసరమైన రూ.20,000 ఆర్టీసీకి అందించామన్నారు. గత ఐదేళ్లుగా ఆర్థిక సాయంతో విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామన్నారు. కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని విద్యార్థులకు సూచించారు. క్లబ్ అధ్యక్షుడు సంపత్‌కుమార్, ఉయ్యూరు డిపో మేనేజర్ రత్నకుమార్, అసిస్టెంట్ మేనేజర్ అప్పాజీ. రోటరీ కార్యదర్శి అనీస్, కొండలు, అప్పిరెడ్డి పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న విస్తరణాధికారి షరీఫ్

కలుపు మొక్కలు నివారించాలి

గంగూరు/కానూరు (పెనమలూరు): కలుపు మొక్కలు పంట మొక్కలతో పోటీపడి పోషకాలను లాగేసుకోవడంతో దిగుబడులు తగ్గిపోతాయని, అందువల్ల రైతులు కలుపు నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణాధికారి ఎం.డి. షరీఫ్ సూచించారు. గంగూరు, కానూరు గ్రామాల్లో రైతులకు క్షేత్రస్థాయిలో మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుపు మొక్కల వల్ల పైరుకు నష్టం లేకుండా ఉండాలంటే పంట కాలంలో మొదటి 1/3 వంతు పంటకాలం కలుపు లేకుండా చూడాలన్నారు. ఎక్కువ కాలం పొలంలో కలుపు సమస్య ఉంటే దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందన్నారు. కలుపు మొక్కలు వివిధ రకాల చీడపీడలను ఆక్రమిస్తాయని, ప్రస్తుతం రసాయనాలతో కలుపు నిర్మూలన ఉత్తమమన్నారు.



లాడ్జిల యజమానులతో మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

అసాంఘిక కార్యకలాపాలు జరిగితే చర్యలు
లాడ్జిల యజమానులకు సీఐ హెచ్చరిక

ఉయ్యూరు: లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక కార్యక్రమాలు జరిగితే యజమానులపై చర్యలు తప్పవని సీఐ సత్యనారాయణ హెచ్చరించారు. పట్టణంలోని లాడ్జి యజమానులతో మంగళవారం సమావేశం జరి గింది. లాడ్జి గదుల్లో పేకాట, ఇతర అసాం ఘిక కార్యకలాపాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాని సూచించారు. గదుల్లో పట్టుబడ్డవారితోపాటు యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై రాంబాబు పలు సూచనలు చేశారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్



కోలవెన్నులో అర్జీలను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఎల్లారావు

భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

అధికారులకు ఎమ్మెల్సీ వైవీబీ సూచన

ఉయ్యూరు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అధికారులకు సూచించారు. స్థానిక ఆర్ అండ్ బీ బంగళా ఆవరణలో మంగళవారం గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డులు, 1బి, అడంగల్‌లో తప్పులు సరిచేసుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేర్పులు, మార్పుల కోసం వచ్చే వారిని తిప్పకుండా సాధ్యమైనంత త్వరగా పనులు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలి

మద్యం బెల్టు షాపులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, గ్రామాల్లో బెల్టు షాపులు నడుపుతుంటే చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. తహసీల్దార్ ఆర్.వి.వి.రోహిణీదేవి, ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

గంగూరులో రైతుల నుంచి స్పందన

గంగూరు (పెనమలూరు): గంగూరు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభకు రైతుల నుంచి మంచి స్పందన లభించింది. 58 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. నలుగురు రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించారు. అడంగల్‌లో మార్పులు, చేర్పులు చేయించుకున్నారు.

కొందరు రైతులు తమ పంట పొలాల్లో సర్వే జరిపించమని దరఖాస్తు చేసుకున్నా నేటికీ జరగలేదని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన దరఖాస్తులు స్వీకరించి నమోదు చేయించారు. వారం రోజుల్లో భూములు సర్వే చేయిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. సర్పంచ్ నందేటి దేవమణి, ఎంపీటీసీ సభ్యురాలు ప్యారీ లతీఫ్, ఎంపీడీవో విమాదేవి పాల్గొన్నారు.

'మీ ఇంటికి - మీ భూమి'ని సద్వినియోగం చేసుకోవాలి

కోలవెన్ను (కంకిపాడు): రెవెన్యూ సేవలను ప్రజలు, రైతులకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎల్లారావు అన్నారు.

కోలవెన్నులో మంగళవారం గ్రామ సభ జరిగింది. రైతుల సమస్యలపై అర్జీలు స్వీకరిం చి తక్షణ పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగల్, వన్ బీలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉప సర్పంచ్ నక్కా శ్రీనివాసరావు, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సురేష్, ఈవో షహీద్, వీఆర్వో ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

200 మందికి ఉచిత వైద్య పరీక్షలు



ఉయ్యూరు: స్థానిక ఉర్దూ స్కూల్ ఆవరణలో యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు, లతా డయాబెటిక్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వ హించారు. 200 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అంద జేశారు. ఈ సందర్భంగా డెంగ్యూ వ్యాధి లక్షణాలను వివరించి నివారణకు హోమియో మందులు పంపిణీ చేశారు. షుగర్ వ్యాధి వచ్చేం దుకు కారణాలు తెలియజేసి తీసుకోవలసిన జాగ్రత్తలు డాక్టర్ లత వివరించారు. హెచ్ఎం షేక్ సిలార్, సులేమాన్, దుర్గారావు పాల్గొన్నారు.



కానూరులో 150 మందికి..

కానూరు (పెనమలూరు రూరల్): కానూరులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 150 మందికి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు దోనేపూడి రవి కిరణ్, జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, అంగిరేకుల మురళి, బన్నీ పాల్గొన్నారు.

వస్త్ర వ్యాపారిపై దాడి

పెదపులిపాక (పెనమలూరు): తనపై దొంగతనం అంటగట్టి దాడి చేసినట్లు వస్త్ర వ్యాపారి పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. బందరు సమీపంలోని పెడన ప్రాంతానికి చెందిన పోలవరపు సురేష్ కలంకారి వస్త్రాలను గ్రామాల్లో విక్రయిస్తుంటాడు. పెదపులిపాకలో రేవు వద్ద కూర్చొని వస్త్రాలు విక్రయిస్తుండగా అదే ప్రాంతానికి చెందిన అనీల్ గ్రామంలో టైర్లు చోరీ అవుతున్నాయని అందుకు నువ్వే కారణమని సురేష్‌పై దాడి చేశాడు.

కొడుకు అవినీతితోనే వార్డు సభ్యురాలి రాజీనామా

గోసాల (పెనమలూరు): గోసాల పంచాయతీ మూడవ వార్డు సభ్యురాలు పోలవరపు రాజ్యలక్ష్మి రాజీనామాకు ఆమె కుమారుడు అవినీతే కారణమని టీడీపీ నాయకులు విమర్శించారు. పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ నేతలు మంగళవారం మాట్లాడుతూ గోసాలలో టీడీపీ నాయకులు ఒంటెత్తుపోకడలు పోవడం లేదని పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాజ్యలక్ష్మి కొడుకు పోలవరపు రవి వైసీపీ గ్రామ అధ్యక్షుడిగా ఉంటూ కౌలు రైతులకు రుణాలు ఇప్పించడంలో బినామీ పేర్లతో అవినీతికి పాల్పడ్డారన్నారు. ఈ విషయాన్ని టీడీపీ నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళితే విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ విచారణలో 50కి పైగా బోగస్ పేర్లతో రాజ్యలక్ష్మి కొడుకు సొమ్ము చేసుకున్నట్లు తేలిందన్నారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి పార్టీకి, వార్డు సభ్యురాలి పదవికి రాజీనామా చేశారని ఆరోపించారు. టీడీపీ నేతలపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో ఎంపీపీ బొర్రా కనక దుర్గ, జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కోయా ఆనందప్రసాద్, సర్పంచ్ చోడవరపు సుజాత, గ్రామ అధ్యక్షుడు కోనేరు వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ కోనేరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక లోడింగ్, రవాణా చార్జీలు ఇవే!

పెనమలూరు: ఉచిత ఇసుక పథకంలో లోడింగ్, రవాణా చార్జీలు నిర్ణయిం చినట్లు తహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు. అధిక ధరలు వసూలు చేస్తే ట్రాక్టర్, లారీల యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాక్టర్ ఒక యూనిట్ లోడింగ్‌కు రూ.400, ఐదు కిలోమీటర్లకు రవాణా చార్జీ రూ.440 చొప్పున, 10 కిలోమీటర్ల దూరమైతే రూ.1060 చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. లారీకి అయితే లోడింగ్ ఖర్చు 800, ఐదు కిలోమీటర్లకు రవాణా చార్జీ రూ.1100 చొప్పున మొత్తం రూ.1900 చెల్లించాలన్నారు. లారీ పది కిలోమీటర్ల దూరమైతే రూ.1900 చెల్లించాలన్నారు. ఇంతకన్నా అధిక ధరలు వసూళ్లు చేస్తే వెంటనే సీఐ 0866 - 2582433, తహసీల్దార్ 98499 04001, ఎంపీడీవో 91000 84670 నంబ ర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కానూరులో వాచ్‌మన్ అనుమానాస్పద మృతి



కానూరు (పెనమలూరు): కానూరులో ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మన్ మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తాడిగడప పద్మజానగర్ కాలనీకి చెందిన ఆగూరి లక్ష్మణరావు (46) స్థానిక అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. అతనికి మద్యం తాగే అలవాటు ఉందని, సోమవారం రాత్రి ఇంటి నుంచి సైకిల్‌పై వెళ్లాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కేసీపీ కాలనీ పక్కన విగతజీవుడై ఉన్నాడు. పక్కన సైకిల్, చెప్పులు ఉన్నాయి. మద్యం అధికంగా తాగి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేశారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరి

పునాదిపాడు (కంకిపాడు): తట్టు, పొంగు వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించుకునేందుకు ఎమ్మార్ వ్యాక్సిన్‌ను తప్పని సరిగా వేయించుకోవాలని సర్పం చ్ జంపని వెంకటేశ్వరరావు అన్నారు. పునాదిపాడు జడ్పీ హైస్కూల్‌లో సు మారు 600 మంది విద్యార్థులకు మంగళవారం ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. హెచ్ ఎం పద్మలత, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మద్దుల గోవిందరావు, ఉపాధ్యా యులు పిడికిటి రామకోటేశ్వరరావు, నరేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పాత భవనాల తొలగింపునకు వేలం

పునాదిపాడు (కంకిపాడు): పునాదిపాడు జడ్పీ హైస్కూల్ ఆవరణలో పాత భవనాలకు మంగళవారం వేలం పాట నిర్వహించారు. భవనాలు శిథిలావస్థకు చే రడంతో కొత్త భవనాలు నిర్మించారు. గత 17 ఏళ్లుగా పాత భవనాలను తొలగించేందుకు జడ్పీ అధికారులు అనుమతులు ఇవ్వలేదు. ఇటీవల జడ్పీ చైర్‌పర్సన్ అను రాధ పాఠశాలను రెండు సార్లు తనిఖీ చేయగా, శిథిలా వస్థకు చేరిన భవనాలను తొలగించాలని ఉపాధ్యా యులు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె పాత భవనాలు తొలగించేందుకు అనుమతులు మంజూరు చేశారు. దీంతో ఇంజనీరింగ్ విభాగం వారి అంచనా మేరకు ప్రభుత్వ ధర రూ.3,65,419గా ప్రకటిం చారు. వేలం పాటలో విజయవాడ తదితర ప్రాంతాల నుంచి సుమారు 29 మంది పాల్గొన్నారు. రూ.3.82 లక్షలకు నగరానికి చెందిన జప్పా ర్ దక్కించుకున్నాడు. హెచ్‌ఎం పద్మలత, సర్పంచ్ జంపని వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పిడికిటి రామకోటేశ్వరరావు, నరేంద్ర ప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.



వేలం పాట నిర్వహిస్తున్న హెచ్‌ఎం పద్మలత

పాటదారుల మిలాఖత్

జడ్పీ హైస్కూల్ పాత భవనాల తొలగింపు వేలం పాటలో పాట దారులు మిలాఖత్ అయ్యారన్న అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. సుమారు 80 మందికిపైగా పాటలో పాల్గొనేందుకు రాగా కేవలం 29 మంది మాత్రమే దరావత్తు చెల్లించారు. ఆ 29 మంది కూడా నామమాత్రంగా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పంచకర్ల రంగారావు

రైతులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి

నేటి నుంచి వారం రోజులు ఆందోళనలు

కంకిపాడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు, కౌలు రైతు వ్యతిరేక వి ధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవ సరం ఉందని కౌలు రైతు సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు పంచకర్ల రంగారావు అన్నారు. స్థానిక మండేపూడి నాగభూషణ్ రెడ్డి భవ న్‌లో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కంటి తుడుపు చర్యగా కమిషన్లను నియ మించడం, అమలు చేయకుండా కాలయా పన చేయటం ప్రభుత్వాలకు పరిపాటిగా మా రిందన్నారు. ప్రభుత్వం నియమించిన స్వామి నాథన్ కమిషన్ సిఫార్సులు తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరకొర రైతు రుణ మాఫీతో అటు రైతులకు ఇటు కౌలు రైతులకు ఒరిగిందేమీలేదని వాపోయారు. సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వమే బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 9 నుంచి వారం రోజులపాటు ఆందో ళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కౌలు రైతు సంఘం ప్రతినిధులు వి.శివశం కర్, రైతు సంఘం మండల కార్యదర్శి తాడంకి నరేష్, ఈడా కోటేశ్వరరావు, వేమూరి నాగేశ్వ రరావు, వై.డాంగియా, వై.నాగేశ్వరరావు, వి. జాన్ మోజెస్, కె.వెంకటరమణ పాల్గొన్నారు.

హత్యాయత్నం కాదు.. ఆత్మహత్యాయత్నం

కంకిపాడు: వివాహేతర సంబంధం నేప థ్యంలో వ్యక్తిపై జరిగినది హత్యాయత్నం కాద ని, ఆత్మహత్యాయత్నమని ఎస్సై హనీష్ బాబు చెప్పారు. హత్యాయత్నం జరిగినట్టు ఓ వ్యక్తి సోమవారం రాత్రి స్థానిక పోలీసులను ఆశ్ర యించిన సంగతి తెలిసిందే. దీనిపై తూర్పు జోన్ ఏసీపీ విజయభాస్కర్, ఎస్సై హనీష్ బాబు మంగళవారం దర్యాప్తు చేపట్టారు. లాకు రోడ్డులోని సుబ్రహ్మణ్యంతో వివాహేతర సం బంధం కలిగిన మహిళ ఇంటికి వెళ్లి విచారిం చారు. సోమవారం సాయంత్రం సుబ్రహ్మణ్యం చింత చెట్టు సెంటర్‌లో మహిళ వద్దకు వెళ్తుం డగా స్థానిక మహిళలు అడ్డుకున్నారు. దీంతో అతను వాగ్వాదానికి దిగాడు. ఇంతలో అక్కడికి చేరుకున్న పలువురు అతన్ని మందలించి పంపించివేశారు. మద్యం మత్తులో ఉన్న సుబ్ర హ్మణ్యం ఓ దుకాణంలో కత్తి కొనుగోలు చేసి పొడుచుకున్నాడు. తనపై హత్యాయత్నం చేశారని, మహిళ వద్దకు వెళ్లకుండా అడ్డుకు న్న వారిపై కేసు నమోదు చే యించేందుకు ప్రయత్నించాడు. సంఘటన జరిగిన ప్రదే శంలో ముగ్గురు ప్రత్యక్ష సాక్షుల ను విచారిం చగా, మద్యం మత్తులో ఉన్న సుబ్రహ్మణ్యం కావాలనే కత్తితో పొడుచుకున్నాడని చెప్పారు.

పాము కాటుతో పశు పోషకుడు మృతి

యనమలకుదురు (పెనమలూరు): పాము కాటుతో పశు పోషకుడు మృతి చెందాడు. యనమలకుదురుకు చెందిన బొబ్బి లి సూరిబాబు గేదెలను మేపేందుకు కృష్ణా న దికి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో పాము కరిచింది. తీవ్ర అస్వస్థ తకు గురైన సూరిబాబు ఇంటికి సమీపంలో సరగలు కక్కుతూ మృతి చెందాడు. మృతుడు తండ్రి నాగభూషణం ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 8 మందికి జైలు

ఉయ్యూరు: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ ఎని మిది మందికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీకాంత్ మంగళవారం తీర్పుచెప్పారు. వీరిలో ఐదుగు రికి రెండు రోజులు, ఇద్దరికి మూడు రోజులు, ఒకరికి ఒకరోజు జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.2 వేలు చొప్పున జరిమానా విధించారు. సీఐ సత్యనారాయణ, పట్టణ ఎస్సై ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో ఎనిమిది మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.

నంద్యాలలో టీడీపీ అధికార దుర్వినియోగం

కంకిపాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అధికార దుర్వినియో గానికి పాల్పడుతుందని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బండి నాంచా రయ్య అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఉప ఎన్నికల్లో టీడీపీ కుట్రలు, కుతంత్రాలు చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఓటమి భయం తో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహనరెడ్డి నామినేషన్‌లో కూడా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకులు మాదు వసంతరావు, మేడంద్రావు కుటుంబరావు, బాకి బాబు తదితరులు పాల్గొన్నారు.

అకౌంట్‌లో నగదు మాయంపై ఫిర్యాదు

పోరంకి (పెనమలూరు): బ్యాంక్ అకౌంట్‌లో నగదు మాయ మైనట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోరంకికి చెందిన యడ్లపల్లి రాజేశ్వరరావుకు ఓ వ్యక్తి ఫోన్ చేసి మీ అకౌంట్ లాక్ అయింది. లాక్ తీసేందుకు మీ ఆధార్, ఏటీఎం నంబర్లు చెప్పాలని కోరాడు. దీంతో రాజేశ్వరరావు అజ్ఞాత వ్యక్తికి వివరాలు తెలిపాడు. అనంతరం అనుమానం వచ్చి సమీపంలోని ఏటీఎంకు వెళ్లి చెక్ చేసుకోగా రూ.35 వేలు డ్రా అయ్యాయి. దీంతో బాధితుడు పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మొక్కలు నాటుతున్న తుమ్మల జగదీష్

పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కృషి

కోలవెన్ను (కంకిపాడు): పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కోలవెన్ను నీటి సంఘం అధ్యక్షుడు తుమ్మల జగదీష్ అన్నారు. కోలవెన్నులో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సు మారు 400 మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. వెలుగు అధికారులు మొక్కలు నాటి వదిలేయటం కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు కూ డా చేపట్టాలని సూచించారు. వీవోఏలు ఎస్.రమాదేవి, జి.రజని, వి.ప్రస న్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ దాసరి వాణి

అభివృద్ధిలో గొల్లగూడెం ముందంజ

గొల్లగూడెం (కంకిపాడు): స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సహకారంతో అభివృద్ధిలో గొల్లగూడెం ముందంజలో ఉందని స ర్పంచ్ దాసరి వాణి అన్నారు. 14వ ఆర్థిక సంఘం, ఎన్‌ఆర్‌ఈ జీఎస్ మ్యాచింగ్ గ్రాంట్ రూ.5.50 లక్షలతో రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క గొల్లగూడెం అభివృద్ధికి రూ.1.75 కోట్లు మంజూరు చేయటం హర్షణీయమ న్నారు. ఎంపీటీసీ సభ్యుడు బండి సోమేశ్వరరావు, కోలవెన్ను నీటి సంఘం అధ్యక్షుడు తుమ్మల జగదీష్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పులి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ రత్నశ్రీ

కలుపు మొక్కల నివారణపై అవగాహన

మంతెన (కంకిపాడు): కలుపు మొక్కల వల్ల కలిగే నష్టా లను సకాలంలో గుర్తించి వాటి నివారణకు తక్షణ చర్యలు చే పట్టాలని రైతు శిక్షణా కేంద్రం ఏడీఏ రత్నశ్రీ చెప్పారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కలుపు మొక్కల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కలుపు మొక్కలు గాలి, నీరు పోషకాల కోసం పైరుతో పోటీ పడటం వల్ల దిగుబడులు తగ్గిపోతాయన్నారు. సమగ్ర కలుపు యాజమాన్య పద్ధతులతో నివారించవచ్చన్నారు. సర్పంచ్ వెం కయ్య, విస్తరణాధికారి సూర్యభవాని, ఎంపీఈవోలు రాంబాబు, అఖిల తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో మసీదు విషయం తేల్చాలి

ఈడుపుగల్లు (కంకిపాడు): ఈడుపుగల్లు మసీదు సమ స్య శుక్రవారం నాటికి తేల్చకుంటే ముస్లింల సత్తా ఏమిటో చూ పిస్తామని ఈడుపుగల్లు సర్పంచ్ షేక్ మాబు సుభాని హె చ్చరించారు. స్థానిక ఎస్‌జీవీఎస్ కల్యాణ మండపంలో మంగళ వారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముస్లింలంటే అధికారులకు చిన్నచూపన్నారు. రోడ్డు అభివృద్ధికి మసీదును తొలగించేందుకు తాము సానుకూలంగా సిద్ధమయ్యామన్నారు. అర్ధరాత్రి అక్రమంగా మసీదు తొలగిం చాల్సిన అవసరమేమిటని ప్రశ్నించారు. మసీదులో ఉన్న పవి త్ర గ్రంథాలను పోలీసుల సాయంతో తొలగించటం ముస్లిం లను అవమానపర్చటమేనన్నారు. మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ సిద్దయ్య, షేక్ గూడ్ సాహెబ్, అహ్మద్ బేక్, ఎంఐఎం నగర అధ్యక్షుడు షేక్ అల్తాఫ్, షేక్ బాషా పాల్గొన్నారు.

మనోభావాలు దెబ్బతిన్నాయి

కంకిపాడు: అక్రమంగా అర్ధరాత్రి మసీదు తొలగింపుతో ముస్లింల మనోభావాలు దెబ్బతిన్నాయని వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి షేక్ చిన్నా అన్నారు. స్థానిక విలే కరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ వంద సంవత్స రాల చరిత్ర కలిగిన మసీదును తొలగించినా ఎమ్మెల్యే బోడె ప్ర సాద్, ఎంపీ కొనకళ్ల నారాయణ సంఘటనా స్థలానికి రాకపో వడం దురదృష్టకరమన్నారు. ముస్లింల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈడుపుగల్లు మసీదుకు అవసరమైన స్థలాన్ని, నిర్మాణానికి అ వసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ బుధవారం నగరంలో జరిగే పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న బుధవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

కొండప్రాంతంలో మెట్లు, కాల్వలు ధ్వంసం



మణిమ్మ బడ్డీ కొట్టు కొండప్రాంతంలో మెట్లమార్గం తీరిలా



శిథిలావస్థలో డ్రెయిన్లు

మెట్లు, కాల్వలు ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే వారే లేరు. 33వ డివిజన్ పరిధిలోని మణిమ్మ బడ్డి కొట్టు నుంచి కొండపైకి వెళ్లే దారిలో మెట్లు, డ్రెయిన్లు అధ్వానంగా కనిపిస్తున్నాయి. వీటిని నిర్మించి చాలాకాలం కావడం, ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో మెట్లు ధ్వంసమై ఆకారం కోల్పోతున్నాయి. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు. కొండపై నిర్మించిన సైడ్‌డ్రెయిన్ల గోడలు పగిలిపోయాయి. కొన్నిచోట్ల కాల్వలు బీటలు వారాయి. మురుగు మెట్లమార్గంపై చేరుతోంది. దీంతో మెట్లపై పాకుడు పట్టి కనిపిస్తోంది. వీటిపై నుంచి నడిస్తే జారిపడటమే. మెట్లపైకి వస్తున్న మురుగునీరు కొన్నిచోట్ల స్థానికుల ఇళ్లలోకి రావడంతో వారు అవస్థ పడుతున్నారు. ఇక్కడి ఇబ్బందులను స్థానిక కార్పొరేటర్‌కు వివరిస్తే కాలం గడుపుతున్నారని కొండప్రాంతవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మెట్లు, డ్రెయిన్లకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

-కబేళా

ముగిసిన వెంకన్న పవిత్రోత్సవాలు

వన్‌టౌన్ : బ్రాహ్మణ వీధిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 5 నుంచి మొదలైన భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి వార్షిక పవిత్రోత్సవాలు మంగళవారం పూర్ణాహుతితో ముగిశాయి. ఆలయ ప్రధాన అర్చకుడు పి.శ్రీరామచంద్రమూర్తి (రాము) ఆధ్వర్యాన ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ఆలయ సంప్రోక్షణ తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.హేమలతా దేవి, ఆలయ కమిటీ చైర్మన్ జి.రాము, ధర్మకర్త జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ కార్యాలయం ప్రారంభం

చిట్టినగర్ : వించిపేట గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నగర మైనార్టీ సెల్ కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్సీ కార్యాలయ ఇన్‌చార్జ్ రవీంద్ర ప్రారంభించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని రవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో నగర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాషి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'మహంకాళమ్మ'.. మురుగు సమస్య తీర్చేదెవరమ్మా..!



అసలే పేటను మురుగు సమస్యలు వెంటాడుతున్నాయి. ఇప్పుడు వానలు కురుస్తున్నాయి. మహంకాళమ్మ గుడి రోడ్డులో కాల్వలు లేవు. ఇక్కడ రైలు పట్టాలకు సమీపంలో ఇళ్లను ఆనుకుంటూ కాల్వ వెళ్తుంది. ఇక్కడ పూర్తిస్థాయిలో కాల్వ నిర్మించలేదు. మురుగు ముందుకు కదలడం లేదు. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. జ్వరాల బారిన పడతామేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

-పాతరాజరాజేశ్వరిపేట

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు : డీసీపీ

వన్‌టౌన్ :
నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీసీపీ క్రాంతిరాణాటాటా హెచ్చరించారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం సాయంత్రం డీసీపీ వన్‌టౌన్, కొత్తపేట, భవానీపురం, ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్ల పరిధిలో ఉన్న సుమారు 80 మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆయన నేరాలు మానేసిన వారిని, నేరస్తుల వివరాలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ దొంగతనాలకు పాల్పడకుండా కష్టపడి పనిచేస్తూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్నారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ నిఘా ఉంటుందని హెచ్చరించారు. చోరీలకు పాల్పడినట్లు, లేక ప్రయత్నిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. దొంగతనాలు మాని కష్టపడి పని చేస్తున్న వారిపై కేసులు తొలగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ ఏసీపీ జి.రామకృష్ణ, సీఐలు డి.కాశీవిశ్వనాథ్, దుర్గారావు, కె.శ్రీనివాసరావు, చవాన్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏడుగురు బైండోవర్

పాయకాపురం : అనుమానాస్పదంగా తిరుగుతున్న ఏడుగురు వ్యక్తులపై పాయకాపురం పోలీసులు మంగళవారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. స్టేషన్ పరిధిలోని వాంబేకాలనీ డిస్నీలాండ్, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, ఇతర ప్రాంతాల్లో స్థానిక పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో రాత్రిళ్లు అనుమానాస్పదంగా తిరుగుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాళ్లు తేలిన రోడ్లపై రాకపోకలు ఎలా..

కేదారేశ్వరపేట(పాతరాజరాజేశ్వరిపేట) : కేదారేశ్వరపేట నుంచి పెజ్జోనిపేటకు వెళ్లే రహదారి పూర్తిగా బాగో లేకపోవడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. మసీదు సెంటర్ సమీపంలోని ఈ రోడ్డు రెండు పేటలను కలుపుతుంది. పెజ్జోనిపేట వాసులు ఎర్రకట్ట వైపు వెళ్లాలంటే ఈదారిలోనే ప్రయాణిస్తారు. ఇటునుంచి పెజ్జోనిపేటలోకి వెళ్లాలంటే ఈ రూటునే ఉపయోగిస్తారు. ప్రస్తుతానికి రోడ్డు రాళ్లు తేలి గోతులమయంగా మారింది. వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు



పెజ్జోనిపేటకు వెళ్లే దారి గోతులమయం



క్వాంబే రోడ్డుపై తేలిన కంకర

స్పందించి బాగు చేయించాలని కోరుతున్నారు.

● **కబేళా :** క్వాంబే రోడ్డులో ప్రియదర్శిని కాలనీ ఎదురుగా రోడ్డుపై రాళ్లు తేలి కనిపిస్తున్నాయి. ఇటీవల ఈ ప్రాంతంలో యూజీడీ మ్యాన్‌హోల్ నిర్మాణ పనులు చేశారు. తర్వాత గోతులు పూడ్చారు. ఇటీవల కురిసిన వానలకు ఇక్కడ కుంగి గొయ్యి పడింది. ఆ ప్రాంతంలో నాలుగు రోజులు పనులు చేసి కంకర, డస్ట్ కలిపి గొయ్యి పూడ్చారు. తర్వాత కంకర రాళ్లు తేలాయి. వాహనాలు వెళ్లినప్పుడు అవి తగులుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

మసీదు కూల్చడం దారుణం

● **కార్పొరేటర్ షేక్ ఆసిఫ్**

చిట్టినగర్ : ఈడుపుగల్లులో రాత్రికి రాత్రే మసీదు కూల్చడం దారుణమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, కార్పొరేటర్ షేక్ ఆసిఫ్ అన్నారు. వించిపేటలోని కార్పొరేటర్ కార్యాలయంలో మంగళవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మసీదులను కూల్చి ముస్లింల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. హామీలను నెరవేర్చని సీఎం.. నంద్యాలలో ముస్లింలకు అది చేస్తా.. ఇది చెస్తానంటూ మోసపూరిత హామీలను ఇస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మాయమాటలను నమ్మే స్థితిలో నంద్యాల ఓటర్లు లేరని, టీడీపీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

14న భరతమాత పూజా దినోత్సవం

గాంధీనగర్ :
అమరావతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 14న భరతమాత పూజా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ నగర మాజీ అధ్యక్షుడు దాసం ఉమామహేశ్వరరాజు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ రోజు రాత్రి 9 నుంచి అర్ధరాత్రి 12.30 గంటల వరకు భారతమాతకు పూజలు, కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శారద కాలేజీ సమీపంలోని బీఆర్టీఎస్ రోడ్డులో కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

ఘనంగా వెంకన్న పుట్టినరోజు వేడుకలు



అన్నపూర్ణాదేవి స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, సామగ్రి ఇస్తున్న ఎమ్మెల్సీ వెంకన్న

చిట్టినగర్ :
పాతబస్తీ పలు ప్రాంతాల్లో మంగళవారం ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. పేదలకు చీరల పంపిణీ, విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ తదితర వస్తువులను పంపిణీ చేశారు. 34వ డివిజన్ కార్పొరేటర్ సుకాశి సరిత ఆధ్వర్యాన కొత్తపేట శ్రీనివాస్‌మహల్‌లో ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన కుటుంబ సమేతంగా పాల్గొని కేక్ కోశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలు దేవుళ్లతో సమానమని, తాను దత్తత తీసుకున్న పాఠశాల విద్యార్థుల మధ్య పుట్టిన రోజు కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏటా నోట్ బుక్స్, స్టేషనరీ, చెప్పులు తదితర వాటిని పంపిణీ చేస్తున్నాన్నారు. పలువురు టీడీపీ నేతలు, కార్పొరేటర్లు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు సుకాశి కిరణ్‌కుమార్, బూరా కనకరావు, యాది నాగేశ్వరరావు, సారేపల్లి రాధాకృష్ణ, పిళ్లా సుదర్శన్, గుర్రం కొండా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్ జంక్షన్‌లో..

చిట్టినగర్ జంక్షన్‌లో టీడీపీ నగర ఉపాధ్యక్షుడు పేరాబత్తుల రమణ ఆధ్వర్యాన పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఎమ్మెల్సీ కార్యాలయం ఇన్‌చార్జ్ రవీంద్ర కేక్ కోశారు. కార్యక్రమంలో నేతలు తంగిరాల కృప, ఉప్పాడి రాము, నమ్మి భాను ప్రకాష్, ఎస్.అశోక్‌కుమార్, బి.కృష్ణ, రాము, రాజా తదితరులు పాల్గొన్నారు

32వ డివిజన్‌లో..

32వ డివిజన్ కార్పొరేటర్ కొరికాని అనురాధ ఆధ్వర్యాన ఈద్గామహల్ రోడ్డు అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన వేడుకల్లో కేక్ కోసిన రవీంద్ర కార్యకర్తలకు పంచారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు కేక్‌లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

గాంధీబొమ్మ సెంటర్‌లో...

టీడీపీ మైనార్టీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి షేక్.హస్సేన్ బాషా(బాషి) ఆధ్వర్యాన వించిపేట గాంధీబొమ్మ సెంటర్‌లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కార్యాలయ ఇన్‌చార్జ్ కె.రవీంద్ర కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నేతలు సువ్వారి రాంబాబు, దారా సైదులు, బి.వెంకటేశ్వరరావు, సోమి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

● **పాతరాజరాజేశ్వరి పేట :** కంసాలిపేటలోని టీడీపీ కార్యాలయంలో బుద్దా వెంకన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ జయలక్ష్మి కేక్ కోసి చిన్నారులకు, అభిమానులకు పంచారు. కార్యక్రమంలో డి.వి.హరికృష్ణ, శివ, తిలక్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

● **కబేళా :** ఊర్మిళానగర్‌లోని వీఎంసీ పాఠశాలలో బుద్దా వెంకన్న పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని టీడీపీ నేతలు విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ 29వ డివిజన్ అధ్యక్షుడు మైలవరపు కృష్ణ, చక్రవర్తి, కిరణ్, వీర్రెడ్డి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

● ఎమ్మెల్సీ వెంకన్న జన్మదినం సందర్భంగా శ్రీనివాసమహల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నేత అఖిల భారత యాదవ సంఘం సిటీ యూత్ అధ్యక్షుడు దూది బ్రహ్మయ్య యాదవ్, నమ్మి భాను ప్రకాష్ యాదవ్, లక్షాధికారి, రామకృష్ణ, ఎన్. బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



చిట్టినగర్ జంక్షన్‌లో చీరలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు



శ్రీనివాసమహల్ సెంటర్‌లో..



వించిపేటలో..

దేశాభివృద్ధిలో గణాంకశాస్త్రం కీలకం



మాట్లాడుతున్న విష్ణువర్దన్

వన్‌టౌన్ : దేశాభివృద్ధిలో గణాంకశాస్త్రం కీలకమని పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ గణాంకశాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఆర్.విష్ణువర్దన్ అన్నారు. పాతబస్తీలో కేబీఎన్ కళాశాల గణిత, గణాంకశాస్త్ర విభాగం ఆధ్వర్యాన గణాంక శాస్త్రంపై మూడు రోజులుగా జరుగుతున్న వర్క్‌షాప్ మంగళవారం ముగిసింది. ఆయన మాట్లాడుతూ దేశప్రణాళికకు, అభివృద్ధి నిర్ణయాలకు గణాంకాలు ముఖ్యమైన పాత్రపోషిస్తాయన్నారు. విద్యార్థులు ఈ శాస్త్రంపై పట్టుసాధించేందుకు కృషి చేయాలన్నారు. కళాశాల ఆధ్వర్యాన జరిగే కార్యక్రమాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నతికి కృషి చేయాలని సూచించారు. కళాశాల అధ్యక్షుడు ఉప్పల సాంబశివరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ వి.సుభాషిణి, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, విభాగాధిపతి ఎం.వెంకటేశ్వరరావు, కంప్యూటర్స్ విభాగాధిపతి జాన్సన్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



స్థానిక 53వ డివిజన్ దేవినగర్ మూడో రోడ్డులో నివసించే శ్రీకాకుళం కనకదుర్గ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.80 వేల చెక్కును మంగళవారం డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణారావు స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు గంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టుముక్కల శేషంరాజు, కె.ఎల్.రాజు పాల్గొన్నారు.
-అజిత్‌సింగ్‌నగర్

బాబోయ్.. కుక్కల గుంపు

సత్యనారాయణపురం :
సత్యనారాయణపురం, గాంధీనగర్, ముత్యాలంపాడు, దుర్గాపురం ప్రాంతాల్లో వీధి కుక్కలు వెంటపడుతున్నాయి. వీటి దాడికి పలువురు చిన్నారులు, మహిళలు గాయాల పాలయ్యారు. ఇటీవల శునకాల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. ప్రస్తుతం జిల్లాలో 14 వేల వీధికుక్కలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే అంతకంటే అధికంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

కుక్కలకు శస్త్రచికిత్సలు చేసినా వాటి సంఖ్యమాత్రం పెరుగుతూనే ఉంది. గుంపులుగా తిరుగుతున్న కుక్కలు పగలు, రాత్రి పాదచారులు, వాహనచోదకుల వెంట పడుతున్నాయి. వీటి కారణంగా సత్యనారాయణపురం, గాంధీనగర్, ముత్యాలంపాడు, దుర్గాపురం, ఇతర ప్రాంతాల్లో అనేక మంది వీధికుక్కల బారిన పడి గాయాల పాలవుతున్నారు. ఎన్నార్పీ రోడ్డులో వీధికుక్కలు రెండు నెలల్లో పదిమందిని పైగా కరవడంతో ఆసుపత్రికి వెళ్లి ఇంజక్షన్లు చేయించుకున్నారు. ప్రజారోగ్య విభాగ అధికారులు వాటి నియంత్రణకు కనీస చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రాత్రి పూట పరిస్థితి చెప్పక్కర్లేదు

రాత్రి పూట ప్రతిజంక్షన్‌లో వీధికుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ వెంట పడుతున్నాయి. వీటిని తప్పించుకోబోయి అనేక మంది వాహనచోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు. సెకండ్‌షో చూసి ఒంటరిగా వచ్చేవాళ్లు కుక్కలు కరుస్తాయనే భయంతో పక్కవీధుల్లోనుంచి వెళ్లాల్సి వస్తోంది. వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఎన్నార్పీ రోడ్డులో వీధి కుక్కలు

హక్కులు కాపాడటంలో రాజ్యాంగమే కీలకం

● **న్యాయమూర్తి మీనాదేవి**

విజయవాడ, సెంట్రల్ : ప్రజల హక్కులను కాపాడేందుకు రాజ్యాంగం కృషి చేస్తోందని, మన రాజ్యాంగం ఎంతో గొప్పదని న్యాయమూర్తి ఎం. మీనాదేవి అన్నారు. మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యాన మంగళవారం అరండల్‌పేట కార్మికపురంలోని వాణి ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలోని అధికరణలు 14, 21 ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రతి సినిమా థియేటర్‌లో జనగణమన గీతాన్ని వేస్తున్నారని వివరించారు. సమాజంలో అందరూ సామరస్యంగా ఉండాలని, కలిసి మెలిసి జీవించాలని కోరారు. ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి. రాము, పీఎల్‌వీ కేఎస్ జయకుమార్, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎ.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు బుధవారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుధవారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్ (Click.. Post)

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

బాబోయ్.. కుక్కల గుంపు

చుట్టూ తిరిగి వెళ్లాల్సిందే..

సత్యనారాయణపురం : సత్యనారాయణపురం, గాంధీనగర్, ముత్యాలంపాడు, దుర్గాపురం ప్రాంతాల్లో వీధి కుక్కలు వెంటపడుతున్నాయి. వీటి దాడికి పలువురు చిన్నారులు, మహిళలు గాయాల పాలయ్యారు. ఇటీవల శునకాల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. ప్రస్తుతం జిల్లాలో 14 వేల వీధికుక్కలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే అంతకంటే అధికంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

కుక్కలకు శస్త్రచికిత్సలు చేసినా వాటి సంఖ్య మాత్రం పెరుగుతూనే ఉంది. గుంపులుగా తిరుగుతున్న కుక్కలు పగలు, రాత్రి పాదచారులు, వాహనచోదకుల వెంట పడుతున్నాయి. వీటి కారణంగా సత్యనారాయణపురం, గాంధీనగర్, ముత్యాలంపాడు, దుర్గాపురం, ఇతర ప్రాంతాల్లో అనేక మంది వీధి



ఎన్నార్పీ రోడ్డులో వీధి కుక్కలు



స్పీడ్ పెంచాల్సిందే..
వాహనచోదకుడు వెంట పడుతున్న కుక్కలు

కుక్కల బారిన పడి గాయాల పాలవుతున్నారు. ఎన్నార్పీ రోడ్డులో వీధికుక్కలు రెండు నెలల్లో పదిమందిని పైగా కరవడంతో ఆసుపత్రికి వెళ్లి ఇంజక్షన్లు చేయించుకున్నారు. ప్రజారోగ్య విభాగ అధికారులు వాటి నియంత్రణకు కనీస చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రాత్రి పూట పరిస్థితి చెప్పక్కర్లేదు

రాత్రి పూట ప్రతిజంక్షన్‌లో వీధికుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ వెంట పడుతున్నాయి. వీటిని తప్పించుకోబోయి అనేక మంది వాహనచోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు.

సెకండ్‌షో చూసి ఒంటరిగా వచ్చేవాళ్లు కుక్కలు కరుస్తాయనే భయంతో పక్కవీధుల్లో నుంచి వెళ్లాల్సి వస్తోంది. వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



స్థానిక 53వ డివిజన్ దేవినగర్ మూడో రోడ్డులో నివసించే శ్రీకాకుళం కనకదుర్గ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.80 వేల చెక్కును మంగళవారం డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణారావు స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు గంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టుముక్కల శేషంరాజు, కె.ఎల్.రాజు పాల్గొన్నారు.
-అజిత్‌సింగ్‌నగర్

ముగిసిన తల్లిపాల వారోత్సవాలు



తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ స్థానిక ప్రకాష్‌నగర్‌లో ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. వారం నుంచి జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలు మంగళవారం ముగిశాయి. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.వి. ధనలక్ష్మి, ఏఎన్ఎంలు సుభద్ర, అంగన్‌వాడీ వర్కరు, హెల్పర్లు పాల్గొన్నారు.
-పాయకాపురం

14న భరతమాత పూజా దినోత్సవం

గాంధీనగర్ : అమరావతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 14న భరతమాత పూజా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ నగర మాజీ అధ్యక్షుడు దాసం ఉమామహేశ్వరరాజు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ రోజు రాత్రి 9 నుంచి అర్ధరాత్రి 12.30 గంటల వరకు భారతమాతకు పూజలు, కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శారద కాలేజీ సమీపంలోని బీఆర్టీఎస్ రోడ్డులో కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

సంతోషి మాత రథోత్సవం

పాయకాపురం : సంతోషి మాత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పాయకాపురం రాధానగర్‌లో మంగళవారం అమ్మవారి రథోత్సవం జరిగింది. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, విశేష అలంకరణలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. రాధానగర్, ఏవీఎస్ రెడ్డి రోడ్డు, ప్రజాశక్తినగర్ ప్రాంతాల్లో రథోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చిన్ని చిట్టిబాబు, కార్యదర్శి మార్కండేయులు, కార్యదర్శి మాండ్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాయకాపురం రోడ్లపై నీటికుంటలు

పాయకాపురం : పాయకాపురంలో ప్రధాన రోడ్లు నీటికుంటల్లా తయారయ్యాయి. కొన్ని చోట్ల రోడ్ల మధ్యలో పల్లంగా ఉండటం, కొన్నిచోట్ల మార్జిన్లలో నీళ్లు నిలిచిపోతున్నాయి. నూజివీడు రహదారితో పాటు ఏవీఎస్‌రెడ్డి రోడ్డు, ఎల్‌బీఎస్‌నగర్ రోడ్డు, రాజీవ్‌నగర్, కండ్రికకాలనీ, శాంతినగర్‌లోని



పెట్రోల్ బంక్ రోడ్డుపై



ఇన్నర్‌రింగ్ రోడ్డుపై నిలిచిన నీరు

పలుచోట్ల ఇదే పరిస్థితి. లక్షలాది రూపాయలను వెచ్చించి పుష్కరాల సమయంలో స్థానికంగా పలు ప్రాంతాల్లో రోడ్లను అభివృద్ధి చేశారు. ప్రమాణాలు ఏ మాత్రం పాటించకుండా రోడ్లు వేయడంతో అవి నీటి కుంటల్లా తయారయ్యాయి. అధికారులను స్పందించి పల్లపు ప్రాంతాలను సరిచేయాల్సి ఉంది.

ఇళ్ల వద్దకే పింఛన్లు



స్థానిక 55వ డివిజన్ అజిత్‌సింగ్‌నగర్‌లో పింఛన్ పంపిణీ కేంద్రాలకు రాలేని వృద్ధులు, వికలాంగులకు మంగళవారం కార్పొరేటర్ పిరియా జగదాంబ అధికారులతో కలసి వారి ఇళ్లకే వెళ్లి పెన్షన్ అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ నేతలు శ్రీనివాసరావు, అమర్‌నాథ్, కనకారావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
-అజిత్‌సింగ్‌నగర్

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు : డీసీపీ

వన్‌టౌన్ : నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీసీపీ క్రాంతిరాణాటాటా హెచ్చరించారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం సాయంత్రం డీసీపీ వన్‌టౌన్, కొత్తపేట, భవానీపురం, ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్ల పరిధిలో ఉన్న సుమారు 80 మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆయన నేరాలు మానేసిన వారిని, నేరస్తుల వివరాలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ దొంగతనాలకు పాల్పడకుండా కష్టపడి పనిచేస్తూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్నారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ నిఘా ఉంటుందని హెచ్చరించారు. చోరీలకు పాల్పడినట్లు, లేక ప్రయత్నిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. దొంగతనాలు మాని కష్టపడి పని చేస్తున్న వారిపై కేసులు తొలగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ ఏసీపీ జి.రామకృష్ణ, సీఐలు డి.కాశీవిశ్వనాధ్, దుర్గారావు, కె.శ్రీనివాసరావు, చవాన్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏడుగురు బైండోవర్

పాయకాపురం : అనుమానాస్పదంగా తిరుగుతున్న ఏడుగురు వ్యక్తులపై పాయకాపురం పోలీసులు మంగళవారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. స్టేషన్ పరిధిలోని వాంబేకాలనీ డిస్నీలాండ్, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, ఇతర ప్రాంతాల్లో స్థానిక పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో రాత్రిళ్లు అనుమానాస్పదంగా తిరుగుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

వన్‌టౌన్ : బ్రాహ్మణ వీధిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 5 నుంచి జరుగుతున్న భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి వార్షిక పవిత్రోత్సవాలు మంగళవారం పూర్ణాహుతితో ముగిశాయి. ఆలయ ప్రధాన అర్చకుడు పి.శ్రీరామచంద్రమూర్తి (రాము) ఆధ్వర్యాన ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ఆలయ సంప్రోక్షణ తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.హేమలతాదేవి, ఆలయ కమిటీ చైర్మన్ జి.రాము, ధర్మకర్త జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లా.. డ్రెయిన్లా..

- న్యూఆర్‌ఆర్‌పేటలో పరిసరాలు అస్తవ్యస్తం
- రహదారులపై మురుగునీరు
- వెంటాడుతున్న వ్యాధుల భయం



న్యూరాజరాజేశ్వరిపేట గృహసముదాయాల పరిసరాల్లో రోడ్లు అధ్వానం.. అడుగుపెడితే మురుగు కంపే

అజిత్‌సింగ్‌నగర్ : మలేరియా మహమ్మారి కలకలంతో జక్కంపూడి కాలనీ విలవిలలాడుతోంది. కాలనీలో 200 మందికి పైగా అక్కడి ప్రజలు వ్యాధులతో నరకయాతన పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇతర కాలనీలపై దీని ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన వీఎంసీ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనడానికి 52వ డివిజన్ పరిస్థితి అద్దం పడుతుంది. న్యూరాజరాజేశ్వరిపేటలోని జీప్లస్‌త్రీ గృహ సముదాయాల పరిసరాల్లో స్వచ్ఛత జాడే కానరావడం లేదు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన జీప్లస్‌త్రీ భవనాల్లో నివసించే వారిలో అత్యధికమంది పేదవర్గాలే. ఇళ్ల నిర్మాణం సమయంలో కాల్వల పైపులైన్లను పటిష్టంగా ఏర్పాటు చేయకపోవడంతో కొంతకాలంగా మురుగునీరు భవనాలపై నుంచి కారుతూ రోడ్లపై చేరుతోంది. అంతర్గత డ్రెయిన్లు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై చేరి కచ్చా కాల్వలను తలపించేలా రోడ్లు మారాయి. రహదారుల వెంట పచ్చగడ్డి, పిచ్చి మొక్కలు పెరిగాయి. ఇళ్ల ముందే రోజుల తరబడి మురుగు నిల్వ ఉండటంతో దుర్వాసన ప్రబలుతోంది. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఇళ్ల నుంచి బయటకు రావాలన్నా, లోపలకు వెళ్లాలన్నా మురుగును దాటాల్సిన పరిస్థితి నెలకొంది. నాలుగేళ్ల క్రితం ఈ ప్రాంతంలో ప్రబలిన విషజ్వరాలకు పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాతపడగా, అనేక మంది మంచంపట్టారు. అప్పటి నుంచి వీఎంసీ.. వ్యాధుల ప్రభావిత ప్రాంతంగా గుర్తించి, మూడేళ్లుగా జాగ్రత్తలు తీసుకుంటోంది. అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో పారిశుధ్యం పెంపునకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

సత్యనారాయణపురం : విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా ముత్యాలంపాడు సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని డీఈ ఎ.మురళీమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. అయోధ్యనగర్, లోటస్ ల్యాండ్‌మార్క్, శాంతి నగర్, బసవ తారక నగర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

'మహంకాళమ్మ'.. మురుగు సమస్య తీర్చేదెవరమ్మా..!



అసలే పేటను మురుగు సమస్యలు వెంటాడుతున్నాయి. ఇప్పుడు వానలు కురుస్తున్నాయి. మహంకాళమ్మ గుడి రోడ్డులో కాల్వలు లేవు. ఇక్కడ రైలు పట్టాలకు సమీపంలో ఇళ్లను ఆనుకుంటూ కాల్వ వెళ్తుంది. ఇక్కడ పూర్తిస్థాయిలో కాల్వ నిర్మించలేదు. మురుగు ముందుకు కదలడం లేదు. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. జ్వరాల బారిన పడతామేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

-పాతరాజరాజేశ్వరి పేట

హక్కులు కాపాడటంలో రాజ్యాంగమే కీలకం

విజయవాడ, సెంట్రల్ : ప్రజల హక్కులను కాపాడేందుకు రాజ్యాంగం కృషి చేస్తోందని, మన రాజ్యాంగం ఎంతో గొప్పదని న్యాయమూర్తి ఎం. మీనాదేవి అన్నారు. మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యాన మంగళవారం అరండల్‌పేట కార్మికపురంలోని వాణి ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలోని అధికరణలు 14, 21 ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రతి సినిమా థియేటర్‌లో జనగణమన గీతాన్ని వేస్తున్నారని వివరించారు. సమాజంలో అందరూ సామరస్యంగా ఉండాలని, కలిసి మెలిసి జీవించాలని కోరారు. ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి. రాము, పీఎల్‌వీ కేఎస్ జయకుమార్, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎ.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


వాణి ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి మీనాదేవి

మసీదు కూల్చడం దారుణం

చిట్టినగర్ : ఈడుపుగల్లులో రాత్రికి రాత్రే మసీదు కూల్చడం దారుణమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, కార్పొరేటర్ షేక్ ఆసిఫ్ అన్నారు. వించిపేటలోని కార్పొరేటర్ కార్యాలయంలో మంగళవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మసీదులను కూల్చి ముస్లింల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. హామీలను నెరవేర్చని సీఎం.. నంద్యాలలో ముస్లింలకు అది చేస్తా.. ఇది చెస్తానంటూ మోసపూరిత హామీలను ఇస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మాయమాటలు నమ్మే స్థితిలో నంద్యాల ఓటర్లు లేరని, టీడీపీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో గణాంకశాస్త్రం కీలకం


మాట్లాడుతున్న విష్ణువర్ధన్

వన్‌టౌన్ : దేశాభివృద్ధిలో గణాంకశాస్త్రం కీలకమని పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ గణాంకశాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఆర్.విష్ణువర్ధన్ అన్నారు. పాతబస్తీలో కేబీఎన్ కళాశాల గణిత, గణాంకశాస్త్ర విభాగం ఆధ్వర్యాన గణాంక శాస్త్రంపై మూడు రోజులుగా జరుగుతున్న వర్క్‌షాప్ మంగళవారం ముగిసింది. ఆయన మాట్లాడుతూ దేశప్రణాళికకు, అభివృద్ధి నిర్ణయాలకు గణాంకాలు ముఖ్యమైన పాత్రపోషిస్తాయన్నారు. విద్యార్థులు ఈ శాస్త్రంపై పట్టుసాధించేందుకు కృషి చేయాలన్నారు. కళాశాల ఆధ్వర్యాన జరిగే కార్యక్రమాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నతికి కృషి చేయాలని సూచించారు. కళాశాల అధ్యక్షుడు ఉప్పల సాంబశివరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ వి.సుభాషిణి, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, విభాగాధిపతి ఎం.వెంకటేశ్వరరావు, కంప్యూటర్స్ విభాగాధిపతి జాన్సన్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

రాళ్లు తేలిన రోడ్లపై రాకపోకలు ఎలా..


పెజ్జోనిపేటకు వెళ్లే రహదారిపై గోతులు

కేదారేశ్వరపేట(పాతరాజరాజేశ్వరి పేట) : కేదారేశ్వరపేట నుంచి పెజ్జోనిపేటకు వెళ్లే రహదారి పూర్తిగా బాగోలేకపోవడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. మసీదు సెంటర్ సమీపంలోని ఈ రోడ్డు రెండు పేటలను కలుపుతుంది. పెజ్జోనిపేట వాసులు ఎర్రకట్ట వైపు వెళ్లాలంటే ఈదారిలోనే ప్రయాణిస్తారు. ఇటునుంచి పెజ్జోనిపేటలోకి వెళ్లాలంటే ఈ దారినే ఉపయోగిస్తారు. ప్రస్తుతానికి రోడ్డుపై రాళ్లు తేలి గోతులమయంగా మారింది. వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయించాలని కోరుతున్నారు.

● **కబేళా :** క్యాంబే రోడ్డులో ప్రియదర్శిని కాలనీ ఎదురుగా రోడ్డుపై రాళ్లు తేలి కనిపిస్తున్నాయి. ఇటీవల ఈ ప్రాంతంలో యూజీడీ మ్యాన్‌హోల్ నిర్మాణ పనులు చేశారు. తర్వాత గోతులు పూడ్చారు. ఇటీవల కురిసిన వానలకు ఇక్కడ కుంగి గొయ్యి పడింది. ఆప్రాంతంలో నాలుగు రోజులు పనులు చేసి కంకర, డస్ట్ కలిపి గొయ్యి పూడ్చారు. తర్వాత కంకర రాళ్లు తేలాయి. వాహనాలు వెళ్లినప్పుడు రాళ్లు లేచి తగులుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.


రాళ్లు తేలిన క్యాంబే రోడ్డు

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31

2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773


3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు

4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773

5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు

6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే

7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861

9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు

10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830

11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్

12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్

13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860

14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్

15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ

16. భారతదేశ మొట్టమొదటి వైస్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు

17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

18. 1833లో లా కమిషన్ ఛైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు

19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్

20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు

21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862

22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862

23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24

24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919

25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజి
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం

27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908

29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909

30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25

31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866

33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16

34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922

35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు

36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6

42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937

43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు

44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు

45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29

47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు

48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923

49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947

50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in



ఎమ్మెల్యే డైరీ

గద్దెరామ్మోహన్ బుధవారం గుంటూరులోని పార్టీకార్యాలయంలో నంద్యాల ఎన్నికలపై జరిగే సమావేశంలో పాల్గొంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుధవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు.అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

టీడీపీ అభివృద్ధికి బుద్దా కృషి

జన్మదిన వేడుకల్లో చెన్నుపాటి గాంధీ, పట్టాభి

పటమట : టీడీపీ అభివృద్ధికి అర్బన్ అధ్యక్షుడు బుద్దా వెంకన్న కృషి చేశారని కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ అన్నారు. వరుసగా మూడు పర్యాయాలు అర్బన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బుద్దా వెంకన్న జన్మదినం సందర్భంగా మంగళవారం కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 50 కేజీల భారీ కేక్‌ను కోశారు. అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి హాజరయ్యారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు. 50 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం చెన్నుపాటి పట్టాభి మాట్లాడుతూ నగరంలో టీడీపీ అభివృద్ధిలో బుద్దా వెంకన్న కీలకపాత్ర పోషించారన్నారు. దుర్గగుడి దేవస్థానం కమిటీ అధ్యక్షుడు యలమంచిలి గౌరంగ బాబు, కార్పొరేటర్లు వీరంకి డాంగే కుమారి, కొత్త రమాదేవి, నజీర్, డివిజన్ అధ్యక్షుడు బాబి, కోనేరు రాజేష్, మెరకనపల్లి నాగేశ్వరరావు, పాలడుగు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



కేకును కత్తిరిస్తున్న కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి

ప్రధాన సమస్యలపై దృష్టి



రహదారి శంకుస్థాపన లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట : నియోజకవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ప్రధాన రహదారుల పునర్నిర్మాణ పనులు పూర్తయ్యాయనీ, ప్రస్తుతం అంతర్గత రహదారుల నిర్మాణాలపై దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. 11వ డివిజన్‌లోని కిసాన్ రోడ్డును రూతొమ్మిది లక్షలు, తోటవారి వీధిలోని అంతర్గత రోడ్లను రూ 10 లక్షల అంచనా వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. క్రీస్తురాజపురం ప్రధాన రహదారి పునర్నిర్మాణానికి సీఎం చంద్ర బాబు రూ ఏడు కోట్ల నిధులను మంజూరు చేశారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే నగరంలో అభివృద్ధి ప్రారంభమైందన్నారు. ప్రతిపక్షాలకు తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కనపడటం లేదన్నారు. గద్దె ప్రసాద్, వీరంకి డాంగే కుమారి, ముమ్మనేని ప్రసాద్, పర్వతనేని గోవర్ధనరావు, ధనేకుల వెంకటపతి, రాజారావు, చలపాటి వెంకటేశ్వరరావు.

ముగిసిన శ్రీవారి వార్షిక పవిత్రోత్సవాలు

వన్‌టౌన్ : పాతబస్తీ బ్రాహ్మణవీధిలో వేంకటేశ్వరస్వామి దేవస్థానములో ఈ నెల ఐదో తేదీ నుంచి జరుగుతున్న వేంకటేశ్వరస్వామి వార్షిక పవిత్రోత్సవాలు మంగళవారం పూర్ణాహుతితో ముగిశాయి. ఆలయ ప్రధాన అర్చకుడు పి.శ్రీరామచంద్ర మూర్తి (రాము) ఆధ్వర్యంలో ఉదయం శ్రీవిష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ఆలయ సంప్రోక్షణ తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈవో ఎస్.హేమలతాదేవి , ఆలయ కమిటి ఛైర్మన్ జి.రాము, ధర్మకర్త జి.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది పలువురు దాతలు తదితరులు పాల్గొన్నారు.

14న భారత మాత పూజా దినోత్సవం

గాంధీనగర్ : అమరావతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 14న భారతమాత పూజా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ నగర మాజీ అధ్యక్షుడు దాసం ఉమామహేశ్వరరాజు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ రోజు రాత్రి 9 నుంచి అర్ధరాత్రి 12.30 గంటల వరకు భారతమాతకు పూజలు, కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శారద కాలేజీ సమీపంలోని బీఆర్టీఎస్ రోడ్డులో కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

సంతోషి మాత రథోత్సవం

విజయవాడ : సంతోషి మాత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పాయకాపురం రాధానగర్‌లో మంగళవారం అమ్మవారి రథోత్సవం జరిగింది. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, విశేష అలంకరణలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. రాధానగర్, ఏపీఎస్‌రెడ్డి రోడ్డు, ప్రజాశక్తినగర్ ప్రాంతాల్లో రథోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చిన్ని చిట్టిబాబు, కార్యదర్శి మార్కండేయులు, కార్యదర్శి మాండ్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి

ఉదయలక్ష్మి



విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న ఉదయలక్ష్మి

లబ్బీపేట : విద్యార్థినులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, దేశాన్ని ముందుకు నడిపేవారు మహిళలేనని ఇంటర్ బోర్డ్ కమిషనర్ సెక్రటరి బి.ఉదయలక్ష్మి అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాలలో క్లాస్ రిప్రజెంటేటివ్, మొదటి సంవత్సరం కల్చరల్, స్పోర్ట్స్, సెక్రటరీస్‌కు బ్యాడ్జెట్స్ అందజేత కార్యక్రమం మంగళవారం కళాశాలలో జరిగింది. ఆమె మాట్లాడుతూ వివిధ అంశాలలో బ్యాడ్జీలు పొందిన విద్యార్థినులు క్రమశిక్షణతో మెలిగి ఇతర విద్యార్థినులకు స్ఫూర్తిగా నిలవాలని, 2016-17 విద్యా సంవత్సరానికి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులు కె.లాస్యచంద్రిక, ఎస్‌కె.చాందిని, వై.శ్రీలక్ష్మిలకు సిద్ధార్థ అకాడమీ అందజేసిన నగదు బహుమతిని ఉదయలక్ష్మి అందజేశారు. క్రీడాకారిణి జ్యోతికశ్రీని అభినందించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కటు నాటారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి, కె.విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నా కొడుకును మోసం చేశారు

తండ్రి ఫిర్యాదు

రాణిగారితోట : ఫేస్‌బుక్‌తో పరిచయమైన యువతి తల్లిదండ్రులతో కలిసి తన కొడుకును మోసం చేసిందని యువకుడి తండ్రి కృష్ణలంక పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. కృష్ణలంకకు చెందిన కె.లోకనాథం పోస్టల్ శాఖలో ఉద్యోగం చేస్తున్నారు. అతని కుమారుడు కార్తీక్ పవన్‌కుమార్‌కు కొంత కాలం క్రితం ఫేస్‌బుక్ ద్వారా విశాఖపట్నంకి చెందిన కొసరాజు సంధ్యా అనే యువతి పరిచయం అయింది. యువతితో పాటు ఆమె తల్లిదండ్రులు కూడా పవన్‌తో సన్నిహితంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మేలో యువతి కుటుంబం సింగ్‌నగర్ వచ్చారు. యువతి తల్లికి అనారోగ్యం ఏర్పడటంతో పవన్ వారి బాగోగులు చూశాడు. ఆమె వైద్య ఖర్చులను భరించాడు. అప్పుడే యువతి తండ్రి నరసింహారావు పవన్ కారును తీసుకున్నాడు. అప్పటి నుంచి దానిని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయటంతో మోసపోయినట్లు గుర్తించి పవన్.. తండ్రి లోకనాథం సహకారంతో కృష్ణలంక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏడుగురు బైండోవర్

పాయకాపురం : అనుమానాస్పదంగా తిరుగుతున్న ఏడుగురు వ్యక్తులపై పాయకాపురం పోలీసులు మంగళవారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. స్టేషన్ పరిధిలోని వాంబే కాలనీ డిస్నీలాండ్, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, ఇతర ప్రాంతాల్లో స్థానిక పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో రాత్రిళ్లు అనుమానాస్పదంగా తిరుగుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు : డీసీపీ

వన్‌టౌన్ : నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీసీపీ క్రాంతిరాణాటాటా హెచ్చరించారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం సాయంత్రం డీసీపీ వన్‌టౌన్, కొత్తపేట, భవానీపురం, ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్ల పరిధిలో ఉన్న సుమారు 80 మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆయన నేరాలు మానేసిన వారిని, నేరస్తుల వివరాలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ దొంగతనాలకు పాల్పడకుండా కష్టపడి పనిచేస్తూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్నారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ నిఘా ఉంటుందని హెచ్చరించారు. చోరీలకు పాల్పడినట్లు, లేక ప్రయత్నిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. దొంగతనాలు మాని కష్టపడి పని చేస్తున్న వారిపై కేసులు తొలగిస్తామని తెలిపారు. వెస్ట్‌జోన్ ఏసీపీ జి.రామకృష్ణ, సీఐలు డి.కాశీవిశ్వనాథ్, దుర్గారావు, కె.శ్రీనివాసరావు, చవాన్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత ఇసుక లోడింగ్, రవాణా చార్జీలు ఇవే!

పెనమలూరు: ఉచిత ఇసుక పథకంలో లోడింగ్, రవాణా చార్జీలు నిర్ణయించినట్లు తహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు. అధిక ధరలు వసూలు చేస్తే ట్రాక్టర్, లారీల యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ట్రాక్టర్ ఒక యూనిట్ లోడింగ్‌కు రూ.400, ఐదు కిలోమీటర్లకు రవాణా చార్జీ రూ.440 చొప్పున, 10 కిలోమీటర్ల దూరమైతే రూ.1060 చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. లారీకి అయితే లోడింగ్ ఖర్చు 800, ఐదు కిలో మీటర్లకు రవాణా చార్జీ రూ.1100 చొప్పున మొత్తం రూ.1900 చెల్లించాలన్నారు. లారీ పది కిలోమీటర్ల దూరమైతే రూ.1900 చెల్లించా లన్నారు. ఇంతకన్నా అధిక ధరలు వసూళ్లు చేస్తే వెంటనే సీఐ 0866 - 2582433, తహసీల్దార్ 98499 04001, ఎంపీడీవో 91000 84670 నంబ ర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

మాచవరం : మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ పరమేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరెన్సీనగర్, రామవరప్పాడు, ఓం నమఃశివాయ వీధి, కృష్ణా ఎన్‌క్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ వుండదు.

మసీదు కూల్చడం దారుణం

చిట్టినగర్ : ఈడుపుగల్లులో రాత్రికి రాత్రే మసీదు కూల్చడం దుర్మార్గమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, కార్పొరేటర్ షేక్ ఆసిఫ్ అన్నారు. వించిపేటలోని కార్పొరేటర్ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మసీదులను కూల్చి ముస్లింల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు చంద్రబాబు మాయమాటలు నమ్మే స్థితిలో నంద్యాల ఓటర్లు లేరని, టీడీపీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

సమైక్యంగా ఉంటేనే విజయం

ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ● సిద్ధార్థ మహిళ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే



వానా వానా వెల్లువాయె ...

లబ్బీపేట :
సీనియర్, జూనియర్ విద్యార్థులందరూ కలిసి మెలిసి ఉండాలని, ఇలా చేయడం ద్వారా అనేక విజయాలు సాధించవచ్చునని సిదార్థ మహిళా డిగ్రీ కళాశాల పిన్సిపాల్ టి.విజయలక్ష్మి అన్నారు. కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ స్నేహభావం, సోదర భావంతో విద్యార్థులు కలిసి వుండాలని, కళాశాలలో అహ్లాదకరమైన వాతావరణానికి విద్యార్థినులు ఐక్యత వలనే సాధ్యమని అన్నారు. కళాశాలల స్టూడెంట్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఎంతో హుషారుగా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. యూనియన్ కన్వీనర్ కె.పద్మజ, విజయరోహిణి, దిప్తి, అనిత తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

హక్కులు కాపాడటంలో రాజ్యాంగమే కీలకం

విజయవాడ, సెంట్రల్ : ప్రజల హక్కులను కాపాడేందుకు రాజ్యాంగం కృషి చేస్తోందని, మన రాజ్యాంగం ఎంతో గొప్పదని న్యాయమూర్తి ఎం. మీనాదేవి అన్నారు. మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యాన మంగళవారం అరండల్‌పేట కార్మికపురంలోని వాణి ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలోని అధికరణలు 14, 21 ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రతి సినిమా థియేటర్‌లో జనగణమన గీతాన్ని వేస్తున్నారని వివరించారు. సమాజంలో అందరూ సామరస్యంగా ఉండాలని, కలిసి మెలిసి జీవించాలని కోరారు. ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి. రాము, పీఎల్‌వీ కేఎస్ జయకుమార్, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎ.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వాణి ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి మీనాదేవి

జగన్‌ది క్రిమినల్ మనస్తత్వం

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట : వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ది క్రిమినల్ మనస్తత్వమని, సీఎం చంద్రబాబును నడిరోడ్డు మీద కాల్చి చంపాలి అనడంతో అది బహిర్గత మయ్యిందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. అశోక్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం నుంచి మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 40 యేళ్ళ సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు ఎవరిపైనా అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్నారు. తెలుగు వారి ఖ్యాతిని విదేశాలకు చాటి చెప్పిన ఘన చరిత్ర ఉన్న వ్యక్తి చంద్రబాబు అని ఆయన తెలిపరు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్న అరాచక శక్తి జగన్ అని పేర్కొన్నారు. ఇటువంటి నాయకులకు ప్రజలె బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

దేశాభివృద్ధిలో గణాంకశాస్త్రం కీలకం



మాట్లాడుతున్న ఆచార్య ఆర్.విష్ణువర్దన్

వన్‌టౌన్ : దేశాభివృద్ధిలో గణాంకశాస్త్రం కీలకమని పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ గణాంకశాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఆర్.విష్ణువర్దన్ అన్నారు. పాతబస్తీలో కేబీఎన్ కళాశాల గణిత, గణాంకశాస్త్ర విభాగం ఆధ్వర్యాన గణాంక శాస్త్రంపై మూడు రోజులుగా జరుగుతున్న వర్క్‌షాప్ మంగళవారం ముగిసింది. ఆయన మాట్లాడుతూ దేశప్రణాళికకు, అభివృద్ధి నిర్ణయాలకు గణాంకాలు ముఖ్యమైన పాత్రపోషిస్తాయన్నారు. విద్యార్థులు గణాంక శాస్త్రంపై పట్టుసాధించేందుకు కృషి చేయాలన్నారు. కళాశాల ఆధ్వర్యాన జరిగే కార్యక్రమాలను విద్యార్థులు వినియోగించుకుని ఎదగడానికి కృషి చేయాలని సూచించారు. కళాశాల అధ్యక్షుడు ఉప్పల సాంబశివరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ వి.సుభాషిణి, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, విభాగాధిపతి ఎం.వెంకటేశ్వరరావు, కంప్యూటర్స్ విభాగాధిపతి జాన్సన్‌డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

కానూరులో వాచ్‌మన్ అనుమానాస్పద మృతి



కానూరు (పెనమలూరు): కానూరులో ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మన్ మంగళవారం అనుమా నాస్పద స్థితిలో మృతి చెందాడు. తాడిగడప పద్మజానగర్ కాలనీకి చెందిన ఆగూరి లక్ష్మణరావు (46) స్థానిక అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. అతనికి మద్యం తాగే అలవాటు ఉందని, సోమవారం రాత్రి ఇంటి నుంచి సైకిల్‌పై వెళ్లాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కేసీపీ కాలనీ పక్కన విగతజీవుడై ఉన్నాడు. పక్కన సైకిల్, చెప్పులు ఉన్నాయి. మద్యం అధికంగా తాగి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేశారు.

కానూరులో 150 మందికి వైద్య పరీక్షలు

కానూరు (పెనమలూరు రూరల్): కానూరులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 150 మందికి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

అధికారులకు ఎమ్మెల్సీ వైవీబీ సూచన



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అధికారులకు సూచించారు. స్థానిక ఆర్ అండ్ బీ బంగళా ఆవరణలో మంగళవారం గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డులు, 1బి, అడంగల్‌లో తప్పులు సరిచేసుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేర్పులు, మార్పుల కోసం వచ్చే వారిని తిప్పకుండా సాధ్యమైనంత త్వరగా పనులు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలి

మద్యం బెల్టు షాపులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, గ్రామాల్లో బెల్టు షాపులు నడుపుతుంటే చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. తహసీల్దార్ ఆర్.వి.వి.రోహిణీదేవి, ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

గంగూరులో రైతుల నుంచి స్పందన

గంగూరు (పెనమలూరు): గంగూరు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభకు రైతుల నుంచి మంచి స్పందన లభించింది. 58 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. నలుగురు రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించారు. అడంగల్‌లో మార్పులు, చేర్పులు చేయించుకున్నారు.

కొందరు రైతులు తమ పంట పొలాల్లో సర్వే జరిపించమని దరఖాస్తు చేసుకున్నా నేటికీ జరగలేదని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన దరఖాస్తులు స్వీకరించి నమోదు చేయించారు. వారం రోజుల్లో భూములు సర్వే చేయిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. సర్పంచ్ నందేటి దేవమణి, ఎంపీటీసీ సభ్యురాలు ప్యారీలతీఫ్, ఎంపీడీవో విమాదేవి పాల్గొన్నారు.

'మీ ఇంటికి - మీ భూమి'ని సద్వినియోగం చేసుకోవాలి

కోలవెన్ను (కంకిపాడు): రెవెన్యూ సేవలను ప్రజలు, రైతులకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎల్లారావు అన్నారు. కోలవెన్నులో మంగళవారం గ్రామ సభ జరిగింది. రైతుల సమస్యలపై అర్జీలు స్వీకరిం చి తక్షణ పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగల్, వన్ బీలో నెలకొన్న సమస్యలనుఅధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉప సర్పంచ్ నక్కా శ్రీనివాసరావు, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సురేష్, ఈవో షహీద్, వీఆర్వో ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.